జూలై-2025

3rd Year of Publication
Simultaneously Published from Telangana & Andhra Pradesh

వెల రూ॥ 25/-

# కాపు నేస్తం

KAAPU NESTAM

कापु नेस्तं

A House - Journal for the welfare of Kapu (Kapu, Munnuru-Kapu & Toorpu-Kapu) Telaga, Balija & Ontaris

*Your dedication, hard work and perseverance have truly paid off.*
*Wishing you continued success and new heights in your journey ahead..*

*Congratulations.. Sir*





Received Doctorate from Krishna University, A.P.

## Dr. Anil Chalamalasetty

*Founder, Greenko*

**2 కోట్ల మన సోదర, సోదరీమణుల ఏకైక సమాచార వేదిక**

కాపులందరు ఒక్కటే! ప్రోత్సహించండి... మనకు అందరూ మిత్రులే!

తులసి
TULASI FILES

# Tulasi Filing Systems

*Mfrs. of high quality files, folders & pads*



Browne Rambo Box File



Browne Cobra & Ring Files



Browne King Cobra File




Browne U/O Pads



Browne Conference Folder



Browne Envelope Folder

ECO
Friendly Product

'సంవత్సరాల తరబడి నలగవు, చిరగవు'

**60 Varieties of office files, Folders, Rambo box files, Urgent / Ordinary pads, etc. are innovatively manufactured**

**All products are ECO friendly Product. No plastic / No plastic film.**

Door No. 6-4-6 Arundelpet 4/5, Guntur - 522 002, Andhra Pradesh, Bharat
www.tulasifiles.com | Mobile: +91 7995 33 7995 | E-mail: sales@tulasifiles.com

A Distinguished legal Luminary, he was admired for his intellect, integrity, and unwavering commitment to upholding the law.
Beyond his professional excellence, he was a generous philanthropist whose quiet acts of service uplifted many lives and left a lasting impact on the community



BIRTH 100 YEARS ANNIVERSARY

న్యాయశాస్త్రకోవిదుడు.. కాపుకులశ్రేష్ఠ...

# తలారి అనంతబాబు గారు

జులై-1, శతజయంతోత్సవం (1925 - 2025)

## పత్స వినాయకస్వామి

హైకోర్టు అడ్వకేట్

ప్రధాన కార్యదర్శి : ఆల్ ఇండియా తెలగ, బలిజ, కాపు సంఘం

లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ

ఫోన్ : 98483 99486

# Bondada Group's Achievements & Social Activities
*[Third Part]*



Bondada Raghavendrarao
Founder & CMD

## Celebrating 13 Years of Excellence at Bondada Group!

On the momentous occasion of their 13th Annual Day, CMD extend his heartfelt congratulations and gratitude to every Bondadian.

Your's dedication, passion, and selfless contributions have been the driving force behind our growth, success, and shared journey.

This celebration is more than just an event—it's a moment of joy, pride, and unforgettable memories that I'll carry forward with you.



The occasion was made even more special by the gracious presence of our leadership:

- ★ Chairman and Managing Director – Shri Dr. Bondada Raghavendra Rao Garu
- ★ Director – Shri Baratam Satyanarayana Garu
- ★ Non-Executive Director – Mrs. Neelima Bondada Garu
- ★ Independent Director – Shri Pasupuleti Venkata Subbarao
- ★ Independent Director & Chief Guest – Shri K.N. Kumar Garu (Retd. IAS)

Their words of wisdom and vision added immense value to the celebrations and inspired us all to continue striving for excellence.

Here's to 13 incredible years, and to many more milestones ahead. Appreciate them for being a part of this remarkable journey!

## Bondada Group CMD, Dr. Bondada Raghavendra Rao Garu Honored with the Prestigious "Royal Lifetime Achievement Award"




In a moment of great pride and honor, Dr. Bondada Raghavendra Rao Garu, Chairman and Managing Director of Bondada Group, was conferred with the esteemed "Royal Lifetime Achievement Award" by the Royal Club Association at its 8th Anniversary event. This prestigious accolade is a testament to his visionary leadership, unwavering dedication, and outstanding contributions to the industry and society.

The grand event was graced by distinguished dignitaries, including Royal Club Association President Dr. Chinamilli Satyanarayana Garu, respected guest Bonda Uma Maheswara Rao (MLA, Vijayawada Central Constituency), renowned High Court Advocate Kaligineedi Chidambaram, and Chief Guest Gajula Ramesh, Chairman of Anu Group of Hospitals. Their presence added immense value to this momentous occasion.

Dr. Bondada Raghavendra Rao Garu's remarkable journey is an inspiration to many, as he has played a pivotal role in transforming industries, empowering communities, and driving sustainable growth. His relentless pursuit of excellence has not only elevated Bondada Group to new heights but has also contributed significantly to the progress of the nation.

This award is a recognition of his legacy, vision, and impact, and it stands as a motivation for future generations to follow in his footsteps. Heartfelt congratulations to Dr. Bondada Raghavendra Rao Garu on this well-deserved honor!

## Driving Innovation in Renewable Energy!



I am proud to say that Dr.Bondada Raghavendra Rao, CMD of Bondada Group, recently visited Archimedes Green Energys Pvt Ltd., a leading windmill manufacturing company, led by CEO Surya Prakash Gajjalla.

Archimedes specializes in producing high-efficiency windmills with the following capacities:

- AWM-1500D (1kW) – Rated at 700W, max 1kW, with a blade RPM of 330.
- AWM-1000D (0.5kW) – Rated at 350W, max 0.5kW, with a blade RPM of 480.
- AWM-750D (150W) – Rated at 125W, max 150W, with a blade RPM of 400.

These windmills operate efficiently at wind speeds ranging from 3 m/s (cut-ins) to 14 m/s (cut-out) and can withstand speeds of up to 50 m/s, making them ideal for sustainable energy generation.

Dr. Bondada Raghavendra Rao, visit underscores BondadaGroup's commitment to promoting green energy solutions and supporting innovative collaborations that drive progress in renewable technologies.

## Bondada Group CMD Launches 17.6MVA Solar IDT by TCC Energy Solutions!



I am also proud to say that CMD Shri Dr. Bondada Raghavendra Rao Garu has officially launched the 17.6MVA Solar Inverter Duty Transformer (IDT) by TCC Energy Solutions, under Thota Group of Companies.

This cutting-edge solar transformer is designed for Singareni Collieries Company Ltd (SCCL)'s 67.5MW solar project at Mandamarri, ensuring high efficiency, reliability, and sustainability to accelerate Bharat's clean energy transition.

- Key Features of the 17.6MVA Solar IDT:
- First-of-its-kind in India with HMI-IED & German LABEVO Vacuum AutoClave
- CPRI Type-Tested for maximum efficiency & durability
- Multi-Winding Capability for large-scale solar applications
- Zero-Failure Rate ensuring long-term operational excellence

This launch marks a significant milestone in strengthening India’s renewable energy ecosystem and aligns with the vision of Atmanirbhar Bharat & Viksit Bharat.

Bondada Group extends heartfelt congratulations to TCC Energy Solutions & Thota Group on this landmark achievement! Together, we move towards a greener, more energy-efficient future.

## Honoring Excellence in National Service!





I am proud to announce that their esteemed CMD, Dr. Bondada Raghavendra Rao,has been conferred with the HumanSecurity Excellence Awardat the 12 th Anniversary of the Center for Human Security Studies (CHSS).

This prestigious recognition celebrates his exceptional contributions to nation-building and security awareness, reinforcingBondada Group’s commitment to progress and societal development.

Congratulations to Dr.Bondada Raghavendra Rao, on this distinguished honor! (to be continued...) *-Kaapu Nestam Representative, Hyderabad*

A Distinguished legal Luminary, he was admired for his intellect, integrity, and unwavering commitment to upholding the law.

Beyond his professional excellence, he was a generous philanthropist whose quiet acts of service uplifted many lives and left a lasting impact on the community



న్యాయశాస్త్రకోవిదుడు.. కాపుకులశ్రేష్ఠ...

# తలారి అనంతబాబు గారు

జూలై-1, శతజయంతోత్సవం (1925 - 2025)

# పత్స వినాయకస్వామి

హైకోర్టు అడ్వకేట్

ప్రధాన కార్యదర్శి : ఆల్ ఇండియా తెలగ, బలిజ, కాపు సంఘం

లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ

ఫోన్ : 98483 99486



# కాపునేస్తం



కాపు (మున్నూరు కాపు-తూర్పు కాపు) తెలగ, బలిజ, ఒంటరి జన సంక్షేమ మాస పత్రిక

సంపాదకులు : **బండారు రామమోహనరావు,** M.Sc, M.Ed, ఉపసంపాదకురాలు : **శ్రీమతి బండారు రత్నావతి,** M.Com

సంపుటి 2 సంచిక 12

**రిజిష్టర్డు కార్యాలయం :**
**'ఆదిలక్ష్మీ' నిలయం**
డో.నెం. 9-2-48, బండారు గార్డెన్స్,
ఎర్రవంతెన వద్ద, అమలాపురం-533 201,
కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్
ఫోన్: 08856-235780, సెల్: 7780433728
email:bandaruramuauos@gmail.com

విడిప్రతి : రూ. 25/-
సంవత్సరం చందా: 300/-లు

©all Rights Reserved

**ప్రాంతీయ కార్యాలయం :**
సూర్యభవన్, డో.నెం. 24ఎ-23/1, ఎమ్.ఎమ్. వీధి,
గంగానమ్మ టెంపుల్ దగ్గర, అశోక్‌నగర్,
ఏలూరు-2, ఏలూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

**కేంద్ర కార్యాలయం :**
**సత్యరాఘువ** ప్రచురణలు
డో.నెం. 10-2-241/1సి
స్ట్రీట్ నెం. 5, లక్ష్మి టవర్స్
వెస్ట్ మారేడుపల్లి, సికింద్రాబాద్-26,
తెలంగాణ. సెల్: 9963195232

**NRI Office :**
317, Caisson Trl, Liberty Hill
Texas 78642 ,USA, **Cell:** +1(512) 947-8399

## విషయ సూచిక

| | | |
|---|---|---|
| 1. | న్యాయశాస్త్ర కోవిదుడు<br>శ్రీ టి.వి. గోవిందరావు | 8 |
| 2. | కాలప్రవాహంలో కాపుల ప్రస్థానం<br>శ్రీ దూపం అభిమన్యుడు | 11 |
| 3. | జనసేన అడుగుల...<br>శ్రీ అడపా దుర్గ | 15 |
| 4. | విభిన్న దర్శకుడు కోడి రామకృష్ణ<br>శ్రీ చన్నంశెట్టి నగేష్ కుమార్ | 18 |
| 5. | నవరసనటనాసార్వభౌమ<br>శ్రీ యిజ్జాడ రాంప్రసాద్ | 20 |
| 6. | కాపుసంఘాలలో ఐక్యత<br>శ్రీ యేపూరి ఏడుకొండలు | 35 |
| 7. | ఔరా! అనిపించేలా డిప్యూటీ సిఎం<br>శ్రీ అక్షర సత్యం | 36 |
| 8. | నిజాయితీగల పోలీస్ అధికారి<br>శ్రీ కొండ్రెడ్డి లక్ష్మీ శ్రీనివాస్ | 38 |
| 9. | అల్లు రామలింగయ్యగారు..<br>శ్రీ చిల్లగట్టు శ్రీకాంత్‌కుమార్ | 41 |
| 10. | శేఖరులు, సాహసకుబేరులు<br>శ్రీ వంగల హర్షవర్ధన్ | 43 |
| 11. | కాపుమిత్ర కబుర్లు<br>శ్రీమతి బండారు రత్నావతి | 48 |

## గీతా ధ్యానమ్



శ్లో॥ తాని పర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః
వశే హి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠతా।

తా: కనుక, సాధకుడు ఆ ఇంద్రియములను అన్నింటిని వశము నందుంచుకొని, సమాహితచిత్తుడై (చిత్తమును పరమాత్మయందు లగ్నముచేసినవాడై) మత్పరాయణుడై, ధ్యాసమునందు కూర్చొనవలెను, ఏలనన, ఇంద్రియ ములను వశమునందుచుకొను వాని బుద్ధి స్థిరముగా నుండును.

శ్లో॥ ధ్యాయతో విషయాన్ పూంసః సంగస్తేషూపజాయతే।
సంగాత్ పంజాయతే కామః కామాత్ క్రోధో౽భిజాయతే।

తా: విషయచింతన చేయు పురుషునకు ఆ విషయముల యందు ఆసక్తి ఏర్పడును. ఆసక్తివలన ఆ విషయములను పొందుటకై కోరికలు కలుగును. ఆ కోరికలు తీరనపుడు క్రోధము ఏర్పడును.

శ్లో॥ క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్ స్మృతివిభ్రమ్।
స్మృతిభ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ ప్రణశ్యతి

తా: అట్టి క్రోధమువలన వ్యామోహము కలుగును. దాని ప్రభావమున స్మృతి చిన్నాభిన్నమగును. స్మృతిభ్రష్టమై నందున బుద్ధి అనగా జ్ఞానశక్తి నశించును. బుద్ధి నాశము వలన మనుష్యుడు తన స్థితి నుండి పతనమగును.

● ఎందరో మహానుభావులు ●

**వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, విద్యావేత్తలు, పరిశోధకులు, కాలమిస్ట్‌లు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు మరియు 'పద్మ' అవార్డు గ్రహీతలు పర్యవేక్షణలో ఉన్నతమైన లక్ష్యాలతో నడుపబడుచున్న మాసపత్రిక - 'కాపునేస్తం'**

**పర్యటన : సంపాదకులు: 5-8-2025 నుండి 10-8-2025 వరకు హైద్రాబాద్ కేంద్రకార్యాలయంలో ఉంటారు.**

గమనిక: ✤ వివాదాలు, లావాదేవీలు అన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఉమ్మడి తూ॥గో॥జిల్లా యందుగల కోర్టులు, ఫోరమ్‌లు ప్రత్యేక పరిధిలోనే పరిష్కారం.
✤ మాసపత్రికలో ప్రచురణలు నిమిత్తం రచనలు, ప్రకటనలు మరియు వార్తలు ప్రతీనెలా 20వ తేదీలోగా కార్యాలయానికి అందేటట్లు పంపగలరు. -ప్రచురణకర్త

రచయితలకు విన్నపం

**ఒకే రచన లేదా వ్యాసాన్ని పలు పత్రికలకు పంపటం కాపీరైట్ నిబంధనలకు విరుద్ధం, మీరు వ్రాసిన ఆర్టికల్స్ ముందుగా సోషల్ మీడియాలో కూడా పెట్టరాదు, గమనించగలరు.**

"కాపునేస్తం" సచిత్ర మాసపత్రిక ప్రచురించే రచనలకు, ప్రకటనలకు ఆయా రచయితలు, ప్రకటన దారులే బాధ్యులు
-సంపాదకులు

**కాపునేస్తం మాసపత్రికకు చందాకట్టి, ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించవలసిందిగా మనవి చేస్తున్నాం.**
**వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 77804 33728**

# విశ్వనటచక్రవర్తి యస్వీరంగారావు

**విశ్వవిఖ్యాతసార్వభౌమ, నవరసనటనాధురీణ, అభినయపారీణ, నటగంభీరసింహం ఎస్వీ రంగారావు గారి జయంతి (జూలై 3) మరియు వర్ధంతి (జూలై 18) సందర్భంగా..**

ఎస్వీఆర్ గారు జీవించింది కేవలం 54 ఏళ్ళు. కానీ 500 ఏళ్ళకు సరిపడా కీర్తి సంపాదించగలిగారు. చనిపోయి 50 ఏళ్ళు పైగా గడిచినా ఇప్పటికీ కోట్లాదిమంది అభిమానుల హృదయాల్లో అభిమానాన్ని సంపాదించుకున్నారు.

ఎస్వీఆర్ ఫోటో చూసి కె.వి.రెడ్డిగారు, నాగిరెడ్డి మరియు చక్రపాణిలు వద్దన్నా పాతాళభైరవిలో నేపాళమాంత్రికునిగా యస్వీయార్‌గారికి అవకాశం ఇచ్చారని చెపుతారు. కె.వి.రెడ్డిగారి నమ్మకాన్ని వమ్ము చెయ్యలేదు యస్వీయార్‌గారు.



సత్కారాలు, పురస్కారాలు కాదు కళాకారునికి కావలసింది ప్రేక్షకుల చప్పట్లు, అభినందనలు.. ఆ విషయంలో ఎస్వీయార్ గారిది ప్రథమస్థానమే. అపుడు.. ఎపుడు.. వారు నటించిన జోనర్‌లేదు.

ఒకటా, రెండా.. పౌరాణిక, చారిత్రాత్మక, జానపద, సాంఘిక చిత్రాలలో పాత్ర ఏదైనా, చిన్నదైనా, పెద్దది అయినా పరకాయప్రవేశం చేసి పాత్రకు ప్రాణప్రతిష్ఠ చేయడం ఎస్వీఆర్ ప్రత్యేకత. గంభీరమైన విగ్రహం, దానికి తగ్గ స్వరం, సంభాషణ చతురత, నవరసాలను ప్రదర్శించే వదనం ఆయన సొత్తు. ఒకే సన్నివేశంలో భిన్న హావభావాలను క్షణకాలం మార్చి, చూపించగల ప్రతిభ వారిది. నవ్వించడంలో ఎంత ఘటికుడో, ప్రేక్షకులచే కన్నీరు పెట్టించి విషాదము పలికించడంలో కూడా అంతే. వారు తెలుగు గడ్డపై పుట్టడం తెలుగు జాతి చేసుకున్న పుణ్యం. భారతదేశ ఎల్లలు దాటి విదేశంలో ప్రశంసలు అందుకొని తెలుగు జాతి కీర్తిని పెంచారు. చిరంజీవిలా ప్రేక్షకుల, అభిమానుల గుండెల్లో కొలువయ్యారు.

ఆయన నటన చూసిన మనం అదృష్టవంతులం. ఆయన నడిచిన నేలమీద నడిచి మనం పునీతులము అయ్యాము. పౌరాణికాలలో వారు పోషించిన ఘటోత్కచుడు, యమధర్మరాజు, రావణబ్రహ్మ, సుయోధనుడు, కీచకుడు, హిరణ్యకశ్యపుడు, చారితాత్మక చిత్రాలలో తాండ్రపాపయ్య, భోజరాజు, శ్రీనాధుడు, జానపదచిత్రాలలో నేపాళ మాంత్రికుడు, సాంఘికీలలో రంగయ్యగా తాత మనవడు, సుబ్బయ్యగా లక్ష్మీనివాసం, రంగడుగా బంగారుపాప, యాక్షన్ చిత్రాలలో మొనగాళ్ళకు మొనగాడు, జగత్‌కిలాడీలు ఆయన కీర్తిని ఎవరెస్టు అంత ఎత్తుపెంచాయి. అసమాన నటుని స్థానంలో నిలిపాయి. మళ్లీ అలాటి నటుడు పుట్టలేదు. పుడతాడన్న నమ్మకం లేదు. మరోసారి ఆయనే పుడితే తప్ప, ఆయనస్థానం భర్తీకాదు. ఆ మహానటుని జయంతి మరియు వర్ధంతులకు నీరాజనం అర్పించడం, మనలను మనమే గౌరవించుకోవడంతో సమానం.

తెలుగు చిత్రపరిశ్రమకు ఎన్టీఆర్, ఏయన్నార్ రెండు కళ్లయితే, ఎస్వీరంగారావు గుండెలాంటి వారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. నిండైన విగ్రహం, మంచివాచకం, పాత్రకు తగిన అభినయం ఇవన్నీ ఆయన సొంతం. ఆ తరం ప్రేక్షకుల నుంచి ఈ తరం ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకొన్న వ్యక్తి ఎస్వీ రంగారావు. ముఖ్యంగా ఖంగుమనే ఆయన కంఠం, కన్నులతో ఆయన చూపే భావాలు ప్రేక్షకులకు గుర్తుండిపోయేటట్లు చేశాయి. నటనలోగాని, డైలాగ్స్‌లోగాని ఆయన ఎవరిని అనుకరించలేదు. భారీ డైలాగ్స్ సైతం అవలీలగా చెప్పగల్గిన నటుడు ఎస్వీయార్. ఆయన గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది.

**పది పేజీల సీన్ అక్షరం.. పొల్లుపోకుండా..**

'తాత మనవడు' (1973) విజయం తర్వాత, నిర్మాత కె. రాఘవ అదే బృందంతో 'సంసారం సాగరం' చిత్రాన్ని ఆరంభించారు. అందులో కీలకమైన పాత్ర ధరించిన ఎస్వీఆర్ కోసం రచయిత, దర్శకుడు దాసరి ప్రత్యేకంగా పెద్ద సీన్ రాశారట. ఆ సీన్ కోసం మద్రాసు విక్రం స్టూడియోలో ఓ రోజంతా కాల్‌షీట్ తీసుకున్నారు. షూటింగ్‌కి వచ్చిన ఎస్వీఆర్ సీన్‌మొత్తం విని, స్క్రిప్ట్ తీసుకుని పది పేజీల సీన్‌ని ఐదు పేజీలకు కుదించి, మీరు రచయిత కదా అన్ని పేజీలు రాస్తేఎలా? అంటూ దాసరి నారాయణరావు మీద విసుక్కున్నారట. అప్పుడు దాసరి.. మీకు మీ ఒక్క పాత్ర గురించే తెలుసు. నాకు మొత్తం సినిమాలో అన్ని పాత్రల గురించి తెలుసు.

కథ ప్రకారం మొత్తం పదిపేజీల సీన్ ఉండాల్సిందే అని బదులిచ్చారాట. వెంటనే ఎస్వీఆర్ రుసరుసలాడుతూ మేకప్ తీసేసి వెళ్లిపోయారట. షూటింగ్ ఆగిపోవడంతో నిర్మాత రాఘవ, దాసరి మీద విసుక్కుని ఎస్వీఆర్‌ని బతిమాలేందుకు తన కారులో ఆయనను అనుసరించారట. చాలా దూరం వెళ్ళిన తర్వాత ఎస్వీఆర్ కారు వెనక్కి తిరగడంతో మరో షూటింగ్‌కి వెళ్ళిపోతున్నాడు కాబోలు! అని భయపడుతూ రాఘవ తన కారును కూడా వెనక్కి తిప్పారట. ఎస్వీఆర్ కారు తిన్నగా 'సంసారం సాగరం' షూటింగ్ జరుగుతున్న విక్రం స్టూడియోకే చేరుకుందట.

మనసు మార్చుకున్న ఎస్వీఆర్ మళ్ళీ మేకప్ వేసుకుని రచయిత దాసరి రాసిన పది పేజీల సీన్ మొత్తాన్ని ఒక్క అక్షరం కూడా పొల్లుపోకుండా అద్భుతంగా పండించారట. మొత్తం ఒకరోజు పడుతుందన్నుకున్న సీన్ ఎస్వీఆర్ మనసు పెట్టడంతో కేవలం రెండు గంటల్లో పూర్తయిందట. యస్.వి. రంగారావు తనమీద బళ్లారి రాఘవాచార్య ప్రభావం ఎక్కువ అని చెప్పేవారు. నేను రాఘవాచార్య నటించిన సాంఘికాలు, పౌరాణికాలు ఇంగ్లీషు నాటకాలు అన్నీ చూసేవాడిని. ఆయన డైలాగ్ చెప్పేవిధానం, టైమింగ్ అన్నీ బాగా పరిశీలించేవాడిని. డైలాగ్ మాడ్యులేషన్ రాఘవని చూసి నేర్చుకున్నాను. 'సంతానం' సినిమాలో నా పాత్ర గుడ్డివాడ పాత్ర. అందుకని అంధుడైన ఒక బిచ్చగాడిని చూసి, అతని ప్రవర్తనని, విన్యాసాల్ని పరిశీలించి, ఆ ధోరణిలో నటించాను అని రంగారావు చెప్పేవారట. అంత గొప్పనటుడు మనతెలుగువాడవ్వటం అందరికీ గర్వకారణమే.

**-యస్వీఆర్ అభిమానులు**

# 'కూటమి' ఏడాది ప్రస్థానం..



బండారు రామమోహనరావు
M.Sc (Maths), M.Ed.

నవ్యాంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి అప్పుడే ఏడాది అయిపోయింది. ఎన్నో సంచలనాలు, అంచనాల మధ్య 2024 సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అప్పట్లో... కూటమి ఏర్పాటే పెద్ద విశేషం. వైయస్సార్‌సిపి పార్టీ పూర్తి ఆత్మవిశ్వాసంతో ఏడాదికిముందే ఎన్నికలకు సమాయత్తమైపోయింది. అప్పటికే టిడిపి అధినాయకత్వాన్ని చావుదెబ్బకొట్టియుంది. టిడిపి శ్రేణులు డోలాయిమానంలో పడిపోయాయి. బిజెపికి, టిడిపికి మధ్య గ్యాప్ అలాగే ఉంది. ఎట్టి పరిస్థితిల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలనే కృతనిశ్చయంతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఉన్నారు. సరిగ్గా ఆ సమయంలోనే జగన్ ప్రభుత్వం తప్పటడుగు వేసింది. 40 సంవత్సరాల రాజకీయ చరిత్రతోపాటు సుదీర్ఘ పాలనానుభవాన్ని కలిగి ఉన్న చంద్రబాబు నాయుడుని జైలుపాలు చేయడం జరిగింది. టిడిపి శ్రేణులు రోడ్డెక్కినిరసన కార్యక్రమాలను చేయడానికి భయపడే రోజులవి. మొక్కుబడి కార్యక్రమాలతో సరిపెట్టారు. లోకేష్ ఇతర రాష్ట్రాలకు వెళ్ళి దాక్కొనే పరిస్థితి. ఈ నేపథ్యంలో పవన్‌కళ్యాణ్ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. అదేమిటంటే రాజమండ్రి సెంట్రల్‌జైలుకి వెళ్ళి చంద్రబాబును పరామర్శించడం, అంతేకాదు అప్పటికే జనసేన పార్టీ బిజెపితో పొత్తులో ఉన్నప్పటికీ, బిజెపి పార్టీ అధినాయకత్వాన్ని సంప్రదించకుండా టిడిపిపార్టీతో జనసేన పార్టీపొత్తును అప్పటికప్పుడు ప్రకటించుటం ఈ ప్రకటన పెనుసంచలనంగా మారింది. ఎన్నో చర్చోపచర్చలు, విశ్లేషణలు, దూషణలు.. ఈవేమి పట్టించుకోకుండా పవన్‌కళ్యాణ్ దూకుడుగా ముందుకుసాగారు. ఒక్కసారిగా టిడిపి శ్రేణుల్లో ఆత్మస్థైర్యం పెరిగింది. తప్పనిసరి పరిస్థితుల్లో బిజెపికి కూడా కూటమిలో భాగస్వామ్యం కావటం అనివార్యమైంది. మొత్తం మీద కూటమి ఏర్పడింది. అయినప్పటికీ వైయస్సార్‌సిపి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించింది. సింహం సింగిల్‌గానే వస్తుంది.. లాంటి డైలాగులతో విరుచుకుపడింది. ఏ పార్టీతోనూ పొత్తులేకుండా కథనరంగంలోకి ధైర్యంగా ఉరికింది. ఇన్ని పరిణామాలు జరుగుతున్నప్పటికీ ఓటర్‌నాడిని మాత్రం రాజకీయ పార్టీలు పట్టుకోలేక పోయాయి. మరలా జగనే వచ్చేస్తాడు.. అనే వార్తలు కూడా వినిపించాయి. ప్రజల్లో రాష్ట్రప్రభుత్వం మీద ఉన్న తీవ్రవ్యతిరేకతను ఎవరూ కూడా ఊహించలేదు. సహజంగానే టిడిపి సంస్థాగతంగా బలమైనపార్టీ కాబట్టి జనసేన, బిజెపిలతో కలిసి వైయస్సార్ సిపిని ఢీకొట్టింది. ఫలితాలు అనూహ్యం.. వార్ వన్‌సైడ్. మొత్తం మీద కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అప్పుడే ఒక సంవత్సరం కూడా పూర్తయిపోయింది.. ఈ ఏడాదికాలంలో కూటమి పరిపాలన అయితే బేషిగ్గానేఉందని చెప్పవచ్చు. ప్రభుత్వంమీద కొద్దిపాటి వ్యతిరేకతలు ఉండటం సహజం. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం మీద అవినీతిమరక పడలేదు. మన మంత్రివర్యులు నారాయణ, నిమ్మల, దుర్గేష్ మరియు కొండపల్లిగార్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఉపముఖ్యమంత్రివర్యుల గురించి అయితే చెప్పక్కర్లేదు.. తొలిసారే ఆ శాఖలను అంత సమర్థవంతంగా నిర్వహించడం నిజంగా అద్భుతమే. మన ప్రజాప్రతినిధులమీద కూడా పెద్దగా ఆరోపణలు లేవు. మన సామాజికవర్గం తలెత్తుకునేలాగ మన ప్రజాప్రతినిధులందరూ హుందాగానే వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వపు తప్పిదాలను విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో కూటమి ప్రభుత్వం సఫలీకృతం అవుతుందనే చెప్పవచ్చు. అయితే ఏడాది పాలనమీద వ్యతిరేకత లేదని మురిసిపోవడానికి లేదు. రోజులన్నీ ఒకేలా ఉండవు. ఇవే పరిస్థితులు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని ఖచ్చితంగా చెప్పలేం. ఎంతకాదనుకున్నా ఇటీవల జగన్ పర్యటనలకు జనం బాగానే వస్తున్నారనేది వాస్తవం. కూటమి ప్రభుత్వానికి ముందు ముందు అనేక సవాళ్ళు ఎదురుకాబోతున్నాయి. వాటిని కూటమి నేతలు ఉమ్మడిగా ఏవిధంగా ఎదుర్కొంటారో.. వేచి చూడాలి.

# న్యాయశాస్త్ర కోవిదుడు - తలారి అనంతబాబు

-టి.వి. గోవిందరావు,
అడ్వకేట్/జర్నలిస్ట్, మండపేట,
సెల్: 985001925



**(జూలై 1న శతజయంతి సందర్భంగా)**

**త**లారి అనంతబాబు న్యాయశాస్త్రపరంగా భారతదేశంలోనే పేరు గాంచిన దిగ్గజం. 1925 జూలై1న అత్తిలికి సమీపంలోని బల్లిపాడు గ్రామంలో విద్యాసంపన్నుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి రావు సాహెబ్ తలారి గోపాలరావు నాయుడు. నాడు పశ్చిమ గోదావరి జిల్లాలో 1900 సంవత్సరంలో బి.ఏ. పాసైన బహుకొద్ది వారిలో ఒకరు గోపాలరావు. అప్పట్లో బ్రిటిష్ ఇండియాలో జాయింట్ కలెక్టర్ హోదాలో పనిచేసారు. గాంధీ కన్నా ముందే దళితులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి. రావు సాహెబ్ తలారి గోపాలరావు, దళితులు, బడుగు, బలహీన వర్గాల పట్ల ఆదరణ



చూపే అధికారిగా గుర్తింపుపొందారు కాబట్టి ఆయనను సాధారణ జనం 'మాల కలెక్టర్' అని పిలిచేవారు. పెద్దలు మాత్రం 'కుల శ్రేష్ఠ' 'హరిజనోద్ధరక' అనే బిరుదులతో ఆయనను 1910లోనే కొనియాడారు అంటే అతిశయోక్తికాదు. న్యాయవాద వృత్తిలో ఎంతో ఉదాత్తమైన, ఉన్నత ప్రమాణాలు అనంతబాబు నెలకొల్పారు. ఆయన జీవితంలో ఎన్నో చెరిగిపోని మైలురాళ్ళు ఉన్నాయి. సమకాలీన న్యాయశాస్త్రం రంగంలో ఒక లెజెండ్‌గా సర్వజ్ఞుడిగా వెలుగొందారు. నైతికత, నచ్చీలత, వృత్తిపరమైన సామర్థ్యం ఇలా ఏ అంశంలోనైనా అందరికీ ఆదర్శప్రాయుడు తలారి అనంతబాబు. 2006 ఏప్రిల్ 20న హైదరాబాద్ వైశ్రాయ్ హోటల్లో అనంతబాబు న్యాయవాద షష్ఠిపూర్తి సన్మాన కార్యక్రమం అత్యంత వైభోవేతంగా, ఆకర్షణీయంగా జరిగింది. పలువురు తలపండిన న్యాయకోవిదులు, ఇద్దరు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, కొందరు మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్, బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, పేరొందిన న్యాయవాదులు, ఎంపీలు, శాసనసభ్యులు, విద్యార్థులు, అభిమానులు సమక్షంలో జరిగిన ఈ వేడుక నభూతోనభవిష్యత్. వక్తలందరూ అనంతబాబు వ్యక్తిత్వంలోని విశిష్టత, వైవిద్యం, విశ్వజనీతలను వివరించారు. ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి నీరాజనాలర్పించారు. ఆయన న్యాయసేవలను దేశం మొత్తం కొనియాడింది.

గతంలో న్యాయకోవిదులుగా రాణించిన పలువురు మహనీయులు గురించి మనం ఎన్నో కథనాలు తరచుగా వింటూ ఉంటాము. కానీ మన వాళ్ళలో అలాంటి మహనీయులను అరుదుగా చూస్తాము. అదృష్టవశాత్తు తలారి అనంతబాబు రూపంలో మనకు అలాంటి అరుదైన న్యాయకోవిదుడు తెలుగు రాష్ట్రాలలో ఉండేవారు. న్యాయవాద వృత్తికే వన్నెతెచ్చిన ఈ మహనీయుడు న్యాయవాదిగా 60ఏళ్ళ సుదీర్ఘ వృత్తి జీవితాన్ని పూర్తి చేసిన సందర్భంగా 2006 ఏప్రిల్ 20న అనంతబాబుగారికి ఆయన 81వ ఏట అపూర్వమైన 'వృత్తిపరమైన షష్ఠిపూర్తి' సన్మాన వేడుకలు జరిగాయి. మనం ఎంతకాలం బతకామన్నదికాదు.. ఎంత గొప్పగా జీవించామన్నది ముఖ్యమనే సందేశం మనకు ఈ మహనీయుడి జీవితం నుంచి అందుతుంది. ఎన్నాళ్ళు బతికామన్నది ముఖ్యంకాదు, మనం గడిపిన కాలంలో ఎంత జీవం నింపామనేది ముఖ్యమని అనంతబాబు మనకు చెప్పకనే చెప్పారు. ఓ దిక్సూచితో గమ్యాన్ని నిర్దేశం చేసుకుంటూ గడియారంలో తన గమన వేగాన్ని సరిచూసుకుంటూ క్రమశిక్షణతో సాగిపోయిన అవిశ్రాంత పథికుడు అనంతబాబు. ఆలంబనతో, స్వయం ప్రేరితత్తేజంతో ఆయన తన వ్యక్తిగత, వృత్తపరమైన హృదయ గాఢతను శ్లాఘించారు. ఈ వేడుకకు అనివార్య కారణాల వల్ల ఢిల్లీ నుండి హాజరుకాలేకపోయిన న్యాయపారంగతులు కె. పరాశరణ్, పాలీ ఎస్. నారిమన్, పి.పి.రావు తదితరులు తమ సందేశాల్లో అనంతబాబు అనంత మేథోకృషిని ప్రస్తుతించారు. ఆయన సుదర్ఘకాలం సమాజానికి ఇలాగే తన సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సన్మానానికి ప్రతిస్పందించిన అనంతబాబు అదే వేదికపై నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి 5 లక్షల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు.

దురదృష్టవశాత్తు అనంతబాబుతన విద్యార్థి దశలోనే తండ్రిని కోల్పోయారు. అయినా పట్టుదలతో చదువు కొనసాగించి తన 17వ ఏటనే సైన్స్‌లో గ్రాడ్యుయేట్ పట్టా పొందారు.

తర్వాత మద్రాసు న్యాయ కళాశాలలో చేరి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. 'జ్యూరిస్ ప్రూడెన్స్'లో జె.కె. మీనన్ ప్రైజ్ అందుకున్నారు. రాజమండ్రిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. సామాజిక కార్యకలాపాలపైనా ఆసక్తి పెంచుకున్నారు. మద్రాసులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసేందుకు వెళ్ళి, తాను చదివిన న్యాయకళాశాలలోనే లెక్చరర్‌గా ఎంపికయ్యారు. ఉత్తమ టీచర్‌గా గుర్తింపు పొందారు. న్యాయశాస్త్ర కోవిదుడుగా ఆయన బహుముఖ ప్రతిభ తదనంతర కాలంలో హైదరాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా ఉన్నప్పుడు కూడా వ్యక్తమైంది. ఆయన ఉస్మానియా న్యాయ

కళాశాలలోనూ న్యాయశాస్త్రం బోధించారు. ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో న్యాయశాస్త్ర సంబంధిత బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యుడుగాను, లా ఎగ్జామినర్గాను భావి న్యాయవాదులను తీర్చిదిద్దారు. నల్సార్ న్యాయవిశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యుడిగా వ్యవహరించారు. బోధనలో, వాదనలో సాటిలేని మేటిగా రాణించిన అనంతబాబు మూడు న్యాయ శాస్త్ర గ్రంథాలు రచించారు. 'నరుడూ–నారాయణుడు' అనే ఆధ్యాత్మిక గ్రంథం కూడా రాశాడు. తను చెప్పింది చేశారు.. చేసేది చెప్పారు.. త్రికరణ శుద్ధితో బతికారు.

**అడ్వకేట్ జనరల్కి జూనియర్గా...**

అదృష్టవశాత్తూ అనంతబాబుగారి వృత్తి జీవితానికి ఆరంభంలోనే గట్టి పునాది పడింది. అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో పేరొందిన న్యాయ కోవిదుడుగా వెలుగొందుతున్న రాజా అయ్యర్ మద్రాసు హైకోర్టులో అడ్వకేట్ జనరల్గా వ్యవహరిస్తున్న సమయంలో ఆయన వద్ద జూనియర్గా సేవలందించే భాగ్యం అనంతబాబుకు దక్కింది. న్యాయస్థానాల వ్యవహారాల్లో సున్నితమైన మెళకువలూ, కిటుకులూ నేర్చుకోవడం అలా మొదలైంది. ఆదిలోనే కఠోర పరిశ్రమ తదనంతర కాలంలో అనంతబాబు నైపుణ్యానికి అలా ఓ అడ్వకేట్ జనరల్ దగ్గర ఓనమాలు దిద్దుతూ క్రమంగా ఎదిగిన అనంతబాబు తన సమగ్ర వికాసానికి పంచ సూత్రాలు (1. హోం వర్క్ 2. హార్డ్ వర్క్ 3. స్మార్ట్ వర్క్ 4. టీమ్ వర్క్. 5. నెట్వర్క్) అలంబనగా మలచుకున్నారు. తన సామర్థ్యానికి పదును పెట్టుకుని, ప్రతిష్ఠను పెంచుకుని, విజయాలను సొంతం చేసుకుని, హైకోర్టు న్యాయమూర్తి పదవిని పిన్నవయసులోనే వదులుకుని, చివరకు తానే రెండు విభిన్న ప్రభుత్వాల కాలంలో అడ్వకేట్ జనరల్గా వ్యవహరించి ఆ పదవికే వన్నెతేవడం విధి విలాసం.

**న్యాయవాదిగా ప్రస్థానం...**

ఆంధ్రరాష్ట్రం 1953లో ఏర్పడింది. గుంటూరులో ఆంధ్రా హైకోర్టు కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. అక్కడ యువ న్యాయవాది అనంతబాబు 'ఆంధ్ర లా టైమ్స్' (ఏఎల్టీ) పత్రిక సంపాదకుడు ఎం. ఎల్. తిలక్తో జత కలిశారు. ఆ పత్రిక సంపాదక బాధ్యతలన్నీ నిజానికి అనంతబాబే నిర్వహించేవారు. ఆ వ్యాసంగంలో ఆంగ్లంలో ఆయన రచనాశైలి, న్యాయశాస్త్రంలో ఆయన పరిజ్ఞానం మరింతగా పదునెక్కాయి. ఏఎల్టీ నిర్వహణ సమయంలో జస్టిస్ కోకా సుబ్బారావు తోడ్పాటు లభించడం కూడా అదృష్టమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణతో హైకోర్టు హైదరాబాదుకు మారింది. అనంతబాబు అక్కడకు పయనమయ్యారు. న్యాయశాస్త్రంలో సజీవ నిఘంటువు, కదిలే విజ్ఞాన సర్వస్వంగా గుర్తింపు పొందిన ఆయన జస్టిస్ భార్గవ కమీషన్కు న్యాయవాదిగా వ్యవహరించారు. ఏపిఎస్ఈబి, ఎపిఎస్ఎఫ్సీ, ఎఫ్సీఐ, ఈసిఐఎల్ లాంటి ఎన్నో ప్రముఖ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు న్యాయ సలహాదారుగా సేవలందించారు. ప్రజాధనాన్ని పరిరక్షించడంలో తనవంతు చేయూతనందించారు. ఏ సంస్థకైనా ఆయన న్యాయ సలహాదారుగా ఉన్నారంటే ఇక ఆ బంధం సుదీర్ఘంగా సాగిపోవాల్సిందే. ఆయనకి ఒకసారి క్లయింట్గా మారిన ఎవరైనా ఇక జీవితాంతం ఆయన వంకే చూస్తారు.

**న్యాయశాస్త్ర పరమైన సూక్ష్మాంశాలు, వాస్తవాలు, అంతకుమించి ధర్మ పరిరక్షణ..** ఆయనకు ప్రాణప్రథమైన అంశాలు.. ఆయన అత్యంత ఖరీదైన న్యాయవాదిగా పేరొందారు. భారీ ఫీజు తీసుకుని అత్యంత సంక్లిష్టమైన కేసులు నెగ్గిన సందర్భాలు కోకొల్లలు. చేతనైనంత గడించారు. వీలైనంత ఆదాచేశారు. అంతకుమించి చేయగలిగినంత మేరకు దానాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ అసోసియేషన్కు మూడుసార్లు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆ సంఘాన్ని తన హయాంలో ఆర్థికంగా బలోపేతం చేశారు.

**ప్రతిభకు పట్టం:**

అనంతబాబు ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్గా ఒకటికాదు రెండు సందర్భాల్లో పనిచేసిన తీరు ఆయన పనితీరుకు పట్టంకట్టింది. భిన్న ధృవాలైన కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు రెండింటి హయాంలోనూ ఈ రాజీపడని న్యాయ మాంత్రికుడు తన వాదనా పటిమతో రాణించారు. ఇది అరుదైన గౌరవమేకాదు, ఆయన శాస్త్ర పరిజ్ఞానానికి, నిష్పాక్షికతకు, నిర్భీతికి, నిజాయితీకి నిదర్శనంకూడా. మనుషులను, విషయాలను అర్థం చేసుకుని వ్యవహరించడంలోనూ, విలువలను నిలబెట్టడంలోనూ, ధర్మ పరిరక్షణలోనూ, వ్యవస్థలకు, చట్టబద్ధ పాలనకు కట్టుబడి ఉండి వాటిని కాపాడడంలోనూ అనంతబాబు జీవితం ఉదాహరణ ప్రాయమైంది. ఆయన అందించిన సేవలతో ఈ రాష్ట్ర న్యాయరంగం, న్యాయవృత్తి మాత్రమేకాదు యావత్తు రాష్ట్రమే లబ్దిపొందిందని చెప్పవచ్చు. న్యాయవాదమే ఆయన బలం.

అనంతబాబు వ్యక్తిత్వం ఎంత స్వచ్ఛమైనదో, ఆయన రూపమూ అంతే మనోహరమైనది. చక్కని ఆహార్యం, చురుకైన మేధస్సు, ఆహ్లాదకరమైన హాస్య చతురత, బలమైన వాదనాపటిమ, వెరశి ఆయన తలపండిన న్యాయకోవిదులకైనా ప్రత్యర్థిగా కొరకరాని కొయ్య. ఆయన ఆంగ్లభాషా పటిమ, వాదంచే విషయం మీద, చట్టాలపైన, కేసులపైన ఆయనకున్న పట్టు, సున్నితంగా నచ్చజెప్పే వాదనాశైలి అనన్య సామాన్యం. అన్నింటికిమించి ఆయన న్యాయమూర్తుల స్వభావాలను గమనించి ప్రవర్తించగలిగే నేర్పరి. దివంగత తలారి అనంతబాబు జ్ఞాపకార్థం 'భారతీయ న్యాయవ్యవస్థ మరియు న్యాయవాది పాత్ర' అనే అంశంపై తొలి తలారి అనంతబాబు స్మారక ఉపన్యాసంను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జిఎస్ సింఘ్వీ హైదరాబాద్ నగరంలోని జూబ్లీహాల్లో ఇచ్చారు.

ఈ సమావేశానికి మరో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె. చలమేశ్వర్ అధ్యక్షత వహించగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కళ్యాణ్ జ్యోతి సేన్గుప్తా అనంతబాబు రాసిన 'లాఫ్ హార్టిలీ అండ్ లివ్ హ్యాపిలీ' అనే పుస్తకంలోని రెండు సంపుటాలను విడుదల చేశారు.

అనంతబాబుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, అనంతబాబు వాదనలు వినడం ద్వారా తాను ఎలా ప్రయోజనం

పొందానో తెలిపారు, ఆయన నుండి అనేక ఆధ్యాత్మిక పుస్తకాలు అందుకున్నానని జస్టిస్ సింఘ్వి వివరించారు. స్మారక ఉపన్యాసం ఇస్తూ, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం సమానత్వం యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రాథమిక హక్కులతో పాటు సరైన నియంత్రణలు సమతుల్య తలను అందించిన రాజ్యాంగ లక్ష్యాలను మరియు శాసనసభ, న్యాయవ్యవస్థ మరియు కార్యనిర్వాహక వ్యవస్థ పాత్రను ఆయన వివరించారు.

న్యాయం అందించటం అత్యంత ముఖ్యమైనదని, పేదకు న్యాయ సహాయం బలోపేతం కావాలని ఆయన అన్నారు. రాష్ట్రం న్యాయ సహాయానికి ఉదారంగా నిధులు సమకూర్చాలని మరియు న్యాయవా దులకు సహేతుకమైన రుసుములను అందించాలని ఆయన అన్నారు.

లివింగ్ లెజెండ్ ఎం. గోపాలకృష్ణ, మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, హిమాచల్ ప్రదేశ్, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎంఎన్ రావులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ నాడు రాజభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, మాజీ అడ్వకేట్ జనరల్ అయిన దివంగత తలారి అనంతబాబు రాసిన 'రిమినిసెన్సెస్ ఆఫ్ ఎ సీనియర్ సిటిజన్' అనే ఆత్మకథను విడుదల చేశారు. ఈ పుస్తకం న్యాయవాద వృత్తిని, చట్టం యొక్క ఘనత, న్యాయం యొక్క గమనం మరియు వేగవంతమైన మరియు ప్రభావవంతమైన న్యాయం అందించాల్సిన అవసరాన్ని ప్రతిబింబిస్తుంది. పుస్తకాన్ని విడుదల చేస్తూ, గవర్నర్.. అనంతబాబు యొక్క మనస్సు మరియు హృదయ స్పందనలను మరియు చట్టపాలనను నిలబెట్టడానికి ఆయన అందించిన గొప్ప సేవలను ప్రస్తావించారు. న్యాయవాదులు తమ న్యాయవాద అభ్యాసం కొరకు పరిమిత సంఖ్యలోఉన్న పుస్తకాల్లో 'రిమినిసెన్సెస్ ఆఫ్ ఏ సీనియర్ సిటిజన్' పుస్తకం మంచి ఇంధనంగా ఉంటుందని గవర్నర్ అన్నారు. న్యాయవాది ప్రవర్తనా నియమావళి, విధులు మరియు బాధ్యతలను విస్తరిస్తున్నందున ఇది వర్ధమాన న్యాయవాదులకు మంచి మార్గదర్శిగా నిలుస్తుందని నరసింహన్ అన్నారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి వట్టివసంతకుమార్ మాట్లాడుతూ, అనంతబాబు ఏపి హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా మూడుసార్లు ఎన్నికయ్యారని, భార్గవ కమిషన్ మరియు విమదలాల్ కమిషన్‌లకు న్యాయవాదిగా పనిచేశారన్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ, ఆదాయపు పన్నుశాఖ, కేంద్ర ఎక్సైజ్‌శాఖ, భారత ఆహార సంస్థ, ఐ.సి.ఐ.ఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు న్యాయ సలహాదారుగా కూడా పనిచేశారు. మంచి వాదనాపటిమతో పనిచేశారు. ఆయన కోర్టులో న్యాయమూర్తుల దృష్టిని ఆకర్షించేవారు. ఆయన మాటలను శ్రద్ధగా విన్నారు. పుస్తకాన్ని రచించిన ఐఎఎస్ అధికారి, ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎం. గోపాలకృష్ణ పుస్తకంలోని కొన్ని అంశాలపై మాట్లాడారు. అనంత బాబు గొప్ప ఆధ్యాత్మికవేత్త, హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠానికి ఎనలేని సేవలు చేసారు. ఎన్నో ఆధ్యాత్మిక గ్రంథాలు రచించారు.

తలారి అనంతబాబు భారతదేశంలోనే ఒక ప్రఖ్యాత న్యాయవాది, ఆయన ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్‌గా రెండు పర్యాయాలు పనిచేశారు. మొదట ఎన్. జనార్ధన్‌రెడ్డి పదవీకాలంలో (1991-92) మళ్ళీ ఎన్. చంద్రబాబు నాయుడు పదవీకాలంలో (2002-04). 1949లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, ఆరు దశాబ్దాలకు పైగా విశిష్టమైన గొప్ప న్యాయవాద వృత్తిని కలిగిఉన్నారు. ఆయన ఏపి హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. మద్రాస్‌లా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి. అనేక లా పుస్తకాలను రచించారు. తలారి అనంతబాబు జూలై 11న 2012లో 87 సంవత్సరాల వయసులో మరణించారు.

****

# మొదలైన పవన్‌కళ్యాణ్ "హరిహర వీరమల్లు" జాతర

పవర్‌స్టార్ అభిమానుల్లో పండగ వాతావరణం నెలకొంది. ఆయన నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రంగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లు మూవీ ట్రైలర్ ఇటీవల థియేటర్లలో విడుదలైంది. ట్రైలర్ విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్ అయింది. 24 గంటల్లోనే ఈ సినిమా ట్రైలర్‌కు 48 మిలియన్ల వ్యూస్ వచ్చాయని తెలుస్తుంది. తెలుగు సినీ చరిత్రలోనే ఒక్కరోజులో ఇన్ని వ్యూస్ సొంతం చేసుకున్న ఏకైక ట్రైలర్ ఇదే. అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్‌కు 61.7 మిలియన్ల వ్యూస్ ఒక్కరోజులోనే వచ్చాయని నిర్మాణసంస్థ తెలిపింది. బాధ్యతలతో కూడిన యోధుడిగా పవన్‌కళ్యాణ్ దూకుడుగా కనిపించిన దృశ్యాలు అభిమానుల్లో హుషారు నింపాయి. ప్రత్యేకంగా రూపొందించిన కత్తి యుద్ధ సన్నివేశాలు ప్రేక్షకుల్లో పూనకాలు తెప్పించాయి.

ఏ. దయాకరరావు సమర్పణలో, ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సారథ్యంలో జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడిల దర్శకత్వంలో ఈ సినిమా మొఘల్ చక్రవర్తుల యుగంలో సాగే కథతో తెరకెక్కుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న



ఈ చిత్రం పవన్‌కళ్యాణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇక ట్రైలర్‌లో చూపించిన విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, పవన్ స్టైలిష్‌లుక్స్ అమోఘమనే చెప్పాలి. ఈ చిత్రం ఈ నెల 24న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. సినిమా రిలీజ్ కోసం ఇప్పటికే ఫ్యాన్స్ కౌంట్‌డౌన్ మొదలుపెట్టేశారు. -కాపునేస్తం ప్రతినిధి, హైదరాబాద్

# కాలప్రవాహంలో కాపుల ప్రస్థానం

(రెండవభాగం)



-దూపం అభిమన్యుడు, రచయిత
అనంతపురం
సెల్: 96033 16211

...ప్రాచీన మానవ సమాజం వేటాడి జీవించే దశ నుండి ఉత్పత్తులు సృష్టించే స్థాయికి చేరుకున్నారు. మానవ సమూహాలు జనావాసాలుగా ఏర్పడుతున్నాయి. ఎవరి గుంపుతో వారు కలిసి జీవించడం మొదలు పెట్టారు. కుటుంబాలు ఒకటికి రెండు రెండు నాలుగు ఇలా విస్తరించడం ప్రారంభించాయి. జనాభా పెరగడం మొదలైంది, దానితోపాటు ఆయా వృత్తులవాళ్ళు చేసే ఉత్పత్తులు కూడా పెరగసాగాయి.

ఇలా పెరిగిన ఉత్పత్తులను అమ్మకం చేసుకోవాల్సిన అవసరం ఆనాటి సమూహాలకు ఏర్పడింది. అదనపు ఉత్పత్తులను ఎలా మారకం చేసుకోవాలి. ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవడం కోసం అందరూ ఎవరి ఉత్పత్తులను వారు ఒక స్థలానికి తెచ్చుకోవాలని అప్పుడే ఒకరి వస్తువులు మరొకరితో మారకం చేసుకోవడానికి వీలు ఉంటుందని అన్ని గ్రామాల వారికి తెలియజేసారు.



ఇలా మొదటి సంతస్థలాలు ఏర్పడ్డాయి, పంట పండించటానికి వీలు కాని బీడు భూములలో ఈ సంతలు ఏర్పాటు చేయడం వల్ల శాసనాలలో వీటిని స్థలాలు, బీడులు, పేటలు అని పేర్కొన్నారు. ఈ సంతలు అదనపు ఉత్పత్తులను మారకం చేసుకునే స్థలాలుగా మాత్రమే కాకుండా, చేత్తివృత్తి కళాకారుల ప్రతిభను ప్రదర్శించే ఎగ్జిబిషన్ల లాగా కూడా ఉండేవి.

ఈ కాలానికి దక్షిణ భారతదేశంలో కులాలు ఏర్పడ్డాయి. ఏ వృత్తి చేసే వారిని ఆ వృత్తి పేరుతో పిలవడం ప్రజలకు అలవాటైపోయింది. ఆనాడు ఎవరి కులాన్ని వారు చెప్పుకోవడం గర్వంగా భావించేవారు. కులం అనేది ఆనాటి ప్రజల అస్తిత్వం.

పాలకవర్గం బలవంతులు కావడంతో కొన్ని ప్రాంతాల్లో అహంకారంతో వ్యవహరించినట్లు కనిపిస్తుంది. వీరిలాగే ఆత్మాభిమానం, అహంకారం కలిగిన కొన్ని వర్గాలు పాలకవర్గం పట్ల వైషమ్యాలను పెంచుకున్నాయి. అవకాశం దొరికితే అవమానించాలి, లేదా ఇబ్బంది పెట్టాలి అనే కల్మషపూరితమైన ఆలోచనలు సమూహాల మధ్య ఏర్పడ్డాయి.

ఇక్కడ ప్రతి కులము తమకు మాత్రమే ప్రత్యేకమైన ఉత్పత్తులను తయారు చేసేవి. పాలకకులం కూడా జనాభాతో విస్తరించింది. అందరూ పాలన చేయడం సాధ్యం కాదు కాబట్టి మిగిలినవారు పరిపాలనలో తమవారికి సహకరిస్తూనే వ్యవసాయాన్ని, పశుపోషణను అనుసరించేవారు.

ఈ కాలంలో ఎవరికి నచ్చిన వృత్తిని వారు చేపట్టి జీవనాన్ని కొనసాగించేవారు. ఈ పరిస్థితి అదే వృత్తి నమ్ముకున్న వారికి ఇతరులతో పోటీ పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సమస్యను పరిష్కరించడం కోసం ఆనాటి నాయకులు కట్టుబాట్లను ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. ఒక పనిచేసే వారికి మరొకరు పోటీగా ఉండకూడదని ఒక అద్భుతమైన పని విభజన ఏర్పాటు చేశారు.

ప్రతి సమూహంలో అనుకూల, వ్యతిరేక అభిప్రాయాలు ఉన్నట్లే ఈ సమాజంలో కూడా కొంతమంది అవును అంటే, మరి కొంతమంది కాదు అని ధిక్కరించేవారు. ఇలా ధిక్కార ధోరణుల మధ్య ప్రతి కులము తన సొంత కట్టుబాట్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం లభించింది. సామాజిక కట్టుబాట్లు మాత్రం పరిపాలన చేసే నాయకులు ఏర్పాటు చేసేవారు. ఈ విధానాల వల్ల కూడా చాలామందికి అసంతృప్తులు ఉండేవి.

గ్రామ పరిపాలన అంతా కూడా ప్రజాభిప్రాయంతోనే నడిచినప్పటికి నాయకుల బలం ఒక వర్గం ఆధిపత్యాన్ని నిలబెడుతూ వచ్చింది. దీనిని మరో వర్గం సహించలేకపోయింది. ఈ నేపథ్యంలో జరిగిన ఒక్కో సంఘటన అప్పటి మానవ సమాజాన్ని రెండుగా చీల్చిసింది. ఇప్పటిలాగనే ఆనాటి సమాజంపై మతం తీవ్రమైన ప్రభావం చూపించిందనే చెప్పుకోవాల్సి ఉంటుంది.

ఈ సంఘటన ఏ కాలంలో జరిగిందో చెప్పడానికి సరైన ఆధారాలు లేవు. కానీ ఈ సంఘటన జరిగింది అనడానికి మాత్రం ఆధారాలున్నాయి. అప్పటికి మానవ సమాజం నాగరికత వైపు అడుగులు వేయడం మొదలుపెట్టి వేల సంవత్సరాలు గతించిపోయి ఉండవచ్చు. అప్పటికి మొత్తం సంఘటితమైన 27 కులాలు ఉండేవి.

వీటిలో మనువు వంశీయులుగా చెప్పుకుంటున్న మనుమ కులస్తులు నాయకులుగా ఉండేవారు. చేతివృత్తుల వారిలో విశ్వకర్మ వంశీయులుగా చెప్పుకునే పాంచాననంవారు బలంగా ఉండేవారు. పాంచాననం వారు అంటే ఐదు వృత్తుల చేసేవారు. బంగారం పనిచేసే కంసాలీలు, ఇనుము పనిచేసే కమ్మరులు, చెక్కపని చేసే వడ్రంగులు, రాతి పనిచేసే శిల్పులు, కంచుతో పరికారాలు చేసే కంచరలు.

ప్రాచీన మానవ సమాజాన్ని ఒక్క కుదుపు కుదిపిన ఆ సంఘటన ఏమిటంటే.. గణనీయమైన ఉత్పత్తులు సాధించడానికి ఎప్పుడు వర్షాలు పడతాయి, ఎప్పుడు చలివేస్తుంది, ఎప్పుడు ఎండ విపరీతంగా ఉంటుంది అన్న ఋతువుల పట్ల జ్ఞానాన్ని మనిషి అప్పటికే సంతరించుకున్నాడు. తొలకరిలో విత్తనం వేసి పంటలు పండించుకునేవారు.

ఈ కాలంలోనే నాయకుల పట్ల అసంతృప్తిగా ఉన్న పంచాననం వారు, తమకు కూడా నాయకత్వ బాధ్యతలు కావాలని పంతం

పట్టనట్లుగా కనిపిస్తుంది. దీనికి ఆనాటి మెజారిటీ కులాలు అంగీకరించినట్లు లేదు. దీనితో మేము కాడీ, మేడి చేయకుండా, కర్రు తయారుచేయకుండా మీరు ఎట్లా వ్యవసాయం చేస్తారు? అంటూ సరిగ్గా తొలకరి సమయంలోనే సహాయ నిరాకరణ చేశారు. సమాజానికి అవసరమయ్యే ప్రతి పనిముట్టు మేమే చేస్తాం కాబట్టి అందరూ మేము చెప్పినట్లే వినాలి లేకపోతే మేము మీ పనులు చేయము అని స్పష్టం చేశారు.

పాంచాననం వారు కీలకమైన సమయంలో పంతం పట్టారు. మిగిలిన వారికి రెండే దారులున్నాయి. ఒకటి వారి ప్రతిపాదనలకు లొంగిపోయి దేహీ అనడం, లేదా ఆ ఏడాది కరువును అనుభవించి మనుగడ సాగించడం, ఆనాటి సమాజానికి ఇది చాలా జఠిలమైన సమస్యగా మారిపోయింది.

ఆయుధం పట్టి ఎంతటి వారినైనా లొంగదీసుకునే నాయకులు ఏం చేయాలో తెలియక తలపట్టుకుకూర్చున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అన్ని కులాల పెద్దలను సమావేశానికి పిలిచారు. 18 కులాల పెద్దలు మాత్రమే ఈ సమావేశానికి హాజరయ్యారు.

మిగిలిన 9 కులాలవారు పాంచాననం వారి ఆధిపత్యాన్ని అంగీకరించి వారి పక్షాన నిలబడ్డారు. మనుమ కులంవారు, వారి ఉపకులాలు, మిత్రకులాల పెద్దలు కూర్చొని చర్చించుకున్నారు. లొంగిపోదామా, లేక ఆత్మాభిమానంతో దిక్కరించి జీవిద్దామా అన్న ప్రశ్న వేసుకున్నారు.

కొందరైతే చావనైనా చస్తాం కానీ వారికి లొంగిపోము అన్నారు. మరికొందరు పంటలు పండకపోతే మనవర్గం పేదరికం పాలవు తుందని భయపడ్డారు. అప్పుడే కొందరు యువకులు లేచారు. మాకు కొంతవరకు వ్యవసాయం పనిముట్లు తయారు చేయడం తెలుసు. నైపుణ్యం లేకపోవచ్చు కానీ పని జరుపుతాము అన్నారు.

ఆ ఒక్కమాట చెవుల్లో అమృతం పోసినంతగా ఆనందపడిపో యారు నాయకులు. ఉన్న ఒక్కరు ఇద్దరితో పనిముట్లు తయారు చేయడం సాధ్యంకాదు. అందరికి పనిముట్లు అందజేయడం ఎలా? అని అనుకున్నప్పుడు ఆత్మాభిమానం ఉన్న మరికొంతమంది యువకులు లేచి నిల్చున్నారు. ఆ పని వచ్చిన వారికి మా సహకారం అందిస్తాం. ఎలాగైనా సరే ఈ సంక్షోభాన్ని దాటుదాం.. లొంగిపోవడం కంటే ఆత్మాభిమానంతో మరణించడం మేలు అన్నారు.

పెద్దలందరూ సమాలోచనలు జరిపారు. యువకులు చెప్పిన మాటలే సబబు అనిపించాయి. తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి లేచి నిలబడిన ఆ యువకులు వారికి దేవుళ్ళలాగా కనిపించారు.

పనులు ప్రారంభించారు. మొదట వీళ్ళేం చేస్తారులే అని అనుకున్న వారు వ్యవసాయ పనిముట్లలో ఆ యువకులు చూపించిన నైపుణ్యం చూసి విస్తుపోయారు. వారిపట్ల పరిపూర్ణమైన నమ్మకం కుదిరింది. సేద్యాలు చేశారు, అదును, పదును మిగిలి వుండగానే విత్తనాలు వేసుకున్నారు. గండం గడిచిపోయింది.

మనుమ కులనాయకులు వైపు నిలబడిన అష్టాదశ (18) కులాలు దైవిక పూజలు చేయడంలో దక్షిణాచారాన్ని పాటించేవారు. పాంచాననం వారు వామాచారాన్ని పాటించేవారు. దీని మూలంగా మనుమ కులం వారి వర్గంలో వున్న అష్టాదశ కులాలను పూర్వచారులు లేదా కుడిచేతి వారని పిలిచారు. పాంచాననం వారివైపు వున్న తొమ్మిది కులాల వారిని వామాచారులు లేదా ఎడమచేతి కులాల వారని పిలిచారు.

**ఇక కథలోకి వస్తే...**

సకాలంలో విత్తనాలు వేసుకుని గండం నుండి బయట పడిన కుడిచేతి కులాల వారు, తమకు సహాయనిరాకరణ చేసి లొంగదీసుకోవాలనుకున్న ఎడమచేతి కులాల వారిని ఊరికే వదిలి వేసి వుంటారా..?

2000 సంవత్సరాలకు పూర్వం దక్షిణ భారతదేశంలో జరిగిన ఈ కథలో తరువాయిభాగం చదవాలంటే వచ్చే సంచిక వరకు ఎదురుచూడాల్సిందే తప్పదు... **(సశేషం)**

# కాకినాడలో సానా సతీష్‌బాబుతో కాపు సంఘం నాయకుల భేటీ



ఇటీవల కాకినాడలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు గారి కార్యాలయంలో కాపు సామాజికవర్గ సంఘాల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో కాపు సముదాయానికి చెందిన ఎనిమిది సంఘాల నాయకులు ఏకతాటిపైకి వచ్చి తమ సమస్యలను వివరించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన కాపు కార్పొరేషన్ మరియు 5% ఇ.డబ్ల్యు.ఎస్ (ఆర్థికంగా వెనుకబడిన వర్గాల) రిజర్వేషన్ల అమలు కోసం కృషి చేయాలని సానా సతీష్‌బాబుగారిని కోరారు. అలాగే, సామాజిక, ఆర్థిక, మరియు నైపుణ్యాభివృద్ధి అంశాలపై సమగ్ర చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సానా సతీష్‌బాబు గారు మాట్లాడుతూ, కాపు సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని, తాను కాపు సామాజిక వర్గానికి మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి కాపుల ఉన్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యమాల కంటే ఆర్థిక సాధికారిత ముఖ్యమని, విద్య, నైపుణ్యాభివృద్ధి, మరియు ఉపాధి అవకాశాల ద్వారా సామాజిక ప్రగతి సాధించాలని సూచించారు. రాజకీయంగా కాపులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మరియు నారా లోకేష్ గారు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన తెలిపారు.



తుని కాపు ఉద్యమం సందర్భంగా నమోదైన కేసులను ఉపసంహరించేందుకు సానా సతీష్‌బాబుగారు చేసిన కృషికి కాపు సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక, కాపు సంఘాల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు, వివిధ సంఘాలను అన్నిటిని ఒక తాటిపైకి తీసుకురావాలని, రాబోయే నెలలో వివిధ కాపు సంఘాలు ఒక ఉమ్మడి జెఎసిగా ఏర్పడి కాపు సామాజిక వర్గ అభ్యున్నతి కోసం కార్యాచరణను చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

– మాప్రతినిధి, కాకినాడ

# Congratulations... Sir

**Subbu Kota was awarded an honourery Docterate by Jawaharlal Nehru Technological University (JNTU), Kakinada, A.P.**




A.P. Governor S. Abdul Nazeer conferred on Kota Subbu "Honoris Causa" instituted by the JNTU-K on July 4th. Those present included Vice Chancellor Dr. C.S.R.K. Prasad.




## Subbu Kota

**Chairman, Bostan Group, USA**

**- Team Kota**

# బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్బుగార్కి డాక్టరేట్ ప్రధానం

కాకినాడ జెఎన్‌టియుకె 11వ స్నాతకోత్సవం జూలై 4న యూనివర్సిటీలోని అలూమ్ని ఆడిటోరియంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ కులపతి ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు అమెరికాలోని బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట) ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఆయనకు గౌరవ డాక్టరేట్ (హానరిస్ కాసా)ను ప్రధానం చేశారు. స్నాతకోత్సవంలో ఉపకులపతి సి ఎస్ ఆర్‌కె. ప్రసాద్, రెక్టార్ కెవి రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ వి. రవీంద్రనాథ్, ఓఎస్ డి.




కోటేశ్వరరావు, డైరెక్టర్లు, జెన్‌టియుకె కళాశాలల ప్రిన్సిపాల్స్ వేదికపై ఆసీనులయ్యారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ పిహెచ్‌డి అవార్డు గ్రహీతలు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ యువత




ధైర్యంగా, విభిన్నంగా ఆలోచించాలని, సమస్యలను ఎదుర్కొని విజయబావుటా ఎగురవేయాలన్నారు.

ముఖ్యఅతిథి కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట) మాట్లాడుతూ సాంకేతిక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అగుమెంటెడ్ రియాల్టీల ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు స్టార్టప్ల కోసం ఏర్పాటయ్యే ఇంక్యుబేషన్ సెల్స్ విశిష్టతను తెలిపారు. భారతదేశంలో ప్రతీ సంవత్సరం 25 లక్షల మంది






గ్రాడ్యుయేట్లు, 3.5 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారన్నారు. భారత్‌లోని యూనివర్సిటీ గ్రాడ్యుయేట్లు చైనాతో పోలిస్తే ఒక రెట్లు ఎక్కువ అని, అమెరికాతో పోలిస్తే రెండింతలు ఎక్కువన్నారు. ఉపకులపతి డా॥ సివిఎన్‌ఆర్కె ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వంతో తీర్చిదిద్దాలని, మార్పులు చేయడంలో దృఢనిశ్చయం, పెద్ద కలలుకనే సాహసం మరియు సాంకేతిక కార్యకలాపాలలో లోతైన పరివర్తనకు ధైర్యం అవసరమని పట్టభద్రులకు సూచించారు. అనంతరం ఉప కులపతి ప్రసాద్ గవర్నర్ అబ్దుల్ నజీర్ని శాలువాతో సత్కరించి మెమెంటోను బహుకరించగా రెక్టార్ కెవి రమణ వందన సమర్పణ చేశారు.

## అమెరికా వెళ్ళే సమయానికి నాచేతిలో 8 డాలర్లే ఉన్నాయి.

నేటి యువతలో మంచి ఆలోచనలు ఉన్నాయని, వాటిని ఆచరణలోకి తెచ్చి.. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తామని ప్రవాసాంధ్రుడు బోస్టన్ గ్రూప్ ఛైర్మన్ కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట) అన్నారు. కాకినాడ జెఎన్‌టీయూ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ స్వీకరణకు వచ్చిన ఆయనతో కాపునేస్తం ఎడిటర్ మాట్లాడారు. నేను ఆరు దశాబ్దాల క్రితం జెఎన్‌టియూలోనే ఇంజనీరింగ్ చదివా ఉద్యోగం కోసం అమెరికా వెళ్ళిన సమయానికి నా చేతిలో ఎనిమిది డాలర్లే ఉన్నాయి. ఎలా బతకగలనని భయపడలేదు. ఓసాఫ్ట్‌వేర్ కంపెనీలో ప్రోగ్రామర్‌గా చేరి, తర్వాత సొంతంగా బోస్టన్ కంపెనీ పెట్టా. వేర్వేరు వ్యాపారాలూ చేశా. దాదాపు 50 కంపెనీలు స్థాపించా. ప్రస్తుతం మా





వద్ద 2,500 మంది హెచ్1 వీసాలతో ఉపాధి పొందుతున్నారు. ఆదాయంలో సేవా కార్యక్రమాలకు కూడా ఖర్చుచేస్తున్నాం. అంకుర సంస్థలు ఎదగడానికి సైతం సాయం అందించేలా ముందుకెళ్తున్నాం. ఇంజనీరింగ్, ఇతర డిగ్రీ కోర్సులు చేస్తూనే కొత్త ఆలోచనలతో వచ్చే వారికోసం జెఎన్‌టియులోనే ఇంక్యుబేషన్ కేంద్రం ఏర్పాటు చేశాం. ఏటా 150 మందిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. యువతలో సృజనాత్మకత శక్తి ఉంది. వారికి మార్గదర్శకత్వం చేసి, ఆర్థికంగా తోడుగా నిలవగలిగితే "కొత్త ఆవిష్కరణలు వెలుగు చూస్తాయి" అని వివరించారు.

– మా ప్రతినిధి, కాకినాడ

# జనసేన అడుగుల ఏడాదిపాలనలో...



-అడపా దుర్గ,
సీనియర్ జర్నలిస్ట్, హైదరాబాద్
9000725566

✦ ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరు ఓకేనా..?
✦ ఇంకా పవన్ ఇమేజ్‌తోనేనా..?
✦ కేడర్‌కి కావాలి ఓ భరోసా

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడిచింది. ఏపిలోనూ, కేంద్రంలోనూ అధికారంలోకి రావడంలో జనసేన పార్టీ అత్యంత కీలకంగా వ్యవహరించింది. దానిలో ఎటువంటి సందేహం లేదు. ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవడంలో, ఎదురొడ్డి నిలబడడంలోనూ, పార్టీని బలంగా జనంలోకి తీసుకువెళ్ళడంలో అధినేత పవన్‌కళ్యాణ్ ఎన్నికల ముందు చూపించిన చొరవ అధికారంలో నిలబెట్టింది. గత ఎన్నికల్లో పోటీచేసిన 21 అసెంబ్లీ స్థానాలను, 2 ఎంపీ స్థానాలు గెలుచుకోవడంతో హండ్రెడ్ పర్సంట్ స్ట్రయిక్ రేటు సాధించిన పార్టీగా దేశంలోనే రికార్డు సృష్టించిన పార్టీగా పేరొందింది. పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను దేశంలోనే బలమైన నాయకుడిగా నిలబెట్టాయి గత ఎన్నికలు. అధికారంలోకి వచ్చాక ఏడాది కాలంలో ప్రభుత్వం పరంగా ప్రజా పాలనలో ప్రజలకు చేసిన మేలేంటి..? పార్టీ పరంగా సాధించిన పురోగతి, పార్టీ ప్రజాప్రతినిధులు పనితీరు, వారి ప్రోగ్రెస్‌పై దృష్టి సారించాల్సిన అవసరం ఆసన్నమైన సమయం ఈ ఏడాదికాలం. జనసేనకున్న 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపిలు, ఇటీవల వచ్చిన రెండు ఎమ్మెల్సీలు ప్రస్తుతానికి జనసేనబలం. ఇవి కాకుండా పలువురి నేతలకు నామినేటెడ్ పదవులు అదనపు బలం.

**సంస్థాగత బలోపేతం..**

ఒక ప్రాంతీయపార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉండాలంటే సంస్థాగతం నిర్మాణం, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సరైన లీడర్లను తయారుచేసే మెకానిజం, పార్టీలో మొదటి నుండి పనిచేసిన వారికి అధికారంలో ఉన్నప్పుడు గుర్తింపు అవసరం. 2014లో స్థాపితమైన జనసేన నేటి వరకు పవన్ కళ్యాణ్ ఇమేజ్, నాయకత్వంలో చూపించిన పనితీరుతోనే జనంలోకి చొచ్చుకుపోయింది. వాస్తవానికి పెద్దగా సంస్థాగత నిర్మాణం అప్పుడు జనసేనకు లేదు. అధికారంలో ఉన్నా కొన్నిచోట్ల ముఖ్యంగా రాయలసీమ లాంటి ఏరియాలో ఇంకా పికప్‌కాలేదు. పవన్‌కళ్యాణ్ శ్రమ, మారిన పరిణామాలు, నాయకుడి కష్టంపై జనానికి కలిగిన నమ్మకం, కలిసివచ్చిన అవకాశాలు జనసేనకు గత ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిపెట్టాయి. బలమైన రాజకీయ పార్టీలు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో వచ్చే సానుభూతి అనుకూలతలు, అధికారంలోకి రావడానికి బలంగానే దోహదపడతాయి. ప్రతిపక్షంలో అడుగులు తడబడినా.. అధికారంలోకి వచ్చేటప్పటికి ఆ అడుగులు తడబడితే ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే పార్టీపరంగా జనసేన ఇంకా బలోపేతం కావాల్సిన అవసరం ఉంది. ఓ పార్టీ



గొడుగు కిందో, పొత్తులతోనే పార్టీని నడిపించే వ్యూహం ఎన్నికల సమయంలో కాలం నిర్ణయించే టైం అది. ఒంటరిగా మనం అధికారంలోకి రావాలనే ఆలోచనతోనే పార్టీని సమున్నతంగా తీర్చిదిద్దడానికి జనసేన అధినేత పార్టీ యాక్టివిటీస్‌పై బలంగా ఫోకస్ చేయాల్సిన సందర్భం ఇది. అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనపైనే ఎక్కువ ఫోకస్ చేయాల్సిన అవసరం ఉండటంతో పార్టీ యాక్టివిటీస్‌పై కొంత ఆలస్యం జరిగే అవకాశాలుంటాయి. తెలుగు రాష్ట్రంలో అన్ని రీజనల్ పార్టీల్లో వ్యక్తి చుట్టూ అంటే అధినేత చుట్టే వ్యవస్థ కేంద్రీకృతమై ఉంటుంది. ఈ నేపథ్యం పార్టీ సంస్థాగతాన్ని అలసత్వం చేస్తే సరైన ఫలితాలు రావనేది గతంలో ఆయా పార్టీలు చవిచూసిన అనుభవం.

**తొలితరం నేతలకు గుర్తింపు కావాలి**

మనదేశంలో ప్రాంతీయపార్టీలు మనుగడ సరైన నేతలకు గుర్తింపు ఇవ్వడంతోనే, దీనిలో ప్రధానంగా మొదటి నుండిపార్టీకి అండగా నిలిచిన నేతలకు, కార్యకర్తలకు సరైన అవకాశాలు కల్పించడంతోనే సుదీర్ఘకాలం రాజకీయాల్లో పార్టీలు ముందుకెళుతున్నాయి. ఆదిశగా జనసేన కృషి చేయాలి. వాస్తవానికి మొదటి నుండి జనసేనలో అండగా నిలిచిన నేతలకు ప్రాధాన్యత దక్కడం లేదనే భావన అంతర్గతంగా పార్టీలో వినిపిస్తున్న మాట. కూటమి ప్రభుత్వంగా ఉండటంతో పదవుల పంపకానికి వచ్చేటప్పటికి జనసేనకు నామమాత్రంగా పదవులు దక్కే అవకాశాలున్నాయి. అదే జరుగుతుంది కూడా. కూటమిలో జనసేన సహచర పార్టీలైన టిడిపి, బిజెపితో పోలిస్తే కొంతమేరకు మొదటి నుండి పార్టీలో ఉన్న కొందరు నేతలకు పవన్‌కళ్యాణ్ పదవులు అవకాశాలు ఇవ్వడంతో మెరుగ్గానే ఈ ఏడాది కాలంలో కనిపించారు. ఎమ్మెల్సీలుగా హరిప్రసాద్, నాగబాబు లాంటి వారిని ఎంపికచేయడం, కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు టిటిడి సభ్యులుగా అవకాశాలు దక్కించుకున్న నేతలు, పార్టీకి చేసిన సేవలను

పరిగణలోకి తీసుకొని కళ్యాణ్ సరైన నిర్ణయాలు తీసుకున్నారు. ఇది మంచి పరిణామం. కాని కొందరు నేతలను వారి స్థాయికి తగ్గ, లేదా వారి పనితీరుకు తగ్గ పదవులకు ఎంపికచేయడంలో తడబడినట్లు కనబడుతుంది. ఇటీవల నేను గోదావరి జిల్లాలో బలమైన టిటిడి సీనియర్ ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళినపుడు.. అదే సమయానికి అదే జిల్లాకు చెందిన ఒక సీనియర్ ఎమ్మెల్యే ఆయనకు ఫోన్ చేసారు. ఆ ఎమ్మెల్యే జనసేన వాళ్ళకే పదవులన్నీ పోతున్నాయి.. ఆ పార్టీలో కాపులకే పదవులిస్తే, మన పార్టీలో ఉన్న కాపులకు ఇంకా పదవులు ఏం ఇవ్వగలుగుతాము, మా నియోజకవర్గంలో మీ కాపు లీడర్లకు సమాధానం చెప్పలేక పోతున్నా.. అంటూ గోల చేసారు. ఇది స్వయంగా నా సమక్షంలో ఆ సంభాషణ జరిగింది. అంటే జనసేనకు దక్కాల్సిన కొన్ని పదవులు కూడా వాళ్ల వాటా వాళ్లు తీసుకోకుండా ఇంకా త్యాగాలు చేసుకుంటూ పోతారా అని నేను వెంటనే ఆ ఎమ్మెల్యేని అడిగాను. ఆ సీనియర్ ఎమ్మెల్యే కరెక్ట్ కానీ ఇబ్బందులు బాగా పెరిగిపోతున్నాయి అని అన్నారు. రాష్ట్ర పదవుల్లో పవన్‌కళ్యాణ్ తొలితరం నేతలకు ఎలా గుర్తింపు ఇస్తున్నారో అదే మాదిరిగా జిల్లా పదవులు, నియోజకవర్గ స్థాయిల్లోని నేతలకు ఇదే సూత్రం అమలు జరగాలి. ఒక నేతకే రెండు, మూడు పదవులు కట్టబెట్టే తొందరపాటు పడటం పార్టీలో అసమ్మతిని పెంచుతుంది. నియోజకవర్గాల్లో సమన్వయం లోపం కూడా కనిపిస్తుంది. దానిని సరిదిద్దే దిశగా అధినేత అడుగులు పడితే భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు రావడానికే అవకాశాలుంటాయి.

**జనసేన ఎమ్మెల్యేలు సక్సెస్ అయ్యారా..?**

ఏడాది కాలంలో జనసేన ఎమ్మెల్యేలు ఆశించిన స్థాయిలో సక్సెస్ అయ్యారా..? లేదా..? అనేదే అధినాయకత్వం అంచనా వేయాల్సిన సమయం ఇది. అసలు జనసేన నుండి గెలిచిన 21 మంది ఎమ్మెల్యేల్లో సుమారు 40 శాతంపైగా జనసేన బ్లడ్ కానివారే. పార్టీలో ఎన్నికల చివరిక్షణంలో చేరి వచ్చిన జంప్ జలానీలు ఎనిమిదిమందికి పైగా ఎమ్మెల్యేలుగా అవకాశాలు దక్కించుకున్నారు. ఉద్యోగులుగా పనిచేసిన మరో ఇద్దరు చివరిలో టికెట్లు దక్కించుకుని విజయం సాధించారు. జనసేన మూలసిద్ధాంతాలు, ఆలోచనా విధానం, పార్టీ అధినేత లక్ష్యాలు, సుదీర్ఘమైన రాజకీయ ప్రస్థానంపై వేసుకున్న రూట్ మ్యాప్ వీరికి ఈ ఏడాదికాలంలో ఇంకా అర్థమైనట్లుగా కనిపించటం లేదు. మనుషులు ఇక్కడ, వారి మనసులు పాత పార్టీల వాసనలవైపు, మొదట్లో తాము పనిచేసిన పార్టీలోని కేడర్‌పైనా మమకారం ఉండటంతో అసలు సిసలైన జనసేన కార్యకర్తలపైన అన్యాయం జరుగుతుందనే మాట ఆయా నియోజకవర్గాల్లో వినిపిస్తోంది.

నేను ఇటీవల జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న కొన్ని నియోజకవర్గాల్లో పర్యటించినపుడు కొందరు ఎమ్మెల్యేలకు షాడో ఎమ్మెల్యేలు ఎక్కువయ్యారు.

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కంటే అక్కడ టిడిపి ఇంఛార్జే ఎమ్మెల్యేగా చెలామణి అవుతున్న వాతావరణం కనిపించింది. ఆంధ్రజ్యోతి పత్రికల్లో రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఏడుగురు ఎమ్మెల్యేల్లో (టిడిపి ఇన్చార్జి వారి కుటుంబసభ్యులు) అనే వార్త ప్రముఖంగా వచ్చింది. కొన్ని నియోజకవర్గాలలో ఆయా పార్టీల నుండి జనసేనలోకి వచ్చిన సీనియర్ నేతలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యేందుకు పవన్‌కళ్యాణ్ పాత నేతలను పక్కకు పెట్టి మంచి అవకాశం కల్పించినా పార్టీ కేడర్‌కు, పార్టీకి ఏడాదిలో ఆ ఎమ్మెల్యేల వలన ఎటువంటి మేలు జరగడం లేదనే విమర్శ ఆ ప్రాంతాలలో బలంగా వినిపిస్తుంది. కొణతాల రామకృష్ణ, ఆరణి శ్రీనివాసులు, పులపర్తి రామాంజనేయులు లాంటి సీనియర్లు ఒక్కసారి ఆత్మవలోకనం చేసుకుని పార్టీ ఉన్నతికి ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. కొన్ని నియోజకవర్గాలో ఎమ్మెల్యేల ఫ్యామిలీలు ఎంటర్ కావడం, బంధుప్రీతి పెరగడం కూడా జనసేన ఎమ్మెల్యేల పనితీరుపై ప్రభావం చూపుతుంది. పవన్‌కళ్యాణ్ తర్వాత మంత్రులుగా కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ వారి పనితీరు కూటమిలోని మిగిలిన మంత్రుల కంటే మెరుగ్గానే కనిపిస్తుంది.

ఇటీవల నేను ఒక జిల్లాలో ఒక కార్యక్రమానికి గెస్ట్‌గా వెళ్లడం జరిగింది. ఆ సభలో ఒక కేంద్రమంత్రి, స్థానిక జనసేన ఎమ్మెల్యే కూడా హాజరయ్యారు. ఆ కార్యక్రమానికి అదే జిల్లాకు చెందిన జనసేన నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కాస్త ఆలస్యంగా సమావేశానికి రావడం జరిగింది. వేదికపై ఉన్న పెద్దలు అందరూ ఆ మంత్రిని బాగానే రిసీవ్ చేసుకుంటున్నారు. ఆ సమయంలో స్థానిక జనసేన ఎమ్మెల్యే కర్టెసీగా కూడా తన సహచర పార్టీ ఎమ్మెల్యే మరియు మంత్రి అయిన ఆయన్ని పలకరించకుండా నిర్వాహకులకు ఏదో కారణం చెప్పి వేదిక దిగి వెళ్ళిపోయారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే రాజకీయంగా అనుభవం లేకపోవడం, ఆయాచితంగా టైం కలిసొచ్చిన ఇటువంటి ఎమ్మెల్యేలు సుదీర్ఘకాలం రాజకీయాల్లో రాణించటం గెలవడం చాలా కష్టతరం కావచ్చు. చాలామంది జనసేన ఎమ్మెల్యేలు ఈ ఏడాది కాలంలో పాలనలో, పార్టీలో తమకంటూ ఓ ఇమేజ్‌ను, ఒక మార్క్‌ను సంపాదించుకోలేక పోతున్నారనే మాట వినిపిస్తుంది. అలాగే ఇద్దరు పార్లమెంట్ సభ్యులు మరింత దూకుడుగా పనిచేయాలి. ప్రజలు, పార్టీ కేడర్ ఎక్స్‌పటేషన్‌కు తగ్గట్టుగా పనిచేయకపోతే చాలామంది ఎమ్మెల్యేలు సింగిల్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోతారు. పార్టీ మరొకరికి అవకాశం కల్పించి వారిని ఎమ్మెల్యేలుగా తయారుచేసుకోవడంలో పవన్‌కళ్యాణ్‌కు వచ్చిన అనుభవం దృష్ట్యా పెద్ద టాస్కేమి కాదు. ముగ్గురు నలుగురు ఎమ్మెల్యేల పనితీరును మినహాయిస్తే మిగిలిన జనసేన ఎమ్మెల్యేల పనితీరు చాలా బాగుంది అని మాత్రం చెప్పలేం.

**నియోజకవర్గ ఇంఛార్జ్‌లకు భరోసా**

జనసేన పార్టీ నుండి 2019 ఎన్నికల్లో పోటీచేసి అటుపోట్లు ఎదుర్కొన్న నేతలతో పాటు ప్రస్తుతం ఉన్న నియోజకవర్గ ఇంఛార్జ్‌లకు పవన్ భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 25 పార్లమెంటు స్థానాల్లో 2019లో పోటీచేసిన నేతలు గాని, త్యాగాలు చేసిన నేతలకు పార్టీ అండగా ఉండాలి. గత ఎన్నికల్లో 21 మందిని మినహాయిస్తే మిగిలిన 154 నియోజకవర్గాల ఇంఛార్జులు జంప్‌జలానిల రాకతో త్యాగం చేసిన నేతలకు బలమైన

భరోసా దొరక్కపోవడంతో రాజకీయ భవిష్యత్‌పై వారికి సహజంగానే ఆందోళన మొదలవుతుంది. భవిష్యత్‌లో వచ్చే ఎన్నిల్లో కూడా కూటమితోనే ప్రయాణం అనే వాయిస్ అధినేత వినిపిస్తున్న తరుణంలో వారి లెక్కలు మారుతున్నాయి. నియోజకవర్గాలు పెరిగితే ఎటువంటి భవిష్యత్ కలిపిస్తామనే అంశంతోపాటు నామినేటెడ్ పదవుల అవకాశాల పైనా ఆ నేతలతో పవన్‌కళ్యాణ్ ఇప్పటి నుండే తానే నేరుగా చర్చించడం చేస్తే ఓ భరోసా నేతలకు ఉంటుంది. జీవితకాలం నియోజకవర్గ నాయకుడు పక్క పార్టీ పల్లకి మోయలన్నా సాధ్యమయ్యే పనికాదు. కూటమి జట్టు కారణంగా పార్టీలోని నేతలందరికీ సమన్యాయం చేయాలన్నా. అధినాయకుడికి సాధ్యమయ్యే పనికాదు. ఈ తరహ పరిస్థితుల్లో అధినాయకుడి యొక్క సమన్వయ సామర్థ్యం బయటపడు తుంది. నేతలకు, కేడర్‌కు బలమైన భరోసా కల్పించడంలో పవన్ మరింత గట్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది. మరిన్ని నామినేటెడ్ పదవులు సాధించుకోవాల్సిన అవసరం ఉంది. సింగిల్‌గానైనా పార్టీని నిలబెట్టగలిగే సామర్థ్యం, అధికారంలోకి తీసుకొచ్చే సత్తా ఉన్నపార్టీగా జనసేనను తీర్చిదిద్దడంలో పవన్‌కళ్యాణ్ అడుగులు వేస్తే మరో చరిత్ర సృష్టించిన నాయకుడిగా దేశ రాజకీయ యవనికపై జనసేనాని జెండా రెపరెపలాడు తుంది.

❄❄❄

# అప్పుడు మా నాన్న అరటిపళ్ళు అమ్మిన బండి.. ఇపుడు అక్కడే నా కటౌట్..

## -డైరెక్టర్ మారుతి ఎమోషనల్

**దర్శకుడు మారుతి 'ఎక్స్'లో భావోద్వేగ పోస్ట్..**
**పాన్ ఇండియా స్టార్‌పక్కన తన కటౌట్ చూసి ఆనందం**
**దివంగత తండ్రిని తలచుకుని ఉద్వేగానికి లోనైన మారుతి**

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ మూవీ 'రాజాసాబ్'. డైరెక్టర్ దాసరి మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ హర్రర్ కామెడి సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇందులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తుండడంతో ఈ మూవీ కోసం ప్రపంచ వ్యాప్తంగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఇటీవల రాజాసాబ్ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్.

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో సక్సెస్ అయిన దర్శకులలో మారుతి ఒకరు. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండానే సినీ రంగంలోకి అడుగుపెట్టి కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను తెరకెక్కించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 'ఈరోజుల్లో' సినిమాతో దర్శకుడిగా తెలుగు తెరకు పరిచయమైన ఆయన.. అతి తక్కువ బడ్జెట్‌తో సూపర్‌హిట్స్ తెరకెక్కించి తక్కువ సమయంలోనే సక్సెస్ అయ్యారు. ఇన్నాళ్ళు తెలుగులో చిన్న చిన్న సినిమాలు రూపొందించిన మారుతి.. ఇపుడు ఏకంగా పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్‌తో భారీ బడ్జెట్ మూవీ చేస్తున్నారు అదే 'రాజాసాబ్'. హర్రర్ కామెడీ డ్రామగా రాబోతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఓ రేంజ్ హైప్ నెల కొంది. ఇందులో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, రిద్దికుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.



కొన్ని నెలలుగా షూటింగ్ జరుపుకుం టున్న ఈ మూవీ కోసం ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా విడుదలైన రాజాసాబ్ టీజర్ ఆకట్టుకుంటుంది. ఇందులో ప్రభాస్ న్యూలు క్, డైలాగ్స్ చూసి ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు. చాలా కాలం తర్వాత మళ్లీ వింటేజ్ డార్లింగ్ కనిపిస్తున్నాడంటూ కామెంట్స్ చేస్తున్నారు. రాజాసాబ్ సినిమాపై ఓ రేంజ్ అంచనాలు పెరిగిపోయాయి. ఇదిలా ఉంటే.. టీజర్ విడుదలకు ముందు డైరెక్టర్ మారుతి చేసిన ఎమోషనల్ ట్వీట్ ఇపుడు నెట్టింట తెగ వైరలవుతుంది. దర్శకుడిగా తన ప్రయాణాన్ని మరో సారి గుర్తుచేసుకున్నారు. ఒకప్పుడు మచిలీపట్నం మెయిన్‌రోడ్‌లో తన తండ్రి అరటిపళ్ళు అమ్మిన ప్రాంతంలో ఇపుడు తన కటౌట్ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.



మచిలీపట్నం.. సిరి కాంప్లెక్స్ (గతంలో దానిపేరు కృష్ణ కిషోర్ కాంప్లెక్స్) ఒకప్పుడు అక్కడే మా నాన్న చిన్న దుకాణం పెట్టుకుని అరటిపళ్ళు అమ్మేవారు. సినిమాల్లోకి అడుగుపెట్టాలనే ఆశలతో ఇక్కడ విడుదలైన అందరి హీరోల బ్యానర్లు నేనే రెడీ చేసే వాడిని. ఒక్కసారైనా అక్కడ నా పేరు చూడాలి అని కలలు కన్నవారిలో నేను ఒకడిని. ఇప్పుడు అదే కాంప్లెక్స్ వద్ద నిల్చొని నా ప్రయాణం ఎక్కడ మొదలైందో గుర్తు చేసుకుంటే జీవితం పరిపూర్ణమైందనిపి స్తుంది. పాన్ ఇండియా స్టార్ పక్కన నా కటౌట్ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది. ఇంతకు మించి ఏం కావాలి? ఈరోజు మానాన్న ఉండుంటే ఎంతో గర్వపడేవారు. ఆయనను నేను చాలా మిస్ అవుతున్నాను. నాపై మీరందరు చూపించిన అభిమానానికి థ్యాంకూ అనేది చిన్నమాట. నేను ఏ విధంగా డార్లింగ్‌ను చూపించాలని ఆశపడ్డానో.. ఇపుడు అదే విధంగానే మీ అందరికి చూపించను న్నాను. మీ అందరి ఆశీస్సులు కావాలి అంటూ రాసుకొచ్చారు.

-సోషల్ మీడియా నుండి సేకరణ

# విభిన్నదర్శకుడు కోడి రామకృష్ణ



(జూలై 23న 76వ జయంతి సందర్భంగా)

-చన్నంశెట్టి నగేష్‌కుమార్,
హైదరాబాద్
సెల్: 8466924343

**కో**డి రామకృష్ణ ప్రముఖ చలనచిత్ర దర్శకుడుగా పేరొందిన విషయం అందరికీ విదితమే.

ఆయన జూలై 23, 1949లో ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాలోని పాలకొల్లులో కోడి నరసింహమూర్తి చిట్టెమ్మ దంపతులకు జన్మించారు. పాలకొల్లులోని లలిత కళాంజలి సంస్థ ద్వారా అనేక నాటకాలు వేసారు. ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య సినిమాతో దర్శకునిగా తన కెరీర్ ప్రారంభించి పలు చిత్రాలకు దర్శకత్వం వహించారు. తెలుగు సిని పరిశ్రమలో అగ్రకథానాయకులందరితో ఆయన సినిమాలు చేశారు. తెలుగులోనే కాక తమిళ, హింది, కన్నడ, మలయాళ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన ప్రాథమిక విద్య నుంచి కళాశాలవిద్య వరకు మొత్తం పాలకొల్లులోనే కొనసాగింది. ఆయన కళాశాలలో చదువుతున్న రోజుల్లోనే చిత్రకళ వృత్తిని చేపట్టారు. పగలు చదువుకోవడంతో పాటు అజంత పెయింటింగ్స్ అనే కమర్షియల్ పెయింటింగ్స్ షాపును రాత్రిళ్ళు నిర్వహించేవారు. ఆయన తన గురువు నాగేశ్వరరావుతో ఫోటోలు తీయించుకుని నటునిగా అవకాశం కోసం పలువురు దర్శకులకు పంపేవారు. అయితే ఆ విషయం తెలసిన ఆయన తండ్రి నరసింహమూర్తి "మన వంశంలో డిగ్రి వరకు చదువుకున్న వారే లేరు. నువ్వు డిగ్రి పూర్తిచేస్తే చూడాలనివుంది అని డిగ్రి చదివాక నీకేది ఇష్టమో అది చేయి" అన్నారు. దాంతో అప్పటి నుంచి సినిమా ప్రయత్నాలు మానుకుని డిగ్రి పూర్తిచేశారు.

దాసరి నారాయణరావు తొలిచిత్రం తాత మనవడు చూశాక రామకృష్ణ మనస్సులో దర్శకత్వ శాఖలో పనిచేస్తే ఈయన వద్దే పనిచేయాలన్న దృఢసంకల్పం ఏర్పడింది. ఆ సినిమా అర్ధశతదినోత్సవం పాలకొల్లులోని మారుతీ టాకీస్‌లో జరిగే సందర్భాన్ని పురస్కరించుకుని దాసరితో మాట్లాడి తనకు దర్శకత్వ శాఖలో అవకాశం ఇమ్మని అడిగేందుకు కోడి రామకృష్ణ ప్రణాళిక వేసుకున్నారు. అనుకోని విధంగా ఆ కార్యక్రమంలో చెలరేగిన గొడవల్లో రామకృష్ణ స్నేహితులూ పాల్గొనడంతో, కార్యక్రమం ముగిశాక ఆయన నిర్మాత రాఘవ, దర్శకుడు నారాయణరావులకు వారి తరపున క్షమాపణలు చెప్పారు. అయితే అదే సమయంలో దాసరి వద్ద పనిచేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. ఆయన డిగ్రీ పూర్తిచేసుకుని వస్తే చూద్దామనడంతో కోడి రామకృష్ణ డిగ్రీ పూర్తిచేసుకుని ఆ విషయాన్ని దాసరికి ఉత్తరం రాశారు. వెంటనే బయలుదేరమంటూ దాసరి నుంచి టెలిగ్రాం రావడంతో, ఛార్జీల కోసం 'పల్లెపడుచు నాటకాన్ని' మిత్రులతో ప్రదర్శించి ఆ డబ్బుతో మద్రాసు బయలుదేరారు. దాసరి నారాయణరావు ఒకేసారి రెండు, మూడు సినిమాలకు దర్శకత్వం వహిస్తూండేవారు. ఆ క్రమంలో ఎవరికి వారే యమునా తీరే, స్వర్గం నరకం, మనసుషుల్లో దేవుడు అన్న మూడు సినిమాలకు కోడి రామకృష్ణను ఒకేసారి అసిస్టెంట్‌గా తీసుకున్నారు. అలా దాసరి నటించిన పలు చిత్రాలకు దర్శకత్వ శాఖలో పనిచేస్తున్న కోడి రామకృష్ణ, ఎలాగైనా దాసరిని దర్శకుణ్ణి చేసిన రాఘవ బ్యానర్లోనే తొలిగా దర్శకుడు కావాలని ఆశించారు. అందుకు అనుగుణంగా దాసరి, రాఘవ కాంబినేషల్లో నిర్మించిన తూర్పు పడమర సినిమాలో పట్టుబట్టి దర్శకత్వ శాఖలో పనిచేసే అవకాశం దక్కించుకున్నారు. ఆ తర్వాత కోడి రామకృష్ణకు దర్శకునిగా అవకాశం వచ్చి దర్శకత్వశాఖలో పనిచేయడం మానుకున్నారు.



కోడి రామకృష్ణ దర్శకుడిగ తొలిచిత్రం 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య (1982)'తో మొదలైంది. దర్శకుడిగా దాసరి నారాయణరావుని పరిశ్రమకు పరిచయం చేసిన నిర్మాత కె. రాఘవ ఆయన శిష్యుడైన కోడి రామకృష్ణకు కూడ అవకాశం ఇచ్చారు. మొదట ఆయన తరంగణి సినిమానే తొలిచిత్రంగా తీద్దామనుకున్నా.. అది వీలుపడక ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్యతో దర్శకుడయ్యారు. వందకుపైగా సినిమాలకు దర్శకత్వం వహించిన దర్శకునిగ ఆయన అరుదైన రికార్డు సాధించారు. ప్రపంచ చలనచిత్ర చరిత్రలో అలా వంద సినిమాలు తీసిన దర్శకులు కోడి రామకృష్ణ కాక దాసరి నారాయణరావు, కె. రాఘవేంద్రరావు, కె.ఎస్.ఆర్. దాస్లు మాత్రమే.

చిరంజీవితో ఇంట్లోరామయ్య వీధిలో కృష్ణయ్య తర్వాత ఆలయశిఖరం (అమితాబ్ నటించిన ఖుద్దార్ చిత్రం ఆధారంగా), సింహపురిసింహం (చిరంజీవి ద్విపాత్రాభినయం), గూఢచారి నెం.1, రిక్షావోడు, అంజి చిత్రాలు నిర్మించారు. భార్గవ్ ఆర్ట్స్ చిత్రాలు ఎక్కువ భాగం కోడి రామకృష్ణ దర్శకత్వం వహించినవే. గొల్లపూడి మారుతీరావు, గణేష్ పాత్రో మాటలతో కోస్తాంధ్రా నేపథ్యంలో కొంతకాలం చిత్రాలు తీశారు. తర్వాత అమ్మోరు (సినిమా) సినిమా నుండి గ్రాఫిక్స్ వినియోగిస్తూ కొన్ని చిత్రాలు తీశారు. 'రాక్ స్టార్ దేవిప్రసాద్' సంగీత దర్శకుడుగా తొలిచిత్రమైన దేవి, దేవిపుత్రుడు, దేవుళ్ళు, అంజి అలాగే రాజకీయ నేపథ్యంలో కొన్ని చిత్రాలు తీసారు. ఆయన దర్శకత్వంలో చివరిగా వచ్చిన అరుంధతి చిత్రం పెద్ద విజయం సాధించింది. ఒక జాతీయ అవార్డుతో పాటు నాలుగు నంది అవార్డులు వచ్చాయి.

కోడి రామకృష్ణ మొట్టమొదట దర్శకునిగా కాక సిని నటునిగానే చేద్దామని ప్రయత్నించారు. తొలి నుంచి నటనపై ఉన్న ఆసక్తిని వదులుకోలేదు. దర్శకత్వ శాఖలో పనిచేయడానికి ముందే డిగ్రీ విద్యార్థిగా ఉండగానే రాధమ్మ పెళ్లి అన్న సినిమాలో దాసరి నారాయణరావు ఆయనకు కథానాయికకు అసిస్టెంటుగా ఓ పాత్ర ఇచ్చారు. ఆ పాత్ర ప్యాచ్ వర్క్ ఎవరో డూప్‌తో జరుగుతుండగ అప్పుడే కోడి రామకృష్ణ మద్రాసు రావడంతో ఆయనకే మేకప్ వేసి నటింపజేసారు. దాసరి వద్ద దర్శకత్వ శాఖలో పనిచేస్తూనే ఆయా సినిమాల్లో చిన్నా పెద్దపాత్రలలో నటిస్తూండేవారు. స్వర్గం నరకం

సినిమాలో అక్కినేని నాగేశ్వరరావు అభిమాన సంఘం నాయకునిగ ప్రారంభించి ఎవరికి వారే యమున తీరే వంటి చిత్రాల్లోనూ నటించారు. ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత కె. రాఘవ గారు నిర్మాతగా రాజశ్రీ దర్శకత్వంలో తీస్తున్న చదువు సంస్కారం సినిమాలో ఓ విద్యార్థి నాయకుడి పాత్ర ఉంటే అందుకు కోడి రామకృష్ణ గార్ని విద్యార్థి నాయకునిగా పాలకొల్లులో చూసిన కె.రాఘవగారు ఆయనతోనే నటింపజేశారు. అలా మద్రాసు వచ్చిన తొలిరోజే మేకప్ వేసుకని నటించిన తొలి నటుడు కోడి రామకృష్ణ. దర్శకునిగా గుర్తింపు పొందినా.. నటునిగా కూడా ప్రయత్నించారు. తొలిసారిగా 'మా ఇంటికి రండి' అనే చిత్రంలో కథానాయకునిగా నటించారు. సుహాసిన కథానాయిక అయితే ఆ చిత్రం విజయవంతం కాలేదు. తర్వాత కొద్ది సినిమాలలో సపోర్టింగ్ పాత్రలు ధరించారు. దాసరి నారాయణరావు గారి శిష్యులలో అగ్రగణ్యుడు 30 సంవత్సరాల కెరీర్‌లో, తెలుగుతో పాటు తమిళం, హింది, కన్నడ, మలయాళం చిత్రాలకు దర్శకత్వం వహించారు. సినిరంగంలోకి ప్రవేశించిన మూడు సంవత్సరాలకి ఆయన 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య'తో పూర్తిస్థాయిలో డైరెక్టర్ అయ్యారు. చిరంజీవి, మాధవి కథానాయక నాయకిలుగా పూర్ణిమ, గొల్లపూడి మారుతీరావు, సంగీత, నర్రా వెంకటేశ్వరరావు, పి.ఎల్. నారాయణ తదితరులు ఈ చిత్రంలో నటించారు. ఈ చిత్రం హైదరాబాద్ 'దేవి థియేటర్'లో 514 రోజులు (మార్నింగ్ షోలతో కలిపి) ప్రదర్శింపబడింది. అప్పట్లో సాంఘిక చిత్రంగ ఇది ఇండస్ట్రీ రికార్డు. అసలు ఈ చిత్రం విడుదల ఆపేయాలని సినీ పరిశ్రమలో అప్పటి ఆధిపత్య వర్గం ప్రయత్నించగా దాసరి నారాయణరావు గారి నేతృత్వంలో పరిశ్రమ మిగతావర్గ కళామతల్లి ముద్దుబిడ్డలు మొత్తమేకమై విడుదల చేయించారు. ఈ చిత్రం దర్శకుడిగా కోడి రామకృష్ణకు నటుడుగా గొల్లపూడి మారుతీరావుకిది మొదటి చిత్రం. ఇంట్లోరామయ్య వీధిలో కృష్ణయ్య కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం కోడి రామకృష్ణ.మాటలు గొల్లపూడి మారుతీరావు. నిర్మాత కె. రాఘవ, సంగీతం జె.వి. రాఘవులు. నిర్మాణ సంస్థ ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్. 1982 ఏప్రిల్ 22న విడుదలైన ఈ చిత్రం బాక్సీఫీసు వద్ద ఘనవిజయం సాధించింది. దీనినే తమిళంలో శివకుమార్, రాధిక, సుహాసినీలతో వీటుల రామన్ వెలియిల కృష్ణన్ పేరుతోనూ, కన్నడంలో అంబరీష్, శ్రీప్రియ, చంద్రు మొదలైనవారితో మనెలి రామణ్ణ బీధిలి కామణ్ణ (1983), హిందిలో గోవిందా, నీలమ్, అనుపమఖేర్, రీటాబాదురి తదితర తారాగణంతో ఘర్ మే రాం గలీ మేశ్యామ్ పేరుతో పునర్నిర్మాణం చేశారు. అరుంధతి, గూఢచారి నంబర్ 1, మురళీకృష్ణుడు వంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన సినిమాలు సాధారణంగా సామాజిక సందేశాన్ని కలిగి ఉంటాయి మరియు గ్రామీణ నేపథ్యంలో ఉంటాయి. తెలుగుతో పాటు తమిళ, హింది, కన్నడ, మలయాళ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఈతరం యందలి ఎందరో దర్శకులకు ఆయన ఆదర్శప్రాయుడుగా చెప్పుకోవచ్చు. ❊❊❊

# 'రావుసాహెబ్' వరదా శ్రీరాములునాయుడు

**(జూలై 14న 65వ వర్ధంతి సందర్భంగా)**

**వ**రదా శ్రీరాములు నాయుడుగారు ప్రకాశం జిల్లా, ఒంగోలులో వరదా వీరాస్వామి నాయుడు దంపతులకు 1888వ సంవత్సరంలో



జన్మించారు. వీరి ప్రాథమిక విద్యాభ్యాసం ఒంగోలులో పూర్తిచేసి, ఒంగోలు ఎ.బి.యమ్. కాలేజీలో పి.యు.సి. ఉత్తీర్ణులై ఎ.ఇ.యల్.యమ్ ఉన్నత పాఠశా లలో కొద్ది రోజులు ఉపాధ్యాయులుగా, తరువాత ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రే ట్‌గా ఒంగోలులో పనిచేసారు. వ్యాపారం మీద ఉన్న మక్కువతో ఉద్యోగమునకు రాజీనామా చేసి వ్యాపారరంగంలోకి దిగారు. వ్యాపా రంలో అంచెలంచెలుగా ఎదిగి 1910 సం॥రంలో ఎమ్.ఎస్.ఎమ్. రైల్వేస్‌లో కాంట్రాక్టర్‌గా మారారు.

రైల్వే కాంట్రాక్టర్‌గా పనిచేసే సమయంలో గుంటూరు, ఒంగోలు జిల్లాలలో ఈయనకున్న వందలకొలది ఎకరాల భూములు, ఎస్టేట్‌లు ప్రజలకోసం వినియోగించారు. బ్రిటిష్ వారు ఒంగోలు, తెనాలి మార్గ మధ్యంలో వేలాది ఎకరాల భూములకు హక్కు ఇస్తామని అనగా.. ఆయాచితంగా వచ్చే భూమి అవసరం లేదని నిరుపేదలకు ఉపయోగపడేలాగా వ్యవసాయోగ్యంగా తయారుచేయాలని సూచించారీయన, ఈయన పూర్వీకులు ఇచ్చిన భూములను ఖర్చుచేస్తూ ప్రజలకు సేవలందించారు. ఈయన ఉదారత సేవాతత్పరతను గుర్తించి 1928వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం 'రావుసాహెబ్' బిరుదును ప్రదానం చేసి సత్కరించారు.

1922వ సంవత్సరం నుండి జస్టిస్ పార్టీకి మద్దతుదారునిగా రాజకీయ ఆరంగ్రేటం చేసారు. రెండవ ప్రపంచయుద్ధ సమయంలో వార్ కమిటీ సభ్యునిగా పనిచేసారు. ల్యాండ్ మార్టిగేజ్ సొసైటీ అధ్యక్షునిగా, ఒంగోలు తాలూకా బోర్డు మెంబరుగా పనిచేసి రాజకీయ ప్రావీణ్యత సంపాదించారు. 1918 సంవత్సరం నుండి 1936 సంవత్సరం వరకు ఒంగోలు మున్సిపాల్టీకి 4 సార్లు ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. 1922వ సంవత్సరంలో మున్సిపాల్టీ పరిపాలనగా భవనానికి కావలసిన స్థలాన్ని సమకూర్చారు. నిజాయితీతో, నీతి నియమాలతో నిస్వార్థంగా పరిపాలన అందించడమే కాకుండా సొంత నిధులతో ఒంగోలు పట్టణాన్ని అభివృద్ధి చేసారు. ఒంగోలులో ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకొంటూ అడిగినవారికి లేదనకుండా సాయం చేసేవారు. నిరుపేదలకు పెళ్ళిళ్ళు చేయించారు. ప్రజలకు సేవ చేయటమే పరమావధిగా నాటి తరం నాయకులకు స్ఫూర్తినిచ్చారు. నీతి నియమాలకు కట్టుబడినందునే శ్రీరాములు నాయుడు చరిత్రలో చిరస్థాయిగా మిగిలారు. వీరు ది. 14-7-1960వ తేదీన పరమపదించారు.

**-కోపా, భీమవరం, సెల్: 9397111150**

# నవరసనటనాసార్వభౌమ
# కైకాల సత్యనారాయణ



-యిజ్జాడ రాంప్రసాద్, బి.కాం,
పిజి డిప్లొమో ఇన్ మాస్ కమ్యూనికేషన్
& జర్నలిజం (ఉస్మానియా),
భద్రాచలం సెల్: 9440779708

**(జూలై 25న 90వ జయంతి సందర్భంగా)**

నవరసనటనాసార్వభౌముడు అనే బిరుదుకి నూరుశాతం సరిపోయే నటుడు సత్యనారాయణగారు. వెండితెరపై నిండైన విగ్రహం, గంభీరమైన గొంతు, చక్కటి మాడ్యులేషన్, గొప్ప హావభావాలు, తీరైన నటనతో తెలుగు ప్రేక్షకులను తన జీవితకాలం రంజింపచేసిన మహానటుడు సత్యనారాయణగారు.

కైకాల వారు ది. 25-7-1935న కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, కౌతరం అనే గ్రామంలో పుట్టారు. తండ్రిపేరు లక్ష్మీనారాయణగారు. సోదరుడి పేరు నాగేశ్వరరావుగారు (సినీ నిర్మాత).

గుడివాడలో ప్రాథమిక విద్య, విజయవాడలో హైస్కూలు విద్య పూర్తి చేసి, మరలా గుడివాడ కాలేజీలో డిగ్రీ చదివారు. ది. 10-4-1960వ తేదీన నాగేశ్వరమ్మ గారితో వీరికి వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు లక్ష్మీనారాయణ, రామారావు, కుమార్తె రమాదేవి.

చదువుకునే వయసులోనే నాటక రంగంపై ఆసక్తితో ఎన్నో నాటకాలలో నటించారు. వీరి నటన చూసి ఒక మిత్రుడు సినీ పరిశ్రమకు రమ్మనగా.. చదువుపై శ్రద్ధతో డిగ్రీ పూర్తిచేసి వస్తానని చెప్పి, అనంతరం మద్రాసు వెళ్లారు. కానీ చిత్ర పరిశ్రమలో అవకాశాలు రావడం అంత సులభం కాదని త్వరలోనే తెలిసొచ్చింది. అయినా పట్టుదలతో సినిమా ఆఫీసులు, స్టూడియోలు చుట్టూ తిరుగుతూ తన ప్రయత్నాలు కొనసాగించారు. తినడానికి తిండిలేక.. ఉండటానికి కనీసం ఒక గది లేక చాలా ఇబ్బందులు పడ్డారు. అయినా నిరుత్సాహంతో నీరు కారిపోకుండా.. తనకు తాను ధైర్యం చెప్పుకుంటూ పట్టువదలని విక్రమార్కుడిలా తన ప్రయత్నం తాను చేసుకుంటూ పోయారు.

**చావో... రేవో!**

ఒకరోజు ఫ్రెండ్స్‌తో హోటల్‌లో కాఫీ తాగుతుండగా చివరిలో కప్పులో సాలెపురుగు కనిపించింది. అది గమనించిన ఫ్రెండ్స్ సాలెపురుగు విషం, అది పడిన కాఫీ తాగితే మరణం తప్పదు అంటూ భయపెట్టారు. అప్పటికే చాలాభాగం తాగేయటంతో 'చస్తే చస్తా. ప్రొద్దున లేస్తే బ్రతికినట్టు' అంటూ తేలికగా తీసుకొని రూంకి వెళ్ళి పడుకొని ప్రొద్దున యధావిధిగా లేచాడు. ఆనందం, ఆశ్చర్యంతో ఫ్రెండ్స్ అందరూ అభినందనలతో ముంచెత్తారు. అంతటి ధైర్యశాలి!



**చిత్రసీమతో అనుబంధం..**

ఎన్నో ప్రయత్నాల తర్వాత.. చివరికి నిర్మాత డి.ఎల్. నారాయణగారి ద్వారా 1959లో సిపాయికూతురు అనే సినిమాలో సెలెక్ట్ అయ్యారు. అది మొదలు చిత్రసీమలో ఇక వెనుతిరిగి చూడలేదు. కొన్ని చిత్రాలలో హీరోగా కూడా నటించారు. ఎక్కువ విలన్ పాత్రలు పోషించారు. ఎన్టీ రామారావుకు దగ్గర పోలికలు ఉండటం వల్ల కొన్ని సినిమాల్లో ఆయనకు 'డూప్'గా నటించారు. అప్పట్లో ప్రేక్షకులు ముద్దుగా 'ఎన్టీవోడు...సత్తిగాడు' అని పిలుచుకునేవారు! వీరి కాంబినేషన్లో అనేక చిత్రాలు వచ్చాయి. అక్కినేని నాగేశ్వరరావు, కాంతారావు, కృష్ణ, శోభన్ బాబు, కృష్ణంరాజు, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ తదితర హీరోలతో కూడా విలన్‌గా, కేరక్టర్ ఆర్టిస్టుగా, కామెడి ఆర్టిస్టుగా, త్రాగుబోతుగా అనేక చిత్రాల్లో నటించారు. చాలా వరకు విజయవంతమయ్యాయి. వాటితో ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకొన్నారు. పాత్ర ఏదైనా దానిలో 'పరకాయ ప్రవేశం' చేసి పూర్తి న్యాయం చేసేవారు.



**నవరస నటనా సార్వభౌమ!**

హీరోగా ఉదాత్తమైన నటనతో ప్రాణం పోసేవారు, విలన్‌గా ఎదుటి నటుడితో ఢీ అంటే ఢీ అనే స్థాయిలో తలపడేవారు. కర్రసాములు, కత్తిసాములు, గధాయుద్ధాలు, గుర్రపుస్వారీలు, కుస్తీలు నాటి పౌరాణిక, జానపద చిత్రాలకు అవసరమైన కష్టతరమైన విద్యలన్నీ పట్టుదలతో నేర్చుకొని నటించేవారు. పాత్రకు అనుగుణంగా, దర్శకుని సూచనలతో తనను తాను మలచుకొని తగు మోతాదులో పాత్రకు జీవం పోసేవారు. ఉచ్ఛారణ, భాష, ఇంపైన డైలాగ్ మాడ్యులేషన్, హావభావాలు సత్యనారాయణగారి ప్రత్యేక శైలి! అమాయకుడిగా, కరుడుగట్టిన విలన్‌గా, వృద్ధుడిగా, పెద్దమనిషిగా, కమెడియన్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా, భీముడిగా, దుర్యోధనుడిగా, యముడిగా, రాక్షసుడిగా విభిన్న పాత్రలలో వైవిధ్యమైన గెటప్‌లలో ప్రేక్షకులను రంజింప చేసిన ఏకైక కళాకారుడు. నవరసాలను సమానంగా తన నటనలో పండించి చిత్ర స్థాయిని పెంచినా గొప్ప నటుడు! భావోద్వేగాలను తన ముఖకవళికలలో ప్రతిబింబించి శెషబాస్ అనిపించుకున్న నవరస సార్వభౌముడు!

సత్యనారాయణ గారు సుమారు 777 సినిమాలలో నటించి విలక్షణ నటుడగా పేరు సంపాదించటవే కాక, వీరి సోదరుడు కైకాల నాగేశ్వరరావు నిర్మాతగా కొన్ని చిత్రాలను కూడా నిర్మించారు.

**లోక్‌సభ సభ్యుడు :**

సత్యనారాయణగారు 1996లో రాజకీయాలలో ప్రవేశించి, మొదటి సారి మచిలీపట్నం లోక్‌సభ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీచేసి గెలుపొందారు. అనంతరం రాజకీయాలకు దూరంగా జరిగారు

వీరి చిత్ర నిర్మాణ సంస్థ పేరు "రమా ఫిల్మ్ ప్రొడక్షన్స్". అప్పట్లో చాలాకాలంపాటు సత్యనారాయణగారు నటించని తెలుగు సినిమా లేని పరిస్థితి. అది విలన్, కామెడి, క్యారెక్టర్ ఆర్టిస్టు.. ఏదో ఒకటి. హీరోగా సెలెక్ట్ అయినా కాకపోయినా.. విలన్/క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సత్యనారాయణగారిని మాత్రం ఫైనల్ చేసేసుకొనేవారు.

**అవార్డులు - రివార్డులు!**

కైకాలవారు నటించిన 777 చిత్రాలలో.. 51 పౌరాణికాలు, 28 జానపదాలు, 9 చారిత్రకాలు. 200 పైగా చిత్రాలు శతదినోత్సవాలు జరుపుకోగా, 59 అర్ధ శతదినోత్సవాలు, 10 చిత్రాలు సంవత్సరకాలం ప్రదర్శించబడ్డాయి. నటశేఖర, కళాప్రపూర్ణ వంటి బిరుదులు, ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్ట్, ఎఎన్నార్ ఓవర్సీస్ సంస్థ, ఫిల్మ్‌ఫేర్ మరియు ప్రతిష్ఠాత్మక 'నంది' అవార్డులు పొందారు. వివాద రహితుడిగా లౌక్యంతో మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించారు. శాంతి కాముకుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రతి తెలుగు ఇంటిలో ఒక కుటుంబ సభ్యుడిగా ఆదరణ పొందారు.

23 డిసెంబర్ 2022వ తేదీన శ్వాస సంబంధిత వ్యాధితో హైదరాబాద్‌లో కన్నుమూసారు. యావత్ చలనచిత్ర పరిశ్రమ, ప్రేక్షకలోకం దిగ్భ్రాంతికి గురైంది. సినీ వినీలాకాశంలో ఒక తార నేల రాలింది. కైకాల సుదీర్ఘ ప్రస్థానం ముగిసింది. ***

# కాపులకు బిసి రిజర్వేషన్ కోసం ఉద్యమిస్తాం

కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు 10 శాతం ప్రత్యేక బిసి రిజర్వేషన్ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జెఏసి అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. కాపులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యాచరణ కోసం ఇటీవల విజయవాడ యందు గాంధీనగర్‌లో సీనియర్ నాయకులు, పలు సంఘాల నాయకులు, రాధా రంగా మిత్రమండలి ముఖ్య నాయకులు, ఉద్యమ జెఏసి నాయకుల సమావేశం జరిగింది. రాష్ట్ర కాపు జెఏసి నేత చందు జనార్ధన్ అధ్యక్షతన జరిగిన జెఏసి సమావేశంలో చేసిన తీర్మానాలు... 1) కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాకు ప్రత్యేక బిసి రిజర్వేషన్ కల్పించాలని 2) రాష్ట్రంలో కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలని, 3) కృష్ణా జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారి నామకరణం చెయ్యాలని 4) కాపు కార్పొరేషన్ ద్వారా ప్రతి సంవత్సరం 3000 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేయాలి 5) హామీ మేరకు రెండు ఎకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తి చెయ్యాలి. 6) కూటమి ప్రభుత్వం కాపులకు దామాషా ప్రకారం రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత నివ్వాలి. 7) కాపు ఉద్యోగస్తులకు పోలీస్, రెవిన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో సైతం లోకల్ స్థానాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని, ఉద్యోగుల అణచివేతపై సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. 8) రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణ నుండి ఏపిలో కలిసిన 7 ముంపు మండలాల మున్నూరు కాపు కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సమావేశం తీర్మానం చేసింది.






బిసి రిజర్వేషన్ అంశంపై న్యాయపరమైన అంశాలను సమీక్షించడం కోసం సీనియర్ న్యాయవాదులతో ఒక సబ్ కమిటిని వేసి వారి ఆలోచనతో జెఏసి కార్యాచరణ చేపట్టాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో ఉద్యమ జెఏసి నాయకులు ముత్యాల రామదాసు, ఆకుల శ్రీనివాస్, నీలిబండ్ల రాజు, కోటా శ్రీనివాస్, ఓతుకోలు మార్కండేయులు, రాధారంగా మిత్రమండలి సుంకర సాంబశివరావు, ఎమ్. నాగేశ్వరరావు, గంటా సాయి వరప్రసాద్, కాపునాడు నాయకులు గాళ్ళ సుబ్రహ్మణ్యం, రాయలసేన పోరుమామిళ్ళ ఈశ్వర్, రొక్కం శివశంకర్ రాయల్, బండ్రెడ్డి రవి, అంజిబాబు, కంది నాయుడు, చలమలశెట్టి కోటేశ్వరరావు, కె. ధర్మారావు, బశెట్టి ప్రసాద్, సంకటి లక్ష్మణరావు, లంక రాంబాబు, రమేష్, ఆర్జా పాండురంగారావు, పంచకర్ల రాంబాబు మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

-మా ప్రతినిధి, విజయవాడ

# వెలిశెట్టి శ్రీహరిరాయల్ ఇకలేరు

నెల్లూరు పట్టణంయందు చాలాకాలంగా కాపు సంబంధిత కార్యక్రమాల నిర్వహణలో ముందుండి నడిపించే ఉద్యమనేత వెలిశెట్టి శ్రీహరిరాయలు జూలై 2న అనారోగ్యంతో పరమపదించారు. కాపు రిజర్వేషన్ పోరాట ఉద్యమాల్లో ఈయన క్రియాశీలకపాత్ర పోషించిన విషయం అందరికీ విదితమే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈయన గురించి తెలియనవారుండరు. ఈయన మరణవార్త తెలిసిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ప్రముఖులు ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. జూలై 16న ఆయన పెద్దకర్మ నెల్లూరు పట్టణంయందు వెంకయ్యస్వామిగుడి దగ్గర జరుగుతాయని ఆయన కుమారుడు చందువర్ధన్ రాయల్ కాపుమిత్ర ప్రతినిధికి తెలియజేసారు.



# కాపు రిజర్వేషన్ సాధించడమే లక్ష్యంగా విజయవాడలో కె.ఆర్.పి.ఎస్. కన్వీనర్ల సమావేశం

విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఇటీవల జరిగిన కాపు రిజర్వేషన్ పోరాట సమితి (కె.ఆర్.పి.ఎస్) సమావేశంలో.. స్వాతంత్ర్యం రాకముందు నుండి ఉన్న కాపు రిజర్వేషన్లును అప్పటి ప్రభుత్వాలు అన్యాయంగా ఎటువంటి కారణాలు లేకుండా తొలగించారు. దళిత ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రిజర్వేషన్లను పునరుద్దరించరు. మరలా రెడ్డిగారు వచ్చి రిజర్వేషన్ తొలగించారు, ఉద్యమం చేస్తే 1994లో జీవో నెంబర్ 30 ఇచ్చి రిజర్వేషన్లు అమలు చేయమన్నారు. తర్వాత ప్రభుత్వం మారిన తర్వాత ఆ జి.ఓ.ను మరుగన పెట్టారు. రిజర్వేషన్ అమలు చేయలేదు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అన్నీ కూడా రిజర్వేషన్లు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ మభ్యపెడుతూ వస్తున్నారు. ప్రతీ ఎలక్షన్ ముందు కాపులను బిసిల్లో చేరుస్తామని వాగ్దానం చేసి నెరవేర్చడంలేదు.. కావున ఇప్పటికైనా మహారాష్ట్రలో మరాఠీలకు ఇస్తున్న మాదిరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులకు కూడా కూటమి ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయాలని, కాపు రిజర్వేషన్ సాధించుట కొరకు కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణ తయారు చేస్తుందని తెలిపారు వక్తలు.

ఈ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల కాపు సామాజిక వర్గానికి చెందిన పిల్లలు చాలా నష్టపోవాల్సి వస్తుంది కావున అన్యాయంగా తీసివేసిన రిజర్వేషన్లను పునరుద్దరించాలని సమావేశానికి హాజరైన కాపు రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్లు అందరూ ముక్తకంఠంతో నినదించారు.

**కె.ఆర్.పి.ఎస్. డిమాండ్స్**

అటు బిసిలకు గాని, ఇటు ఇ.డబ్ల్యూ.ఎస్ ఇతర ఓసిలకు గాని ఏవిధమైన నష్టం లేకుండా కాపు తెలగ బలిజ ఒంటరి కులాల వారికి జనాభా ప్రాతిపదికగా మహారాష్ట్రలోని మరాఠాలకు ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేస్తున్న మాదిరిగా ఏపిలో కూడా 12% ప్రత్యేక రిజర్వేషన్‌లు కల్పించాలి. ఈ ఏకైక డిమాండ్ సాధనే లక్ష్యంగా కాపు రిజర్వేషన్ పోరాట సమితి కె.ఆర్.పి.ఎస్. విజయవాడ ప్రెస్‌క్లబ్ నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిని నిర్వాహకులు కాపుమిత్ర ప్రతినిధికి తెలియజేసారు.

**తీర్మానాలు :** 1) కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల వారికి జనాభా ప్రాతిపాధికగా 12% ప్రత్యేక రిజర్వేషన్ సత్వరమే కల్పించాలి. 2) బిసిలకు స్థానిక సంస్థలు నామినేటెడ్ పోస్టులతోపాటు, విద్యా ఉద్యోగాల్లో కూడా 34% రిజర్వేషన్ కల్పించాలి.

3) ఇ.డబ్ల్యూ.ఎస్‌లోని ఇతర ఓసిలకు అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ, ఆర్యవైశ్య, రెడ్డి, కమ్మ తదితరులలోని పేదలకు ఇ.డబ్ల్యూ. ఎస్.



రిజర్వేషన్ కొనసాగించాలి. 4) జూలై 4వ తేదిని అమరజీవి వంగవీటి మోహనరంగా గారి జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గల రంగాగారి విగ్రహాలు వద్ద వారికి ఘనమైన నివాళి అర్పించి కాపు రిజర్వేషన్ల వినతి పత్రాన్ని రంగాగారి విగ్రహాలకు సమర్పించాలి. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా వినతిపత్రాలను మెయిల్‌ద్వారాను, రిజిస్టర్ పోస్ట్ ద్వారాను సమర్పించాలి. 5) కాపులు యొక్క న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించే నిమిత్తం వారికి 6 నెలలు వ్యవధినిచ్చి ప్రభుత్వం వారు స్పందించని యెడల డిసెంబర్ 26వ తేదిని అమరజీవి రంగాగారు వర్ధంతి సందర్భంగా ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు నివ్వాలని తీర్మానించడం అయినది.

"ఎవరెంతో వారికంత", "మేమంతో మాకంత" అనే సూత్రాలను అనుసరించి జనాభా ప్రాతిపదికగా అందరికి సమానవకాశాలు కల్పించాలి. సమధర్మాన్ని, సమన్యాయాన్ని పాలకపక్షాలు విధిగా పాటించాలి. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలలో సామాజిక న్యాయం వాస్తవరూపంలో ప్రాక్టికల్‌గా జరగాలి. సామాజిక న్యాయం అనేది నేతిబీరకాయలో నెయ్యికారాదు, సమాజంలో అందరూ బాగుండాలి అందులో కాపులు కూడా ఉండాలన్నదే తమవైఖరిగా నిర్వాహకులు స్పష్టం చేసారు.

ఈ సమావేశానికి కె.ఆర్.పి.ఎస్. రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ప్రొగ్రామ్ కన్వీనర్ చనమల్ల ప్రసాద్‌రావు, మెర్ల నాగ సత్యనారాయణ, కాకిలేటి హరినాథ్, రాష్ట్ర కాపు జెఏసి ఛైర్మన్ అమ్మా శ్రీనివాస్‌నాయుడు, కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం, కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు అర్జా రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల తిరుమలరావు, రాయలసేన అధ్యక్షులు కోరుమామిళ్ళ ఈశ్వర్, కాపు సంక్షేమ భరోసా కేంద్రాల కన్వీనర్ కర్రి వెంకటరమణ,



ప్రకాశం జిల్లా కాపునేత దుత్తా బాలేశ్వరయ్య, గంగాధర్ సుబ్బారావు, జయలక్ష్మి, చంద్రమ్మ మరియు తెలంగాణా రాష్ట్రం నుంచి మున్నూరు కాపుసంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్యపటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కె.ఆర్.పి.ఎస్. పక్షాన బహిరంగ ప్రశ్నావళి కరపత్రాన్ని విడుదల చేశారు.

**-కాపుమిత్ర ప్రతినిధి, విజయవాడ.**


హోటల్ సోమిశెట్టి ల్యాండ్‌మార్క్
ROTARY INTERNATIONAL
సేవకు పర్యాయపదం.. శ్రమకు నిర్వచనం...
సోమిశెట్టి వారంటేనే సమాజాభ్యుదయం! అందరికీ ఆత్మబంధువు
శ్రీ సోమిశెట్టి ఆంజనేయులు గారు
రోటరీక్లబ్ అధ్యక్షులుగా (2025-26)
పదవీ బాధ్యతలు స్వీకరించిన
శుభసందర్భముగా...
శుభాకాంక్షలు
అభినందనలతో...
రోటరీ క్లబ్
RI Dist 3020
రాజోలు
CLUB 23705
UNITE FOR GOOD
2025 - 2026
హోటల్ సోమిశెట్టి ల్యాండ్‌మార్క్
ఎ గ్రీన్ వ్యూ హోటల్
సినిమా రోడ్, తాటిపాక - రాజోలు, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్
మరిన్ని వివరాలకు సంప్రదించండి :
8332979991
8332979911


Happy Birthday
కీ॥శే॥ సలాది స్వామినాయుడుగారు
కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపకులు
JULY
15
శ్రీ సలాది రామకృష్ణ గారికి
(S/o. సలాది స్వామినాయుడు గారు)
జన్మదిన శుభాకాంక్షలు
కొత్తపేట, కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్

# TRUE SUCESSES IS NOT ONLY MEASURED BY WHAT YOU ACHIEVE, BUT BY WHAT YOU ENABLE..

-Dr. Chalamalasetti Anil

**..Honourable Chancellor, His Excellency Shri Syed Abdul Nazeer Ji, Hon'ble Governor of Andhra Pradesh and Chancellor of Krishna University; Shri Nara Lokesh garu Minister of state Human Resource, IT and Electronics & Communication, Respected Vice-Chancellor; Esteemed Members of the Senate and Leadership of Krishna University; Distinguished Faculty; Proud Graduates; and Honoured Guests**

- A very good morning to you all.

It is a profound honour and privilege for me to stand before you all as a Guest of Honour today and receive this coveted Honorary Doctorate from this temple of learning, a place where dreams are nurtured and futures are forged. As we celebrate your aspirations achievements and future goals, we should also celebrate the bold vision of India's leadership in this era of globalisation and that of Andhra Pradesh, a state poised to become India's epicentre of innovation in New Energy, Quantum Computing, Artificial Intelligence, Drone Technology and Material Systems.

Today, the vision of our Hon'ble Prime Minister Shri. Narendra Modi ji of 'Viksit Bharat' is being spearheaded in Andhra Pradesh by our Hon'ble Chief Minister Sri. Chandra Babu Naidu garu and his able team lead by Sri. Pawan Kalyan garu and Sri. Nara Lokesh garu in not just transforming technology but redefining inclusive growth.

Krishna University, established in 2008 in Machilipatnam, is deeply Rooted in a legacy of academic excellence and societal progress.

I extend my deepest gratitude to the His Excellency, Shri Syed Abdul Nazeer Ji, Vice-Chancellor and the entire Senate & Leadership of Krishna University for conferring this honour to me in recognition of my entrepreneurial spirit and contributions for which I am eternally grateful.

To align educational institutions with industry, we must build strong collaboration through Industry-driven curriculum, Joint research, and Hands-on training. This ensures students gain real-world skills while institutions stay aligned with evolving industrial needs.

Under the visionary leadership of Sri Chandrababu Naidu garu and Sri Nara Lokesh garu, Andhra Pradesh has become a promising ground for Innovation, Entrepreneurship, and Technology-led growth. With a strong emphasis on infrastructure, governance reform, and digital enablement, they have created an environment where businesses can thrive, and new ideas can take root.

Their leadership has empowered young entrepreneurs, promoted skill development, and encouraged investment across key sectors. By aligning governance with innovation and actively engaging the youth, they are positioning Andhra Pradesh as a rising hub for forward -looking enterprises and global opportunities.




Machilipatnam holds a unique place in India's civilizational and maritime history. With roots dating back to the 3rd century BC, it has long been a thriving centre of trade and culture. Machilipatnam being neighbouring Amaravati, the youngest capital of India, the synergy between Amaravati's urban ecosystem and Machilipatnam's port creates a powerful foundation for building a globally integrated, future-ready economic zone in coastal Andhra Pradesh.

Hailing from Machilipatnam, studied at Nirmala High School, my love for homeland and commitment to contribute to society has led me to move from London to India in 2008 and started my entrepreneurial journey across multiple domains including Renewable Energy, Sustainability, Digital Technologies, and Aerospace Technologies well before the Global attention the sector received today.

*Dear Students,*

In today's fast-evolving world, career success demands more than just academic knowledge. The new generation must cultivate a dynamic skillset, blending Critical thinking, Adaptability, and a deep understanding of emerging technologies across domains & in next few decades opportunity will be across multiple career lanes.

As you step into the next phase of your lives, remember-this is not just a graduation, it's a Launchpad. We are living in an era where India is rising as a global economic force, and the world is looking to us not just for talent, but for Leadership, Innovation, and Impact.

The spirit of entrepreneurship of thinking boldly, solving real problems, and creating value, is no longer confined to boardrooms. It's a mindset, and each of you has the potential to carry that spirit forward, no matter your path. Build fearlessly, adapt quickly, and believe deeply-not just in your ideas, but in your ability to shape the future.

Your alma mater will always be your foundation. Stay connected, Contribute back, and help pave the way for those who follow. Because true success is not only measured by what you achieve, but by what you enable.

It's been an honour to address this exceptional graduating class and to share the dais with such distinguished guests.

I thank the university for this privilege and honour!

*Jai Andhra!! Jai Hind !!*

# "NEW ENERGY for NEW INDIA" by Anil Chalamalasetty



Anil is Founder, CEO & MD of Greenko Group which is one of the World's leading Energy Transition and Decarbonization solutions company, with an installed Renewable Energy capacity of 7.5 GW across Wind, Solar and Hydro capacities with presence in 15 states in India. Projects of 50 GWh of storage are planned to be operational by 2025. Additionally, another 50 GWh of storage are planned in the subsequent years taking total storage capacity to 100 GWh.




Further energy from these assets will be digitally managed via a cloud-based platform. To enable deeper decarbonization Greenko is foraying into green molecule sector. Primarily leveraging energy storage and also partnerships with world renown techonology firms like John Cockerill for electrolysers and Technip for engineering, Greenko aims to be amongst the lowest cost producer of Green Hydrogen in the world. Greenko will establish electrolyser Giga factories capable of delivering 3 GW per annum of electrolyzers. Additionally, Greenko will establish green Ammonia production capacity of 2 mpta within the next 4 years.



Greenko has invested over US$7.5 billion; with Equity of over US$2.5 billion and Global Green Bonds of over US$5.0 billion over the last 10 years and today produces 18 BU's (1-1.5%) of India's total energy production. Greenko is majority owned by two of the world's largest Sovereign Wealth Funds, Governmnet Investment Corporation (GIC) of Singapore and Abu Dhabi Investement Authority (ADIA) of Abu Dhabi, UAE along



with Orix Corporation, Japan and the Founders Anil Chalamalasetty & Mahesh Kolli.

Anil is afirst-generation Entrepreneur and a business innovator. He along with his friend and co founder Mahesh kolli has successfully founded and developed multiple platforms in information Technology, environmental Technologies, Clean Energy and Urban Infrastructure sectors over the last 18 years. They believe in creating essential infrastructure integrated with emerging



technologies that have a lasting social impact while contributing to the growing demands of India as a nation.

Anil represents and leads various industry forums to liaise with regulatory authorities and policymakesrs to ensure the development of the clean energy sector in India. He is a part of various energy and tech forums globally and adapts innovative technologies to enhance business efficiencies. Anil has made his mark in the Indian Energy Sector by co-founding Greenko Group, a focused clean energy company in 2006. Greenko is now creating a digitally enabled clod energy platform which will help integrating renewable as mainstream energy in the grid.

Anil was born in the coastal town of Machilipatnam, Andhra Pradesh. He is a graduate in Computer Science and received a Masters degree from North West University, UK. Anil worked in the IT sector for 4 years in India and UK, developing financial products before embarking on his entrepreneurial journey. He has been conferred with several awards such as "Young Entrepreneur fo the Year from Andhra Pradesh for his outstanding achievements in the field of Business and South Indian Business Achievers Awards in association with Ernst & Young for being the leader in the Construction & infrasture category.

CEO and MD of Greenko Group,; Chalamasetty's entrepreneurial journey spans over 28 years, during which he has made remarkable contributions to environmental sustainability and energy transition.



"His relentless pursuit of creating a positive impact for future generations has established him as a key figure in India's sustainable development landscape the statement informed.

"Anil has been pivotal in positioning India as the only country among the G20 nations to meet its sustainability targets. His visionary leadership has been responsible for developing over 10% of India's renewable energy capacity, contributing significantly to the country's energy transition", it added.

By catalyzing the renewable energy storage sector, Anil has positioned Andhra Pradesh as the capital for energy storage, propelling the overall development of the state and India's ambitions to become a preferred destination for decarbonized manufacturing, it said.

**Contributed to Kapu Bhavan :** Recently Kapu Bhavan construction started at Lower Tank Bund Area by All



India Kapu, Telaga, Balija Sangham, Hyderabad. Chalamala setty Anil Kumar donated 20 Lakhs for the construction of Kapu Bhavan.

***Anil conferred with Doctor of Science Degree:***

Anil Chalamaasetty, CEO of Greenko, was honoured with the prestigious degree of Doctor of Science (Honoris Causa) for remarkable contributions to environmental



sustainability and energy transition by Jawaharlal Nehru Technological University (JNTU), Kakinada, a release said. The esteemed recognition was bestowed upon him at the ninth convocation of the University, held on May 31, 2023

The release said the degree was presented by the Governor of Andhra Pradesh, S Abdul Nazeer, in the presence of JNTU-K Vice Chancellor, GVR Prasada Raju **Recently he was also conferred an Honerary Doctrate by Krishna University.**

At the 8th Convocation Ceremony of Krishna University, Machilipatnam. Anil Chalamalasetty was awarded an honorary doctorate on June 25th in recognization for his contribu-



tions to sustainable innovation and entrepreneurship. This recognization from Krishna University celebrates Mr. Anils' unarming belief in accelerating AP's transformation into a Global Hub for sustainble energy and Decarbonised industrial growth. This is not just an investment in infrastructure, it's an investments in innovation, Jobs and sustainable future.


Happy Birthday
జనసేనపార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జి
శ్రీ తుమ్మలపల్లి రమేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
JULY
19
జనసైనికులు, జగ్గంపేట నియోజకవర్గం
కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్
JANASENA PARTY



శ్రీ మిరియాల రాఘవరావుగారు
జంటనగరాల కాపు సంక్షేమసంఘాల సేవాసమితి అధ్యక్షులు, తెలంగాణ
HAPPY
Birthday
TO YOU
JULY
19
యువనేత, ఉత్సాహవంతుడు, అందరివాడు...
మిరియాల ప్రీతం గారికి
B.Tech, MBA USA, LLB
జన్మదిన శుభాకాంక్షలు.
- టీమ్ మిరియాల, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ


Happy Birthday
JULY
19
ప్రముఖ వ్యాపారవేత్త....
హిమాన్వి ఇన్‌ఫ్రా అధినేత...
ASR ఫౌండేషన్ ఛైర్మన్ ...
తెలుగు రాష్ట్రాలలోనూ, జంట నగరాలలోను
ఎవరికి ఏ అవసరం వచ్చినా అండగా నిలిచే
ఆత్మబంధువు..
ఎంతోమంది పేద విద్యార్థులకు
స్కాలర్‌షిప్పులు అందించిన విద్యాదాత...
కరోనా కష్టకాలంలో ఎంతోమందికి అన్నదానం,
మందులు, నిత్యవసర సరుకులు
అందజేయడంతోపాటు..
ఎన్నో గుప్తదానాలు చేస్తున్న ... అన్నయ్య
శ్రీ అరవా రామకృష్ణ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
శ్రీకృష్ణదేవరాయ కాపు సేవా సమితి
రి.నెం. 824/2022
(పటాన్‌చెరువు, శేరిలింగంపల్లి నియోజకవర్గం)
హైదరాబాద్, సెల్: 8309606490
అరవ రిషి కుమార్, అడ్వకేట్
వై. ప్రవీణ్ కుమార్
ఎస్. శ్రీనివాస్
కె. గోపాలకృష్ణ

# ఆంధ్రప్రదేశ్‌లో .... బలిజలకు అన్యాయం

**భా**రతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచానికే గొప్ప ఆదర్శం అని అందరూ కొనియాడుతారు. ఇది కుల, మతప్రసక్తిలేని లౌకిక రాజ్యం అని చెప్పుకుంటారు. కాని వాస్తవం వేరుగా ఉంటుంది. ఇక్కడ ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనార్టీ అనే పేర్లతో ప్రతివర్గానికి రాజకీయ పదవులలో కాని, ప్రభుత్వపదవులోకాని రాజ్యాంగపరంగా సంక్షేమ ఫలాలు అందుతుంటాయి. దీనిలో ఎటువంటి సందేహము లేదు. వారు ఎటువంటి పోరాటము చేయాల్సిన పనిలేదు. ఏ పార్టీ అధికారము లోనున్న వారికి రావల్సిన కోటా, గౌరవము అన్నీ లభిస్తాయి. కేవలము మేము ఉన్నాము అని చూపిస్తేచాలు. కాని రాజ్యాన్నేలే వర్గాలు మాత్రమే రెండే ఉంటాయి. అవికూడా కుటుంబ పార్టీలు. తాతలు, తండ్రులు, వారి పిల్లలే అధికారం చెలాయిస్తుంటారు. పైన చెప్పిన వర్గాలు కాకుండా అభివృద్ధి చెందిన కులాలు అని చెప్పబడేవి కొన్నిఉ ంటాయి. ఏ పార్టీ అధికారములో నున్న, ఏ పార్టీలో వారు కొనసాగుతున్న వారికి రాజ్యాంగ పదవులు అనేవి దూరం లేదా ఎండమావిలాగనే కన్పిస్తుంటాయి. అటువంటి వర్గాలలో బలిజ కులం ఒకటి. ఆంధ్రప్రదేశ్‌లోని 4 జిల్లాలలో మంచి సంఖ్యాబలం కలిగి ఆర్థికంగా, విద్యాపరంగా ఎంతో అభివృద్ధిని సాధించినవిగాబట్టి ప్రభుత్వంవారు 1947 నుండి కూడా వారికి అగ్రకులంగా గుర్తింపు నివ్వడం జరిగింది. వారికి ప్రధాన రాజకీయ పార్టీలు మొండిచెయ్యి చూపుతూనే ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ వారు మాత్రం ఒక్క రాజంపేట పార్లమెంటు స్థానం ఈ వర్గానికి చాలాకాలం కేటాయించేవారు. తరువాత 1983లో తెలుగు దేశంపార్టీ ఆవిర్భవించిన సందర్భంలో గౌరవనీయులు స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు బలిజలకు సముచిస్థానం కేటాయించడం జరిగింది. ఆ తరువాత వారి ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. బలిజలలో ఎక్కువమంది 'శెట్టిబలిజ' అని చెప్పుకునేవారు. నేటి ప్రభుత్వం గెజిట్ ప్రకారం రాయలసీమలో శెట్టిబలిజ కులం అనేది లేదు. ఒకప్పుడు శెట్టిబలిజ వర్తకసంఘాల గురించి సురవరం ప్రతాపరెడ్డి, మల్లంపల్లి సోమశేఖరశర్మ అనే గొప్ప చరిత్రకారులు ఎన్నో శాసనాలను ఊటంకించడం జరిగింది. వారి చరిత్ర, ఉనికి గాలిలో కలసిపోయింది.

దీనికి కారణం ఈ వర్గం వారికి వారి చరిత్ర వారికే తెలియక పోవడం. పులిని చూసి నక్క వాతపెట్టుకున్నట్లు మేము 'కాపులమే' అని చెప్పుకోవడంలో రాయలసీమ ముఖ్యమంత్రులకు 'బలిజ' వర్గం కనబడకుండా పోయింది. ఎస్,సి, ఎస్.టి, బిసి, మైనార్టీలను తప్పించి ఇతరులకు రాజకీయ పదవులు కట్టబెట్టేటి అంటే ఎమ్మెల్యే, ఎంపి, జడ్పీఛైర్మన్, మేయర్‌లాంటి పదవులిచ్చేటపుడు రాయలసీమ బిడ్డలైన గౌరవనీయులు చంద్రబాబుగారికి కాని, వై.యస్. జగన్మోహన్‌రెడ్డి గారికి కాని కాపులంటే రెడ్లే కనిపిస్తారు. అందువలన బలిజ వర్గం కనుమరుగైపోతుంది. దాదాపు రాయలసీమలో 10 నియోజకవర్గా లలో నిర్ణయాత్మకశక్తినున్నవారికి కేవలం రెండు సీట్లే




కేటాయించడము.. అందులో ఒకరు తెలుగుదేశం పార్టీ కేటాయించిన రాజంపేట, నియోజకవర్గం అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం గారు ఓడిపోవడం, ఆయన తండ్రిగారు దివంగత పాలకొండ్రాయుడుగారు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఎంపిగా ఒకసారి గెలిచినవ్యక్తి.. చనిపోయినపుడు పార్టీవారు సముచిత గౌరవం ఇవ్వలేకపోవడంతో మనస్థాపం చెందిగాని, ఇతర కారణాలరీత్యాగాని ఆయన పార్టీకి రాజీనామా చేయడం జరిగింది. అంటే ఈ వర్గం నాయకులు ఒక్కక్కరుగా రాజకీయాలకు దూరం కావడం జరుగుతున్నది. వారే కాకుండా కొత్తగా వచ్చిన జనసేన పార్టీ కూడా ఇందుకు భిన్నంగా వ్యవహరించడం లేదు. రాయలసీమలో బలిజల కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించినా ఈ వర్గానికి రావలసిన గుర్తింపు, గౌరవము లభించనపుడు ఈవర్గంవైపు రాజకీయాలకే దూరంగా వెళ్ళిపోయే పరిస్థితి రావచ్చు. ఆ తరువాత అధికారం లేక తమ ఆస్తులను కూడా రక్షించుకోలేక ఇదే రాష్ట్రంలో కాందిశీకులుగా మిగిలిపోయే అవకాశం ఉంది. ప్రస్తుతం అధికారం చెలాయిస్తున్న తెలుగుదేశం కాని, జనసేన కాని ఈ వర్గాన్ని దగ్గరకు తీసుకుంటే వారి అధికారం ఇంకా కొంతకాలం కొనసాగింపబడుతుంది. వారి బలం, అధికారం ఎక్కువ కాలం కొనసాగుతాయి. మంచి పరిపాలన అందించాలన్న, ప్రజా సంక్షేమాన్ని శాశ్వతం చేయాలన్నా సమాజం లోని అన్నివర్గాలు అవసరమే. కొండమీదకు పెద్ద బండరాయిని తీసుకుపోవడం చాలా కష్టం. అక్కడ నుండి తన్నడం చాలా సులభం. అధికారాన్ని అందుకోవాలన్నా, పోగట్టుకోవలన్నా ఇలాగే ఉంటుంది.. ఇదే సూత్రం వర్తిస్తుంది గమనించగలరు.

**జనసేనాని పవన్‌కళ్యాణ్ బూచిగా బలిజలను అణగదొక్కుతున్న అధికార పార్టీ ...**

రాయలసీమలో ప్రధానంగా కడప, రాజంపేట, రాయచోటి, తిరుపతి, చిత్తూరు నియోజకవర్గాల్లో టిడిపికి బలమైన పునాదులుగా బలిజ నాయకులు ఉండేవారు. బలిజలే టిడిపి పుట్టుక నుంచి జెండా

మోసారు. చిత్తూరులో డికే ఆదికేశవులు నాయుడు ఫ్యామిలీ, తిరుపతిలో చదలవాడ ఫ్యామిలీ, వెంకటరమణ ఫ్యామిలీ, రైల్వే కోడూరు బత్యాల, కడప దుర్గా ప్రసాద్, బాలిశెట్టి, రాయచోటి & రాజంపేటల నుంచి సుగవాసీ ఫ్యామిలీ... ఇలా ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాలలో టిడిపికి బలిజలు పెట్టనికోటగా ఉన్నారు.

అలాంటిది.. ఇపుడు జనసేనతో పొత్తు ఉంది.. జనసేనను చూసి బలిజలు టిడిపికి ఓట్లు వేస్తారని అనుకున్నారో లేదో.. 2024 గెలుపును బలుపు అనుకున్నారో తెలియదుగాని.. టిడిపిలో బలిజ నాయకులను మొత్తం తొక్కేస్తున్నారు.

దశాబ్దాలుగా టిడిపి జెండా మోసిన బలిజ నేతలకు మొండి చేయి చూపిస్తున్నారు. చిత్తూరులో బలిజలను కాదని కమ్మను తెచ్చారు.. ఆదికేశవులు ఫ్యామిలినీ వాడుకొని వదిలేసారు. తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను ఎందుకు పనికిరాని కార్పొరేషన్ ఛైర్మన్ చేశారు. జనసేన ఎమ్మెల్యే ఆరణి బ్రదర్స్‌పై అనునిత్యం ఏదో ఒక ఆరోపణలను అనుకుల మీడియాలో రాస్తూ బలిజను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు.

రాజంపేటలో దశాబ్దాల పాటు టిడిపి జెండా మోసిన పసుపులేటి బ్రాహ్మయ్యను చనిపోయే వరకు క్షోభపెట్టి, నిందలు వేసి ఆఖరికి చనిపోయేలా చేశారు. బత్యాలను పత్రిపక్షంలో ప్రతి లీగల్ అవసరాలకు వాడుకున్నారు. ఎన్నికల్లో రైల్వేకోడూరులో వాడుకున్నారు.. ఇపుడు పొమ్మనకుండా పొగపెడుతున్నారు. ఆఖరికి..రేపో, మాపో రాజంపేట మరో రెడ్డికి పట్టం కట్టబోతున్నారు. రైల్వేకోడూరులో దళిత ఎమ్మెల్యేను డమ్మీ చేసి అల్రెడీ రెడ్డిగారే రాజ్యమేలుతున్నారు.

ఇక.. రాయచోటి, రాజంపేట నియోజకవర్గాల్లో సుగవాసి ఫ్యామిలీకి చేసిన ద్రోహం అంతా, ఇంతాకాదు.. అందరూ పదవుల కోసం పార్టీలోకి వస్తే.. 1984లో ఎమ్మెల్యే పదవిలో ఉండి.. టిడిపి మునిగి పోతుంటే.. అడ్డుగోడై నిలబడ్డాడు సుగవాసి పాలకొండ రాయుడు. రాజంపేటకు వెళ్ళి పార్లమెంటుకు పొమ్మంటే పోయి గెలిచాడు.. చనిపోయాక కూడా టిడిపి జెండా కప్పుకునే పోయారు. అలాంటి గొప్ప నాయకుడికి నివాళులు అర్పించడానికి కూడా చంద్రబాబు, లోకేష్‌లు రాలేకపోయారు. దీనికంతటికీ కారణం పవన్‌కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో జతకట్టటమేనని చాలామంది బలిజలు అభిప్రాయం. ❋❋❋

# *TRIBUTE TO A TOWERING PERSONALITY*




My acquaintance with beloved D.S. Murthy Garu is for more than three decades. It started with our training days as group 1 officers, First I met Sri Murthy Garu with my batch mate RTO trainees Srinivas and Radha Krishna Murthy.

Two things bonded me with his warm affectionate and jubilant disposition. There was always a small wooden plank on his office table saying ***"keep in touch but don't keep touching",*** A wise way of saying don't hang around for longer time. The other thing which has impressed me throughout my career was a framed photo of lord Rama hugging Hanuman in his office behind his seat with a caption "***Best example of Master – Servant relationship***" This short sentence tells the importance of loyalty in official relationships. In fact I got the same hugging Nirmal Painting in my house specially painted for me. His way of conveying was frank and bold.

During my courtesy visits Murthy Garu used to share many funny anecdotes from his life. When I asked him why he hasn't joined Police Dept, he just laughed and said "If I join Police I have to salute to my Mena Mama every day. So avoided Police and choose Transport" Further said no regrets as I became a member of Indian Administrative Service.

When Murthy Garu was posted as Secretary in our Dept. our association became much stronger. We enjoyed his unstinted support and love. His strong and bold support for community employees is unheard and unparalleled. Sir had a great sense of humour and wit, which is strictly for inner circulation only. Hence, I am restraining to share.

Beloved Sri D.S Murthy's sad demise is a great personal loss to all his family members & friends. We cherish fond memories of Murthy garu and pray for his family.

With heartfelt Condolences,

**Harshavardhan & family, Hyderabad,**
**Cell: 9949992880**

# వైభవంగా పారిశ్రామికవేత్త తులసి రామచంద్ర ప్రభు, తులసి కృష్ణ చైతన్యల జన్మదిన వేడుకలు

ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ తులసి రామచంద్రప్రభు, ఆయన కుమారుడు తులసి కృష్ణ చైతన్యల జన్మదిన వేడుకలు ది. 21-6-2025న రాజకీయ నాయ కులు, పారిశ్రామికవేత్తలు, అభిమానుల సమక్షంలో గుంటూరులో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భం గా స్థానిక అరండల్‌పేటలోని యోగి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తమ కుమారులు తులసి యోగిష్, తులసి కృష్ణ చైతన్య, మనవడు తులసి ఆదిత్య సమక్షంలో బర్త్‌డే కేక్‌ను రామచంద్రప్రభు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు వారిని పూలదండలతో, పుష్పగుచ్చాలతో, దుశ్శాలువాలతో సత్కరించి తమ





అభిమానాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో తులసి గ్రూప్ సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని, పారిశ్రామికవేత్తలుగా రామచంద్రప్రభు, కృష్ణ చైతన్యలు మరింత రాణించాలని ఆకాంక్షించారు. ముందుగా భరతమాత చిత్రపటానికి పూలమాలను అర్పించారు. భారతమాతాకీ జై అని నినదించారు. ప్రముఖులు గుంటూరు తూర్పు శాసన సభ్యులు శ్రీ నసీర్ అహ్మద్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, వ్యాపారవేత్త శ్రీ మలిశెట్టి సుబ్బారావు, సుప్రీమ్ సర్జికల్స్ జవహర్ తదితరులు







విచ్చేసి శ్రీ ప్రభుకు శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ సందర్భంగా తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ ఆత్మీయుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి తులసి సంస్థలు బాసటగా నిలుస్తాయన్నారు. జూన్ 21 ప్రపంచ యోగా దినోత్సవం కూడా




కావటం తమ అదృష్టమని, యోగాను ప్రపంచ దేశాలకు పరిచయం చేసి భారతదేశ కీర్తిని ప్రపంచ నలుమూలలా వ్యాపింపజేసిన ప్రధాని నరేంద్రమోడి చాలా గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు తులసి గ్రూపు సంస్థల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించామని, పేద విద్యార్థులకు 25 ఏళ్ళకు పైగా ఉపకారవేతనాలు అందిస్తున్నామని మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు భవిష్యత్‌లో కూడా చేస్తామని తెలియజేసారు.






**ఉద్యోగుల ఆధ్వర్యంలో ..**

అరండల్‌పేటలోని తులసి సంస్థల కార్యాలయం యందు సంస్థ ఉద్యోగులు, తులసి అభిమానుల సమక్షంలో తులసి రామచంద్రప్రభు, తులసి కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఉద్యోగి కష్టపడి పనిచేస్తే అది దేశాభివృద్ధిలో భాగం అవుతుందని త్వరలో మరికొన్ని సంస్థలను స్థాపించి మరింత మందికి జీవనభృతిని కల్పించగలమని తమ ఉద్యోగులను ఉద్దేశిస్తూ ప్రసంగించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన తులసి రామచంద్ర ప్రభు గారి అభిమానులకు, శ్రేయోభిలాషులకు, తులసి గ్రూప్‌సిబ్బందికి ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య గారి ఆధ్వర్యములో అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతురాజు సమత, యర్రంశెట్టి పద్మావతి, దాసరి లక్ష్మి, దుర్గ, వాసు, భవిరిశెట్టి మల్లికార్జునరావు, జిజిహెచ్. సూపరింటెండెంట్ యశస్వి రమణ, యర్రగోపు నాగేశ్వరరావు, మిరియాల శ్రీనివాస్, చందనం శ్రీనివాస్, తోటకూర సుబ్బారావు, మలిశెట్టి సుబ్బారావు, దళవాయి సుబ్రహ్మణ్యం, కనకం నరసింహారావు, నాగం అంకమరావు తోట శ్రీనివాస్, తిరుమలశెట్టి రమేష్, ఉగ్గిరాల సీతారామయ్య మిత్రమండలి, వీరబాబు, రాగం సుధా, అడపా మాణిక్యాలరావు, తోట రామకృష్ణ, స్టేట్ రమేష్, ఉగ్గిరాల రాజా, ఉగ్గిరాల కోటేశ్వరరావు, దాక్షిణ్య సంస్థ అధినేత డా॥ టి.వి. రావు, వివేకానంద శ్రీనివాసరెడ్డి, వేరుకొండ వెంకటరమణ, సైదులు రావు నాయుడు, ఎల్ఐసి రమణయ్య, ఆంజనేయులు, షేక్ ఖాశిం, శానం రమేష్, బిల్లూరి బాజీ, బర్మా ప్రసాద్, శిఖా బాలు, మామిడాల రాజేష్, డాక్టర్ చందు అజయ్, దాసరి రవి, అంకమ్మరావు గురూజీ, యోగా గురు ఆళ్ళ రాజేశ్వరరావు, కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ, విష్ణుమొలకల ప్రసాద్, గుంటూరు జిల్లా పోలీస్ అధికారుల సంఘం, బొందలపాటి రాజు, కంశెట్టి వెంకటేశ్వరరావు, వివిధ బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ తులసి రామచంద్రప్రభు పుట్టినరోజును పురస్కరించుకుని, వెజ్జు కిషోర్ రాయల్ (V.S. Kishore Rayalu, IRS Asst. Commissioner GST, Vijayawada) గారి ఆధ్వర్యములో ఏలూరులోని ప్రేమాలయంలోని వృద్ధులకు, అనాథలకు అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. శ్రీ తులసి ప్రభుగారు చేసే వెలకట్టలేని ఎన్నో సేవ కార్యక్రమాలను చూసి గత పదకొండు సంవత్సరాలుగా తులసి రామచంద్రప్రభు గారి పుట్టినరోజున ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నారని వెజ్జు కిషోర్‌రాయల్ కాపునేస్తం ప్రతినిధికి తెలియజేసారు.

**–నక్కా నాగరాజు, గుంటూరు,** సెల్: **9505849991**

# కాపులకు విజ్ఞప్తి!

**జ**నాభా లెక్కలు మొదలయ్యాయి. కులాలవారీగా జనాభా లెక్కలు కూడా ఇప్పుడు తెలుస్తాయి. ఏ కులం ఎంత జనాభా ఉన్నదో తెలుస్తుంది. జనాభా లెక్కల్లో కాపులు తమ కులం గురించి అడిగినప్పుడు అందరూ కూడా ఉప కులాలు పేర్లు చెప్పకుండా తమ కులం పేరు కాపు అని మాత్రమే చెప్పాలి. ప్రాంతాలను బట్టి వేరువేరు పేర్లతో ఉన్న ఉపకులాల పేర్లను చెప్పవద్దు. అందరూ తమ కులం కాపు అని చెప్పడం వల్ల కులంలో ఒక ఐక్యత అనేది వస్తుంది. కాపుల జనాభా ఎంతో తెలుస్తుంది. జనాభాలో కాపులు పర్సంటేజ్ ఎంతో తెలుస్తుంది. కాపుల్లో పేద, మధ్యతరగతి వారు ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. సంక్షేమ పథకాలు పేద మధ్య తరగతికి ఎంతవరకు అందుతున్నా యో తెలుస్తుంది. తెలగ, బలిజ లాంటి రకరకాల ఉపకులాల పేర్లు చెప్పవద్దు.

**ఐక్యతే కాపుల బలం :**

ఐక్యతతోనే రిజర్వేషన్లు, రాజ్యాధికారం వస్తాయి. పథకాలు అందుతాయి. కాపుల సమస్యలు పరిష్కారం అవుతాయి. కాపులు పార్టీలుగా, వర్గాలుగా మరియు గ్రూపులుగా విడిపోవడం వల్ల ఐక్యత లేకపోవడం వల్ల, రాజ్యాధికారం పొందలేక పోతున్నారు. కులంలో ఉన్న పేదలు నష్టపోతున్నారు. పేద మధ్యతరగతి వారికి పథకాలు సంక్షేమం సరైన నిష్పత్తిలో




అందడం లేదు. వారిని సరిగా పట్టించుకునే నాథుడు ఉండడం లేదు. కులంలో ఉన్నవాడు.. లేనివాడికి సాయపడవలసిన అవసరం ఎంతైనా ఉంది. సొంత కులం కోసం ఉన్నవాడు సాక్రిఫైజ్ చేయాలి, లేనివాడని చూడాలి.

కూటమి ప్రభుత్వం కాపులకు బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నా, కాపుల సమస్యలు పరిష్కారం చూపాలన్నా, కాపు కార్పొరేషన్ లోన్లు పేద, మధ్యతరగతి, చేతి పనులు, వృత్తులు చేసుకునే వారందరికీ అందించాలన్నా.. ఐక్యత అవసరం. **–యేపుగంటి ఏడుకొండలు,** న్యాయవాది, రాజోలు, సెల్: 7396766341

# కాపు సంఘాలలో ఐక్యత సమన్వయం అవసరం



-యేపూరి ఏడుకొండలు,
సీనియర్ అడ్వకేట్, కాలమిస్ట్
రాజోలు, కోనసీమ జిల్లా
సెల్: 7396166341

తెలుగు రాష్ట్రాల్లో కాపు సంఘాలు చాలా ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సంఘాలు వివిధ పేర్లతో ఉన్నాయి. కాపుల్లో వివిధ ఉపకు లాలు చాలా ఉన్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కోపేరుతో ఉన్నాయి. ఆయా పేర్లతో ఆయా సంఘాలు పనిచేస్తున్నాయి. గతంలో కాపునాడు పేరుతో సంఘాలు యాక్టివ్‌గా పనిచేసేవి. మిగతా పేర్లతో ఉన్నటువంటి సంఘాలు కూడా అక్కడక్కడ చురుకుగా పనిచేస్తున్నాయి. అయితే ఈ సంఘాల మధ్య సమన్వయం వుండడం లేదు. ఈ సంఘాల మధ్యలో కోఆర్డినేషన్, ఐక్యత లేదు. ఏ కాపు సంఘం అయినా, ఎవరైనా సరే, పోరాడేది కాపు సమస్యల మీదే కానీ సమన్వయంతో, ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లడం లేదు. ఎవరికి వారే యమునా తీరేగా ఉన్నాయి. ఇంతకుముందు కాపునాడు సంఘాలు అన్నింటిని కలిపి ఐక్య ఉ కాపునాడు పేరుతో ముందుకు తీసుకెళ్ళాలని చూశారు. అయితే రాజకీయ కారణాలవల్ల ఆ ప్రయోగం సక్సెస్ కాలేదు. అలాగే కాపు రిజర్వేషన్ పోరాట సమితి వచ్చి కొంత కాలం బిసి రిజర్వేషన్ కోసం పోరాడినారు. అలాగే గోదావరి జిల్లాలో ఎన్నో స్థానిక సంఘాలున్నాయి.




కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కూడా ఎన్నో సంఘాలున్నాయి. గుంటూరులో దాసరి రాము గారి ఆధ్వర్యంలో టిబికే జెఎసి సంఘం నడుస్తున్నది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, అమలాపురం, కోనసీమలో ఎన్నో సంఘాలు పనిచేస్తున్నాయి. రిజర్వేషన్ పోరాటసమితిలు పాతవి వున్నాయి.. కొత్తవి వచ్చాయి. సోషల్ మీడియాలో ఎన్నో కాపు గ్రూపులు, కాపు సంఘాలు చురుకుగా వున్నాయి. కొన్ని చోట్ల ఎవరికి వారే మేము గొప్ప, మేము గొప్ప అంటూ మిగత సంఘాలను విమర్శించే వైఖరితో ఉన్నారు. ఇలా ఈ సంఘాలన్నీ కూడా అనైక్యతతో ముందుకెళ్ళడం వల్ల, ఒక్కొక్కరు ఒక్కోవైఖరి తీసుకోవడం వల్ల కాపుల్లో ఐక్యత దెబ్బతింటున్నది, అలాగే సంఘాలు ఏదో ఒక రాజకీయ పార్టీకి సపోర్ట్‌గా తెరవెనుక, తెరముందు ఉండడం వల్ల కుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి. ఈ సంఘాలు ఐక్యంగా ముందుకు వెళ్ళలేకపోవడానికి ప్రధాన కారణం రాజకీయ పార్టీలు. ఈ సంఘాలు వాటిని నడిపించే కాపు నాయకులు కూడా ఏదో ఒక రాజకీయ పార్టీకి మద్దతుగా సపోర్ట్‌గా ఉండడం వల్ల, వేరే పార్టీలలో వుండే కులస్తులు కలిసి రాలేకపోతున్నారు.

కాపు కులస్తులు అన్ని పార్టీలలో వున్నారు. సుమారు రెండు తెలుగు రాష్ట్రాలలో 1500 వరకు చిన్నా పెద్దా కాపు సంఘాలున్నాయి. కులసంఘంను నడిపించేవారు రాజకీయపార్టీలకు దూరంగా ఉండాలి. కుల సంఘాలను నడిపించేవారు క్రియాశీలక రాజకీయాలలో ఉండకూడదు. ఈ సంఘాలు రాజకీయ పార్టీలకు అనుబంధ సంఘాలుగా పనిచేయడం వల్ల ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఆ ప్రభుత్వాన్ని కాపుల డిమాండ్లపై ప్రశ్నించలేకపోతున్నారు. పైగా ప్రశ్నించిన వాడిని, వీడు అపోజిషన్ పార్టీ, లేదంటే వీడు అధికార పార్టీ, పదవి కోసం ప్రశ్నిస్తున్నా డని నిందించడం వల్ల ఈ సంఘాలు సమర్ధవంతంగా పనిచేయలేకపోతు న్నాయి. కులస్థులు కూడా ఈ సంఘానికి తగిన మద్దతుని ప్రోత్సాహాన్ని, సహకారాన్ని అందించలేక పోతున్నారు. నాయకులు ఎవరైనా పోరాడి సాధిస్తే ఆ ఫలాలు అనుభవిద్దాం అన్నట్లుగా కులస్తులు ఉంటున్నారు.. చూస్తున్నారు. పోరాటలకు మద్దతు ఇవ్వడం లేదు. కేసులు పెట్టి వేధిస్తారని కొందరు దూరంగా వుంటున్నారు. కాపుల మధ్యన ఐక్యతా లోపం వల్ల కూడా కాపులు సంఘటితంగా ముందుకు వెళ్లలేకపోతున్నారు. కులం కోసం ముద్రగడ పద్మనాభం గారు పోరాడితే ఆయనకి రాజకీయ కారణాలు అంటగట్టి ఆయన్ని బాధపడేలాగా వ్యవహరించారు. పోనీ జనసేన పార్టీలో ఉన్న కాపు వర్గాల వారు కాపుల కోసం ఏదైనా పోరాడుతారా అంటే ఆ అవకాశం కూడా కనబడడం లేదు. ఎవరైనా ముందుకొచ్చి ఏదైనా ప్రయత్నం చేద్దాం అంటే రాజకీయ దురుద్దేశాలు అంటకడుతున్నారు. ఈ విధంగా ఈ సంఘాల మధ్య సమన్వయం లేదు. కులంలో ఐక్యత రావడంలేదు. కుల సంఘాల మధ్య సమన్వయం లేదు. సంఘాల మధ్య ఏకాభిప్రాయం రావడంలేదు. అందువల్లనే ఈ సంఘాలు ముందుకు సాగడం లేదు. రిజర్వేషన్ల విషయంలో కూడా ఒకరు వద్దని ఒకరు కావాలని రకరకాల వైఖరులు తీసుకుంటు న్నారు. బిటెక్ యువత రిజర్వేషన్లు అవసరం లేదన ట్లుగా మాట్లాడుతున్నారు. మిగతా వారి గురించి ఆలోచించడం లేదు. రాజ్యాధికారం కావాలని రిజర్వేషన్లు కావాలని గత 70 సంవత్సరాలు నుంచి పోరాడుతున్నారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కూర్మా నాయుడు తొలి ముఖ్యమంత్రి అయ్యారు. మళ్లీ ఇప్పటికి వరకు ముఖ్యమంత్రి అవ్వలేదు. కాపుల సమస్యలు అలానే ఉన్నాయి. బీసిల్లో తూర్పు కాపులు ఉన్నారు, కోస్తా ఆంధ్రాలో కాపులు ఒసిలో ఉన్నారు. కాపులను బిసిల్లో చేర్చమని ప్రతిసారి ప్రతి పార్టీ మేనిఫెస్టోలో పెట్టి, నెగ్గిన తర్వాత మర్చిపోతారు. ఈ సంఘాలు ఎవరికి వారే యమునా తీరేగా ముందుకు వెళితే పరిస్థితి ఎప్పటికీ ఇలాగే ఉంటుంది. కులంలో అధిక జనాభా ఉండడం వల్ల వీళ్ళలో వీళ్ళకి పోటీ వాతావరణం వచ్చి ఐక్యతను పాడు చేసుకుంటున్నారు. ఇలా అయితే కులం కోసం పోరాడ డానికి ఎవరూ ముందుకురారు. కులంలో ఎదిగిన వారిని గౌరవించాలి. కులంలో లేనోడుని ఆదరించాలి. కులం ఐక్యంగా ఉండాలి కదా. కులంలో ఎన్నో సమస్యలు కూడా ఉన్నాయి, వీటన్నిటిని తొలగించుకుని కాపు సామాజికవర్గం అంత ఒక గొడుగు కిందకి ఒక తాటిమీదకి రావాలి.

కాపులే కాదు సంఘాలు కూడా ఐక్యతతో ముందుకు వెళితేనే కాపుల సమస్యలు పరిష్కారం అవుతాయి. కాపులూ, సంఘాలూ అప్డేట్‌కావాలి. అపుడే అభివృద్ధి బాటలో కులం పయనిస్తుంది.

***

# ఔరా! అనిపించేలా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రోగ్రెస్ రిపోర్టు



అక్షర సత్యం
(ఫ్రీలాన్స్ జర్నలిస్ట్),
బెంగుళూరు-9902736138

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ డిప్యూటీ సిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఏపి డిప్యూటీ సిఎంఓ, ఒక ప్రోగ్రెస్ రిపోర్టుని విడుదల చేసింది. సుపరిపాలన ఏడాది సమగ్ర అభివృద్ధి నివేదిక 2024-2025 పేరుతో విడుదల చేసిన నివేదికను పరిశీలిస్తే పవన్‌కళ్యాణ్ పాలనా తీరుని అర్థం చేసుకోవచ్చు.

ప్రగతి-పారదర్శకత-సుస్థిరత-జవాబుదారీతనం-గ్రామ స్వరాజ్యంకై ముందడుగు-హరితాంధ్ర సాధనకై మరో అడుగు అనే ఆరు లక్ష్యాలు ఉన్నట్లు తెలిపారు.

గత సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి అండగా నిలబడి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్ళు నుండి విముక్తి చేసిన ప్రతి ఒక్కరికీ పవన్‌కళ్యాణ్ ధన్యవాదాలు తెలియజేసారు. 2019 నుండి 2024 వరకు ఐదేళ్ళకాలంలో రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయింది. అభివృద్ధికి దూరమైంది, శాంతిభద్రతలు క్షీణించాయి, యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకున్నాయి. మహిళలకు రక్షణ కరువైంది, రాష్ట్ర రాజధాని నిర్మాణంలో ఒక్క ఇటుక కూడా కదలకుండా నిర్మానుష్యంగా మారిపోయిందని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ తన నివేదికలో తెలిపారు.

ఇటువంటి క్లిష్ట సమయంలో రాష్ట్రాన్ని రక్షించేందుకు, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిపాలనను పునరుద్దరించేందుకుగాను అధికారంలోకి వచ్చాం. భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశాన్ని ప్రపంచ నాలుగవ ఆర్థిక వ్యవస్థగా నిలిపిన దార్శనికుడు.. నవభారత నిర్మాత, గౌరవ ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో మా కూటమి పరిపాలనా మొదలు పెట్టింది. అలాగే నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బాధ్యతలు చేపట్టాం. ప్రజల పక్షాన ఎల్లవేళలా నిలబడి, కూటమి నాయకుల సమిష్టి సహకారంతో పాలన మొదలుపెట్టాం. ఎన్‌డిఏ కూటమి 164 అసెంబ్లీ సీట్లను గెలిచి 94% స్ట్రైక్‌రేట్‌తో చారిత్రాత్మక విజయం సాధించింది.

అంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అహర్నిశలు కృషిచేస్తూ వచ్చింది. సంవత్సర కాలంలోనే గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని చేసి చూపిస్తూ, ప్రజల్లోనే కాకుండా, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశాము. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తూ వచ్చింది. దీనితో రాష్ట్రం అన్ని రంగాల్లో సమిష్టి అభివృద్ధి సాధిస్తూ స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తుందని ఏపి డిప్యూటీ సిఎం అన్నారు.

రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని నిరంతరం పరితపించే నేను గత సంవత్సర కాలంలో చేపట్టిన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజలందరి ముందు ఉంచడం నా నైతిక బాధ్యతగా భావిస్తున్నాను. డిప్యూటీ సిఎంగా అధికార బాధ్యతలు స్వీకరించి సంవత్సరం అయిన సందర్భంగా ఈ రోజు మీ ముందుకు తీసుకొస్తున్నాను అని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ తన ప్రోగ్రెస్ రిపోర్టులో స్పష్టం చేసారు.



పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదికను విడుదల చేస్తున్నాం. దీన్ని ప్రజలందరూ నిశితంగా పరిశీలించి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలిసికోగలరు. తద్వారా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలనే మా సంకల్పాన్ని గుర్తిస్తారని ఆశిస్తున్నానని పవన్‌కళ్యాణ్ అన్నారు. రానున్న నాలుగేళ్ళ కాలంలో ఇంతకు రెట్టింపు అభివృద్ధి చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని మాటిస్తున్నాను అని డిప్యూటీ సీఎం వివరించారు.

**ఏడాది కాలంలో పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖచేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల నివేదిక :**

1) గత సంవత్సర కాలంలో దాదాపు 1,312 కిలోమీటర్ల మేర 449 బిటి రోడ్ల పనులను పూర్తి చేయడం జరిగింది. వీటిలో 344 రోడ్లు 419 ప్రాంతాలకు కలుపుతూ వారికి తొలిసారిగా రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగింది.

2) రూ. 649,26 కోట్ల నిధులను పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అభివృద్ధి పనులకు వెచ్చించడం జరిగింది.

3) కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా వివిధ కార్యక్రమాలకు అందుకున్న నిధులు మొత్తం రూ. 589.52 కోట్లు (ఎ) ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (PMGSY) ద్వారా అందుకున్న నిధులు - 475 కోట్లు. (బి) RCPLWEA - 73.32 కోట్లు (సి) ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (PM JanMAN) ద్వారా అందుకున్న నిధులు రూ. 41.20 కోట్లు.

4) PM JanMAN మరియు పంచాయితీరాజ్ రిఫార్మ్స్-ట్రైబల్ సబ్ ప్లాన్ ద్వారా 258 గిరిజన గ్రామాలను కలుపుతూ 215 రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి 661.55 కిలోమీటర్ల రహదారిని పూర్తి చేసేందుకు రూ. 7605.34 కోట్లతో మొదలుపెట్టడం జరిగింది. రానున్న రెండు సంవత్సరాలకాలంలో ఈ పనులు పూర్తి కానున్నాయి.

5) రాష్ట్రంలో ఎంతోకాలంగా శిథిలావస్థకు చేరి గుంతల

మయంగా మారిన 402 రోడ్లను గుర్తించి, 1,202.60 కిలోమీటర్ల రోడ్ల మరమ్మత్తుల కోసం నాబార్డ్ నిధుల నుండి రూ. 557.22 కోట్లను విడుదల చేయడం జరిగింది.

**గత సంవత్సరకాలంలో MGNREGS ద్వారా సాధించిన అభివృద్ధి వివరాలు :**

1) రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో రహదారుల సౌకర్యాన్ని మెరుగుపరుస్తూ 4 వేల కిలోమీటర్ల సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగింది.

2) వివిధ గ్రామాలను, ప్రాంతాలను కలిపేలా 276 కిలోమీటర్ల బిటీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగింది.

3) గ్రామాల్లో వ్యవసాయనీటి అవసరాలు తీర్చేందుకు, భూగర్భ జలాలశాతం పెంచేందుకు, మత్స్య సంపదను పెంచేందుకు అనువుగా రాష్ట్రవ్యాప్తంగా 78,776 వ్యవసాయ నీటి కుంటలు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది.

4) గ్రామాల్లో పాడి పశువులకు నీడను కల్పించేందుకు, వాటికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు, పాడి ఉత్పత్తిని పెంచి రైతులకు ఆదాయం పెంచేలాగా వాటి సంరక్షణకై 22,500 గోకులాల నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది.

5) మూగజీవాలకు వేసవి త్రాగునీటి సమస్యను తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 15,000 పశువుల నీటి తొట్టెలు నిర్మాణం చేపట్టడం జరిగింది.

6) MGNREGA ద్వారా ఇప్పటివరకు గత సంవత్సరం కాలంలో దాదాపు 3,429 లక్షల పని దినాలను ఉపాధి శ్రామికులకు కల్పించడం జరిగింది.

7) ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46.94 లక్షల మంది ఉపాధి శ్రామికులకు ఉపాధి కల్పించడం జరిగింది.

8) దాదాపు 13,578 నివాస ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించడం జరిగింది.

9) దాదాపు 1,877 నివాస ప్రాంతాలకు తొలిసారిగా రహదారి సౌకర్యం కల్పించడం జరిగింది.

10) 1,137 గిరిజన గ్రామాలకు రహదారుల సమస్యను పరిష్కరించి వారికి డోలి వెతలు చెరిపేసి, అభివృద్ధిని చేరువ చేస్తూ, విద్యా, వైద్య, ఉపాధి సౌకర్యాలను కల్పించడం జరిగింది.

**MGNREGS నిధుల - వ్యయ నివేదిక :**

**వేతనాలు :** అందుకున్న నిధులు రూ. 5,254.75 కోట్లు చెల్లింపు వ్యయం రూ. 6,722.06 కోట్లు.

**మెటీరియల్ :** అందుకున్న నిధులు - రూ. 2,293.90 కోట్లు చెల్లింపు వ్యయం-రూ. 3,464.68 కోట్లు

**అడ్మినిస్ట్రేషన్ :** అందుకున్న నిధులు - రూ. 4,84.2 కోట్లు వ్యయం - రూ. 385.49 కోట్లు.

మొత్తంగా గత సంవత్సర కాలంలో కేంద్ర ప్రభుత్వ MGNREGS ద్వారా కేంద్ర వాటా, మరియు రాష్ట్ర వాటా కలిపి రూ. 8,032.85 కోట్లు అందుకోగా రూ. 10,572.23 కోట్ల వ్యయం అభివృద్ధి కార్యక్రమాలపై వెచ్చించడం జరిగింది. వ్యత్యాసం ఉన్న కొంత మొత్తం పెండింగ్ నిధులు త్వరలో అందుకోనున్నాము.

త్రాగునీటి సమస్యలేని గ్రామాలను సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్న గ్రామీణ నీటి సరఫరా శాఖ. ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా, కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ మిషన్, హర్ ఘర్ జల్ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్న గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్

అధికారంలోకి వచ్చిన తొలి 3 నెలల్లోనే పూర్తిస్థాయిలో అధ్యయనం చేపట్టి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను పునరావృతం జరగకుండా పథకాలను అమలు చేస్తామని అనుమతులు తీసుకుని 2028 వరకు పథకాన్ని పొడిగించేలా కేంద్రానికి ప్రతిపాదన చేశారు. ఈ మేరకు కేంద్రం కూడ సానుకూలంగా గత బడ్జెట్‌లో స్పందించింది.

**గత సంవత్సరం కాలంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ (RWS) చేపట్టిన కార్యక్రమాల వివరాలు :**

1) తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, పల్నాడు (గుంటూరు), ప్రకాశం జిల్లాలో రక్షిత త్రాగునీటి సరఫరా అందించేలా 77,910 కోట్ల భారీ వ్యయంతో బహుళ గ్రామాల పథకాల (MVS) ఏర్పాటుకు నూతనంగా పనులు మొదలు పెట్టేందుకు శంఖుస్థాపనలు చేశారు.

2) ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 3,778 పనులు జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా పూర్తి చేశారు.

3) రాష్ట్రవ్యాప్తంగా 54,352 గృహాలకు త్రాగునీటి కుళాయి సదుపాయాన్ని కల్పించి మంచినీటిని అందిస్తున్నారు.

4) జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా దాదాపు 1,191,10 కోట్లు త్రాగునీటి సదుపాయం కోసం వెచ్చించడం జరిగింది.

5) ఉద్దానం ప్రాంతానికి రక్షిత మంచినీటిని అందించే బహుళ గ్రామాల పథకం (MVS) పూర్తి చేయడం జరిగింది.

6) వైయస్సార్ కడప జిల్లా పులివెందుల ప్రాంతానికి త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు 480 కోట్ల అంచనా వ్యయంతో భారీ బహుళ గ్రామాల పథకం (MVS) అలాగే కర్నూలు జిల్లా, డోన్ ప్రాంతంలో 351 కోట్ల అంచనా వ్యయంతో మరో బహుళ గ్రామాల పథకం (MUS) పనులు పూర్తి దశలో ఉన్నాయి. వీటి ద్వారా దాదాపు 0.81 లక్షల కుళాయి కనెక్షన్లు అందించనుంది.

7) ఇప్పటికే కొనసాగుతున్న జల్ జీవన్ మిషన్ పథకం పనులకు 26,824 కోట్లు తోడుగా మొత్తంగా దాదాపు 84,750 కోట్లు భారీ వ్యయంతో పనులు చేపట్టారు. వీటితో పాటుగా 43 ఉపరితల నీటి వనరులతో 56 నూతన బహుళ గ్రామాల పథకాలు (MVS) మొదలుపెట్టారు.

8) కుప్పం నియోజకవర్గ పరిధిలో 110.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 451 డ్రైయిన్ పనులకు ఆమోదం తెలపడం జరిగింది. ప్రస్తుతం టెండర్ల దశలో ఉన్నాయి.

ఈ 5 ఏళ్ళ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 95.44 లక్షల గ్రామీణ ప్రాంతాల్లో నివాసాలకు కుళాయి కనెక్షన్లు అందించి, సగటున ప్రతి మనిషికి రోజుకు కనీసం 55 లీటర్ల స్వచ్ఛమైన రక్షిత త్రాగునీటి అందించాలనే దృఢ సంకల్పంతో గ్రామీణ నీటి సరఫరా శాఖ పనిచేస్తుంది. **(సశేషం)**

# నిజాయితీ గల పోలీసు అధికారి.. చిలకా రామారావు

(మే 31న పదవీవిరమణ చేసిన సందర్భంగా..)



-కొండ్రెడ్డి లక్ష్మీ శ్రీనివాస్,
సీనియర్ జర్నలిస్టు, తూ॥గో॥జిల్లా,
సెల్: 94903 52045

పోలీస్‌శాఖలో నలభై సంవత్సరాలు సేవలందించిన రామారావు గారు ఓ అరుదైన పోలీసు అధికారి. తూ॥గో॥జిల్లా యందలి కొవ్వూరు సమీపంలోని వేగేశ్వరపురం గ్రామానికి చెందినవారు. తొలిత కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి అనంతరం ఎస్సైగా సెలెక్ట్ అయ్యారు. ఎస్సైగా ఏజన్సీలో పనిచేసి 1996లో ఆలమూరు పోలీస్‌స్టేషన్‌కు ఎస్సైగా వచ్చారు. అప్పుడు నేను (రచయిత) ఆంధ్రభూమి విలేకరిగా పనిచేసేవాడిని. చెయ్యెత్తు మనిషి, మంచి ఎక్సర్‌సైజ్‌బాడీ. ఆయనకికి కోపం అంటూ ఉండేది కాదు. సిన్సియర్‌గా ఉద్యోగం చేపట్టేవారు. సాధారణంగా పోలీసులలో ఉండే కఠినత్వం ఆయనలో మచ్చుకు కూడా కనపడేది కాదు. వివాదాలకు అసలు తావిచ్చేవారు కాదు. తన చిరునవ్వులతోనే సమస్యను పరిష్కరించడంలో దిట్ట.

అప్పుడు కోనసీమ జిల్లా ఆలమూరు టిడిపి ఎమ్మెల్యేగా వివిఎస్ఎస్ చౌదరి ఉండేవారు. ఏదైనా సమస్యవస్తే ఈయనకు నచ్చ చెప్పడం పెద్ద కష్టం కాదు. కాని మాజీమంత్రి సంగీత వెంకరెడ్డిది ఈ మండలమే. అప్పట్లో సంగీతకు కోపం వస్తే తట్టుకోవడం చాలా కష్టం. వెంటనే పోలీస్ స్టేషన్ ఎదుట టెంట్ వేయించి నిరహార దీక్ష చేపట్టేవారు. లేదా దగ్గర్లో ఉన్న జొన్నాడ జాతీయ రహదారి జంక్షన్‌లో రాస్తారోకో దీక్ష చేపట్టేవారు. లేదా దగ్గర్లో ఉన్న జొన్నాడ జాతీయ రహదారి జంక్షన్‌లో రాస్తారోకోకు పిలుపునిచ్చేవారు. అప్పటికి రోడ్డు విస్తరణ జరగలేదు. దీంతో గంటసేపు రాస్తారోకో జరిగితే అయిదారు గంటలు ట్రాఫిక్ క్లియర్ అవ్వడానికి సమయం పట్టేది. పై అధికారుల నుంచి స్థానిక ఎస్ఐలకు మెమోలు వచ్చేవి.

ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకు తావులేకుండా టిడిపి, కాంగ్రెస్ వర్గాలను సమన్వయపరచుకుంటూ ఏకంగా మూడేళ్ళపాటు ఆలమూరులో ఎస్సైగా రామారావుగారు పనిచేశారు. ఆలమూరు స్టేషన్ ఏర్పడిన 35 ఏళ్ళ కాలంలో ఇరవై నాలుగుమంది ఎస్సైలు పనిచేశారు. మూడేళ్ళ పాటు ఎలాంటి వివాదాలు లేకుండా ఉద్యోగం చేసింది ఈయన ఒక్కరే అనడం అతిశయోక్తి కాదు. అప్పుడు ఈనాడుకు బొబ్బా శ్రీనివాస్, ఆంధ్రజ్యోతికి సూరపురెడ్డి సుబ్బారావు, వార్తకు శర్మ, ఆంధ్రభూమికి నేను (రచయిత) విలేకరులుగా ఉండేవాళ్ళం. అపుడు పోలీసులకు విలేకరులకు చాలా మంచి సంబంధాలు ఉండేవి. నాకు క్రైమ్ వార్తలు రాయడం అంటే చాలా ఇష్టం. కానీ అలాంటి క్రైమ్ వార్తలకు తావులేకుండా రామారావు విధులు నిర్వహించారు. ఆలమూరులోనే కాదు ఆ తర్వాత పని చేసిన రావులపాలెం, కాకినాడ తదితర ప్రాంతాలలో ఏమైనా ఆయనకు వ్యతి రేకంగా వార్తలు వస్తాయే మోనని చూసే వాడిని ఎప్పుడూ ఆయనకు వ్యతిరేకంగా వార్తలు వచ్చేవికావు. పెద్దాపురం డిఎస్పీగా పనిచేసినప్పుడు ఎన్నో కీలకమైన కేసులను చేదించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు.

నాలుగు నెలల క్రితం నేను రాజమహేంద్రవరం అకిరా ఆసుపత్రికి కంటి పరీక్షలకు వెళ్లాను. ఆ సమయంలో రామారావు గారు తన తండ్రి రామారావు (ఆయన పేరు కూడా అదే) గారిని తీసుకొచ్చారు. అక్కడ సాధారణ పేషెంట్లు మధ్యన వారు ఉన్నారు. విజయనగరం జిల్లా నుంచి అప్పుడే రాజమహేంద్రవరం సిఐడి డిఎస్పీగా వచ్చినట్లు చెప్పారు. అప్పటికి వారు వచ్చి చాలా సమయం పట్టిందట. పోలీస్ శాఖలో కానిస్టేబుల్ కూడా ఆస్పత్రిలో వేగంగా పరీక్షలు చేయించు కోగలుగుతారు. అలాంటిది డిఎస్పీ స్థాయిలో అంతసేపు వేచి ఉండడం నాకు ఆశ్చర్యం కలిగింది. డాక్టర్ ప్రభాకరరావు గారితో నాకు పరిచయం ఉండడంతో లోపలికెళ్ళి విషయం చెప్పగా వారు కూడా ఆశ్చర్యపోయారు. డిఎస్పీ అని తెలియక సాధారణ పేషెంట్లుగానే వారు చూశారు. ఇదంతా ఎందుకంటే ఆయన సొంత పనులకు ఎప్పుడు ఖాఖీ దస్తులను వాడలేదు. ఉద్యోగం ఆఖరి సమయంలో ఎవరైనా మంచి డబ్బులు వచ్చే కేంద్రాలను ఎన్నుకుంటారు. అదే విషయాన్ని అప్పుడు రామారావుగారితో అంటే నేనేమి మారలేదు శీనూ అన్నారు. అప్పుడు ఎస్సైగా ఎలా ఉన్నానో ఇపుడు అలాగే ఉన్నానని చెప్పారు. నాకు చాలా ఆశ్చర్యం వేసింది. ఆ తర్వాత కారు తేవడానికి రామారావు గారు వెళ్ళగా ఆయన నాన్న గారితో మాట్లాడాను. తన కుమారుడి నిజాయితీని చూచి చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆ కుటుంబం కష్టపడి పైకి వచ్చినవారు. అందుకనే నిజాయితిని నమ్ముకున్నారు. మరో మంచి విషయమేమంటంటే రామారావు గారి కుమారుడికి రావులపాలెంకు చెందిన మా మిత్రుడు, కాపు రిజర్వేషన్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన రాచకొండ శ్రీనివాస్ కుమార్తెతో వివాహం జరిగింది. ఆ విధంగా కూడా మా ప్రాంతంతో ఆయనకు మరింత అనుబంధం ఏర్పడింది.

మే 31న రామారావు గారి పదవి విరమణ సందర్భంగా జూన్ 5న రాజమహేంద్రవరంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా అడ్మిన్ అడిషనల్ ఎస్పీ ఎన్.బి.ఎమ్. మురళీకృష్ణ, సిఐడి అడిషనల్ ఎస్పీ ఆత్మాపర్విన్, విజయవాడ ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ఎవిఎల్ ప్రసన్నకుమార్ అలాగే రామారావుతో పాటు పనిచేసిన అడిషనల్ ఎస్పీలు గాను, డిస్పీలుగాను పదవి విరమణ చేసిన అరిటాకుల శ్రీనివాసరావు, పసుపులేటి రామారావు, ఆవుల సుబ్బారావు, వీరారెడ్డి, పిపి గోపాలరావు, కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్, తూర్పుగోదావరి జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ తిలక్, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ కోమలి తదితర పోలీస్ అధికారులు రామారావుగారి సేవలను కొనియాడిన తీరు అందరిన్నీ ఆనందపరిచింది. పోలీస్‌శాఖలో అరుదైన అధికారిగా అందరూ పేర్కొన్నారు. రామారావుగారి నిజాయితీ కాపు సామాజిక వర్గానికి గర్వకారణంగా పేర్కొనవచ్చు.






HAPPY
BIRTH
DAY
కాపు, తెలగ, బలిజ, ఒంటరి
పెద్దలు, గురుతుల్యులు మరియు కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపకులు..
ఆకుల రామకృష్ణ గారికి
హృదయపూర్వక పుట్టినరోజు
JULY
23
శుభాకాంక్షలు


రంగాను భౌతికంగా మా నుంచి వేరుచేసి ఉండవచ్చు...
కాని ఆయన మాకు ఇచ్చిన స్ఫూర్తి మాత్రం అజరామరం....
వంగవీటి రంగాగారి 78వ జయంతి సందర్భంగా
నివాళులర్పిస్తూ...
రాబిన్‌హుడ్
'వంగవీటి రాధా'
కీ॥శే॥ వంగవీటి మోహన్‌రంగా గారు
(జూలై 4, 1947-డిశంబరు 26, 1988)
Yepuganti Yedukondalu
B.Sc, LLB, Din J, PGDCJ
SENIOR ADVOCATE, NOTARY,
Razole, Konaseema Dist, A.P.
Cell: 7396766341

# అల్లురామలింగయ్యగారు.. మరువలేని చిత్రాలు

(జూలై 31న 21వ వర్ధంతి సందర్భంగా.. నేను రచించిన "జీవితచిత్రం" పుస్తకం నుండి)



-చిల్లగట్టు శ్రీకాంత్ కుమార్
రచయిత, చరిత్రకారులు, గ్రంథకర్త.
హైదరాబాద్, సెల్: 9848478422

...పూలరంగడు, శ్రీకృష్ణావతారం, ఉమ్మడి కుటుంబం, కంచుకోట, పిన్ని, చిక్కడు-దొరకడు, రంగులరాట్నం, అసాధ్యుడు, బంగారు గాజులు, నేనంటే నేనే, నిండు సంసారం, నిండు హృదయాలు, ఉమా చండీగౌరీశంకరుల కథ, బాంధవ్యాలు, బాగ్దాద్ గజదొంగ, రాము, పాపకోసం, బ్రహ్మచారి, భాగ్యచక్రం, సుఖదుఃఖాలు, బంగారు పంజరం, బుద్ధిమంతుడు, కథానాయకుడు, మనుషులు మారాలి, మాతృదేవత, విచిత్ర కుటుంబం, ఆదర్శ కుటుంబం, వరకట్నం, అగ్నిపరీక్ష, ఆలీబాబా నలభై దొంగలు, కథానాయిక మొల్ల, సంబరాల రాంబాబు, కోడలు దిద్దిన కాపురం, ధర్మదాత, జై జవాన్, బాలరాజు కథ, పెత్తందార్లు, రెండు కుటుంబాల కథ.. 1970వ సంవత్సరం ముగిసే నాటికి తాను నటించిన చిత్రాల్లో ఎక్కువ గుర్తింపుని రామలింగయ్యకు సంపాదించిపెట్టిన చిత్రాలు...



'కథానాయకుడు' చిత్రంతో 'ముగ్గురు విలన్'ల సంప్రదాయానికి బలమైన నాంది పలికినట్లైంది. 'నాగభూషణం' తప్పనిసరి. తతిమ్మా ఇద్దరిలో రాజనాల, రామలింగయ్య లేకపోతే రామలింగయ్య, మిక్కిలినేని ఇలా ఓ కొత్త ట్రెండు మొదలైంది. దాంతో ఇలాంటి పాత్రలు సహజంగానే రామలింగయ్యను వెదుక్కుంటూ రాసాగాయి..

పాలకొల్లు వాస్తవ్యుడైన తన తోటి నటుడు, హాస్యచిత్రాల కథానాయకుడు అయిన 'చలం' (పూర్తిపేరు కోరాడ రమణాచలం, ఆంధ్రా దిలీప్‌గా సుప్రసిద్ధులు). నిర్మాతగా మారి 'రమణచిత్ర' అనే పతాకంపై అరోగ్యకరమైన చిత్రాల్ని నిర్మిస్తున్నాడు. తప్పనిసరిగా తనకూ ప్రాధాన్యతగల భూమికలు.. నేను కూడా ఏదో ఒకరోజు నిర్మాణరంగంలోకి అడుగుపెడతానా? ఏమో?! ఎక్కడైతే రూపాయి సంపాదించుకున్నామో అక్కడే రూపాయి ఖర్చు పెట్టాలి.. ఇలా సాగుతున్నాయి రామలింగయ్య ఆలోచనలు. రంగారావు గారి దర్శకత్వంలో కూడా నటించారు. అయితే రానున్న రోజుల్లో మరికొద్ది మంది దర్శకులు తన పూర్తి విశ్వరూపాన్ని ప్రపంచానికి తెలియజేసే దిశగా వస్తున్నారని, ఆసరికే పరిశ్రమలోకి వారు వచ్చేసారని కానీ రామలింగయ్యకు ఆ క్షణం తెలియదు..

ఒకరోజు 'వరకట్నం' షూటింగ్ జరుగుతోంది. ఆల్ ఆర్టిస్ట్స్ కాంబినేషన్ ఎన్‌టిఆర్, రాజనాల, రామలింగయ్య, సత్యనారాయణ మొత్తం అందరూ ఉన్నారు. ఫస్ట్‌షాట్ ఇంకా తీయలేదు. ఎన్‌టిఆర్. స్వీయదర్శకత్వంలో రూపొందుతోంది.

'వాహినీ రెండో ఫ్లోర్ పక్కనున్న పిట్టగోడ ఎక్కి తన పోర్షను కంఠతాపడుతున్నాడు రామలింగయ్య. అట్నుంచి వెళ్తున్న కైకాల సత్యనారాయణని కేకవేశాడు. 'ఏమోయ్ సత్యనారాయణా ఇలారా, ఇదిగో నా డైలాగులు అప్పచెప్పించుకో" అని.. సిపాయి కూతురు చిత్రంతో కథానాయకుడిగా ప్రవేశించి ఆ చిత్రం పరాజయం పొందడంతో సహాయ పాత్రలు, ఎక్కువ విలన్‌పాత్రలు వేస్తూ అప్పటికే సత్యనారాయణ పరిశ్రమ దృష్టిని ఆకర్షించిన ఆర్టిస్టు... 'శ్రీ కృష్ణావతారం'లో దుర్యోధనుడిగా, కుటుంబం తరువాత ఎన్‌టిఆర్ గారి నిర్మాణ సంస్థలో వరకట్నంలో మరో మంచి పాత్ర వేస్తున్నాడు.. 'సరే గురువుగారూ చెప్పండి' అంటూ రామలింగయ్య చేతిలోని డైలాగ్ పేపర్స్ తీసుకున్నాడు సత్యనారాయణ.. మొదటి డైలాగ్ గడగడ మంచి వాచకంతో అదరగొట్టేశాడు రామలింగయ్య.. 'బాగుంది.. రెండో డైలాగ్ చెప్పండి" అడిగాడు సత్యనారాయణ.

"సర్లే.. రెండో డైలాగ్‌పై రామారావు గారు షాట్ తీసేలోపు గ్యాప్ దొరుకుతుంది కదా అప్పుడు పట్టేస్తాను. ఈలోపు ఊరికే ఓసారి చదువుకుంటాను" అన్నాడు రామలింగయ్య. "సరే మీ ఇష్టం" వెళ్ళిపోయాడు సత్యనారాయణ. ఇంతలో అసిస్టెంట్ డైరెక్టర్ వినమ్రుడై రామలింగయ్య దగ్గరకొచ్చి.. "అయ్యా షాట్ రెడీ, పెద్దాయన రమ్మంటున్నారు" అన్నాడు. హుషారుగా ఫ్లోర్‌లోకి ప్రవేశించాడు రామలింగయ్య ఎన్‌టిఆర్ షాట్ కంపోజ్ చేశారు.. 'రామలింగయ్య గారు ఈ రోజు పెద్దవారైన మీ మీద ఫస్ట్ షాట్ తీద్దామనుకుంటున్నాం, రండి.. ఏదీ ఆ రెండో డైలాగ్, పెద్దది అది చెప్పండి కమాన్ క్లాపిన్" అన్నారు ఎన్‌టిఆర్.

ఒక్క క్షణం అర్థం కాలేదు రామలింగయ్యకి, ఆ రెండో డైలాగేమో తనకింకా పట్టుచిక్కలేదు, చెప్పకపోతే పెద్దాయనకి కోపం వస్తుంది. సర్లెమ్మని ఊకొట్టారు. రామారావు గారు యాక్షన్ చెప్పడం, రామలింగయ్య రెండు వాక్యాలు చెప్పి 'అమ్మామ్మా' అనడం. కట్.. కట్.. కట్.. కట్. అని ఎన్‌టిఆర్ కట్ చెప్పడం, ఒకటి రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది.. ఎనిమిది టేకులు తిన్నా 'ఒకే' కాలేదు. ఎన్‌టిఆర్‌కి కోపం వచ్చేస్తోంది, కాదు వచ్చేసింది, అయినా తమాయించుకుంటున్నారు.

'ఒకే రామలింగయ్యగారు రిలాక్స్ అవ్వండి, టైమ్ తీసుకోండి, అప్పుడే తీస్తాను షాట్..' అంటూ కుర్చీలో కూర్చుని కళ్ళు మూసుకున్నారు. ఓ 'పావుగంట' సేపు ఆ 'డైలాగ్'తో యుద్ధం చేశాడు రామలింగయ్య, తర్వాత ఇక పర్లేదనుకుని 'రెడీ' కావడం, ఎన్‌టిఆర్ షాట్ తీయడం ఒకే కావడం చకచకా జరిగిపోయాయి. ఎన్‌టిఆర్ ఆశ్చర్యపోతూ "ఏం రామలింగయ్య గారూ ఇందాకా ఏమైంది మీకు? ఇప్పుడింక పర్‌ఫెక్ట్‌గా పాత్రలోకి వెళ్ళిపోయారు" అన్నారు కోపాన్ని మరిచిపోతూ..

"బ్రతుకు జీవుడా!" అనుకున్నారు రామలింగయ్య. పాత్ర తనని

ఆక్రమించుకోకపోతే, సంభాషణలపై పట్టు చిక్కకపోతే ఇలాగే అవుతోంది. ఆ రెండింటిపై 'అధికారం' ఒక్కసారి వస్తే చాలు చెలరేగి పోవచ్చు. ఈ మార్పు తనకు తెలుస్తోంది.. మధ్యాహ్నం 'లంచ్ బ్రేక్' తరువాత కాస్సేపు 'కునుకు' తీయడం రామలింగయ్య అలవాటు, అయితే భోంచేశాక కునుకు తీయకుండా తన డైలాగులు కంఠతా పడుతున్న రామలింగయ్యని చూసి సత్యనారాయణ ఆశ్చర్యపోయాడు.. దర్శకుడ్ని నొప్పించడం ఇష్టం లేదు రామలింగయ్యకి..

అప్పటికే పద్మనాభం, చలం, రాజబాబు, రమాప్రభ, గీతాంజలి ప్రధానంగా హాస్యచిత్రాల్లో బాగా రాణిస్తున్నారు. పద్మనాభం తన సహనటుడే అయినా స్టార్‌కమెడియన్. పద్మనాభం, గీతాంజలి జంట ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. మారుతున్న తరం అభిరుచులకు అనుగుణంగా పద్మనాభం కూడా నిర్మాణ సంస్థ నెలకొల్పి ఉత్తమ చిత్రాలను అందిస్తున్నాడు. చలం అప్పటికే నిర్మాత.. రాజబాబు, రమాప్రభ జంట ప్రేక్షకుల్ని ఉర్రూతలూగిస్తోంది. అయితే వీరితో పాటు 'రామలింగయ్య' తప్పనిసరిగా ఉండాలి. ఉండి తీరాలి..

వాల్‌పోస్టర్‌పై రాజబాబు, రమాప్రభలతో పాటు అల్లురామలింగయ్య కనిపిస్తే చాలు 'హాళ్ళు' నిండిపోయేవి. రమాప్రభ రామలింగయ్య కూతురిగా నటిస్తే 'రాజబాబు' అల్లుడు, రాజబాబు కొడుకుగా నటిస్తే రమాప్రభ కోడలు ఇలా 'సెపరేటు కామెడీ ట్రాక్'లు తయారయ్యేవి. అయితే ఇవి 'సెపరేటు' అనిపించేవి కాదు. కథలో అంతర్భాగంగా ఉండేవి. అల్లు రామలింగయకు రమాప్రభ కూతురైతే 'రాజబాబు'కు తల్లిండ్రులుగా రావికొండలరావు, రాధాకుమారి దంపతులు వేసే వాళ్ళు. వాళ్ళూ వీళ్ళూ తరువాతి చిత్రాల్లో అటుఇటుగా మారేవారే కాని 'హాస్యం' మాత్రం టన్నులకొద్దీ దొరికేదీ...

బాపు దర్శకత్వంలో 1967 సంవత్సరంలో విడుదలైన 'సాక్షి' చిత్రం ఘనవిజయం సాధించింది.. ఈ సినిమలో బాలనటుడిగా 'అల్లు వెంకటేశ్వరరావు' పరిచయమయ్యాడు.. 'రామలింగయ్య' చిన్న కొడుకైన వెంకటేశ్వరరావు సరిగ్గా తను ఏ వయస్సులో అయితే నటన పట్ల, నటించడం పట్ల మక్కువ ప్రదర్శించాడో ఆ వయస్సులోనే ఆ ఆసక్తిని కలిగి ఉండడం రామలింగయ్యకు ఆనందం కలిగించినా పైకిమాత్రం 'క్రమశిక్షణ' అనే తన ఆయుధాన్ని మాత్రం పక్కన పెట్టేయ్యలేదు. పెద్దకొడుకు అరవింద్‌బాబు 1951వ సంవత్సరంలో పుట్టాడు. తాను జైలులో ఉండగా తనకి 'పుత్రోదయం' కలిగిందని తెలిసి రామ లింగయ్య సరదాగా 'జైలు పుత్రుడు' అని పిలుచుకునే వారు. అరవింద్ బాబు తొమ్మిదో తరగతి వరకూ ఎలాగైనా లాక్కొచ్చాడు కానీ పదోతరగతి నుండి పట్టుదల హెచ్చింది. బాగా చదువుకొంటున్నాడు. పినిశెట్టి శ్రీరామమూర్తి గారబ్బాయి రవిరాజా పినిశెట్టి, లోక్‌సింగ్ (తర్వాత సుప్రసిద్ధ ఛాయాగ్రాహకులు), కె. మురళీమోహన్‌రావు (తర్వాత దర్శకులు) కైకాల నాగేశ్వరరావు (సత్యనారాయణ గారి తమ్ముడు, రమాఫిలింస్ అధినేత) వీళ్ళంతా దాదాపుగా ఒకే బ్యాచ్, సమకాలికులు అని చెప్పొచ్చు. పరిశ్రమలో ఇంచుమించు ఒకేసారి కెరీర్ ఆరంభించిన వాళ్లు.. వీరు కాకుండా అరవింద్‌బాబుకి మంచి స్నేహితుడున్నాడు. అరమరికలు లేని స్నేహం వీరిది. వాలిశెట్టి రామారావు అని 'రామలింగయ్య' సహనటుడైన వాలిశెట్టి కోటేశ్వర నాయుడు గారబ్బాయి.

ఇప్పుడు 'అల్లు వెంటేశ్వరరావు' సాక్షిలో నటించడం, సాక్షి సంచలనం సృష్టించండం జరిగాయి. తర్వాత 'బాపు' బుద్ధిమంతుడు తీశారు. నాగభూషణం ఉంటే రామలింగయ్య ఉంటాడు కాబట్టి రామలింగయ్య వేషం అలా ఖారారైంది. బాపు షాట్ డివిజన్‌లో ప్రత్యేకశైలి కనబరుస్తారు. అందుకే చెంపల మీద, కనుబొమ్మలపైనా సగం కనిపించే ముఖం ఇలా ఉంటాయి షాట్స్.. అలాంటి షాట్స్ ఒకటి రామలింగయ్యపై కంపోజ్ చేశారు. 'యాక్షన్' చెప్పారు బాపు...

తన చెంపమాత్రమే ప్రధానంగా కనిపిస్తోందని పసిగట్టి 'ఫేస్‌కవర్' అయ్యేలా పొజిషన్ మార్చుకున్నాడు రామలింగయ్య.

కట్ చెప్పారు బాపు..

'రామలింగయ్య గారూ మీ ముఖమంతా అక్కర్లేదు. మీ చెంప చూసే భాగ్యం లేదా అండీ మన ప్రేక్షకులకి" అని అన్నారు..

వెంటనే రామలింగయ్య తననితాను సరిచేసుకున్నాడు. నేను డైరెక్టర్స్ ఆర్టిస్టుని.. మట్టి ముద్దని అందమైన బొమ్మగా మలిచేది దర్శకుడే. దర్శకుడు చెప్పినట్టు చెయ్యాలి.. అంతే కాదు 'బాపు' చేసిన సూచనతో 'తెలుగు సినిమా' సాంకేతికంగా నవీన పంథాలో వెళ్ళే రోజులు కూడా మొదలయ్యాయని అర్థం చేసుకున్నాడు..

కె.ఎస్. ప్రకాశరావు గారి దర్శకత్వంలో కృష్ణంరాజు హీరోగా తయారైన 'సుప్రభాతం' చిత్రంలో తొలిసారిగా 'నిర్మలమ్మ'తో కలసి నటించాడు. తానూ, నిర్మలమ్మా భార్య భర్తలుగా నటించారు. చిత్రం విడుదలై పరాజయం పాలైంది కానీ రామలింగయ్య, నిర్మలమ్మ జంట బాగుందనీ, వీళ్ళ మీద మరో నాలుగు సన్నివేశాలుంటే చిత్రం విజయవంతమయ్యేదని విమర్శకులు అభిప్రాయపడ్డారు. అయితే తెలుగు సినీ పరిశ్రమలోని దర్శక, రచయితలు వెంటనే ప్రతిస్పందిం చలేదు. చూద్దాం లెమ్మన్నారు..

1971వ సంవత్సరం మొదలు రామలింగయ్య జీవితంలో అనేకానేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. తీరిక దొరకితే పాలకొల్లు వెళ్ళి నాటక సమాజాల వాళ్ళతో కలసి నాటక ప్రదర్శనలివ్వడం క్రొత్త ఉత్సాహాన్నిస్తోంది.

కె. బాలచందర్ దర్శకత్వంలో 'బొమ్మా బొరుసా?'తో పాటు, ఇతర దర్శకుల చిత్రాలు నిండు దంపతులు, చెల్లెలి కాపురం, అమాయకు రాలు, పవిత్ర బంధం, బుల్లెమ్మ బుల్లోడు, కాలం మారింది, మహ్మద్‌బీన్ తుగ్లక్, విచిత్రబంధం, బడిపంతులు, భార్యాబిడ్డలు, పండంటి కాపురం, అందాల రాముడు, డబ్బుకు లోకం దాసోహం, గాంధీ పుట్టినదేశం, గంగ మంగ, దేవుడు చేసిన మనుషులు, నేరము-శిక్ష, శారద, మీనా, నిండుకుటుంబం, బంగారు బాబు, దేశోద్ధారకులు ఎంతో మంచి పేరుని సంపాదించి పెట్టాయి. ఆదుర్తి సుబ్బారావుగారు, కె.విశ్వనాథ్ తప్పకుండా మంచి పాత్రలిస్తూనే ఉన్నారు. విశ్వనాథ్ చిత్రంలో రామలింగయ్య ఉంటే 'ఆత్మగౌరవం'లోని పాత్రతో పోల్చుకోవడం కూడా ప్రేక్షకులకు పరిపాటి అయ్యింది. దాంతో విశ్వనాథ్‌గారు రామలింగయ్యగారి పాత్ర చిన్నదైనా, పెద్దదైనా జాగ్రత్త తీసుకుని మలిచేవారు.. **(సశేషం)**

# శేఖరులు, సాహసకుబేరులు

## (కుబేర సినిమా 150 కోట్లు గ్రాస్ వసూలు చేసిన సందర్భంగా)

**సినీ** రంగంలో రజతోత్సవం జరుపుకుంటున్న ఆత్మీయుడు శేఖర్ కమ్ముల 'కుబేర' టీజర్ చూడగానే మా చిన్నప్పుడు బెల్లం కాసే వాళ్లు పాకం మధ్యలో రంగున పళ్ళానికి కొట్టే పిల్లల ఉడుకు బెల్లం తాయిలం అంత ఊరించింది. అపుకోలేక మొదటిరోజు మొదటాటకే మా అబ్బాయి తేజ వెంటబడి హాల్లోకి చేరాం.

తెలుగు సినిమా అంటేనే మసాలా ఎక్కువ కూర తక్కువ. 'కుబేర' సినిమా గడిచేకొద్ది మసాలా వాసన తగలకపోగా, స్విట్జర్లాండ్, ప్యారిస్ లోకేషన్లు లేవు. కాస్ట్యూమ్స్ ఛేంజ్ పాటల్లేవు, కనీసం ఐటం సాగూ లేదు. హీరోయిన్ జఘన తలంపై కాంగో డ్రమ్స్ లేవు. హీరోల వరస నరుకుళ్ళు, కొడితే కరెంట్ వైర్లకు తగిలే శివకాశి ఫైర్ వర్క్స్ లేవు. ఇవేమీ లేకపోగా మన్మధుడు, కింగ్ నాగార్జునను డీ గ్లామరస్‌గా ఫక్తు ఫ్యామిలీ మ్యాన్ (కనీసం కింగ్ ఫ్యాన్స్ అంటే కించిత్ భయం లేకుండా) స్థాయికి దించేశాడు. ఇది చాలదన్నట్టు గ్లామర్ గర్ల్ రష్మిక ముఖానికి పావుసేరు ఆముదం పామేసి 'రాజా' మాయలోపడి లేచిపోయేంతగా మార్చేశాడు. పోన్లే పాపం అని ఓపికతో చూస్తున్నాం కదా అని మరింత స్పీడు పెంచి ఏకంగా బిచ్చగాడినే హీరోని చేసేశాడు. సినిమాలో పావు భాగం గార్బేజ్ గుట్టలో తీయడం, నేషనల్ క్రష్‌ని చెత్తబుట్టలో క్రష్ చేసి దొర్లించడం నిజంగా దుస్సాహసమే. యాభైల్లో పడ్డ శేఖర్ సినీ రంగంలో ఇరవై ఐదేళ్లు నిండిన సాహసబాలుడే. సామాజిక బాధ్యతను, విలువల్ని మరువని ధీరుడే.

వాస్తవానికి 'కుబేర' సినిమా కథలో ప్రత్యేకత ఏమీ లేదు. అనునిత్యం మన నిజ జీవితంలో ప్రస్తుతం అన్నీ దేశాల్లో జరుగుతున్నదే. ఒక దేశంలో ఎలానో మస్కా అయితే మరో దేశంలో కంబానీలో, వదానీలో. Just names change, modus operandi same.. రాజకీయ నాయకుల, అధికారుల క్రూరమైన స్కాములు చెప్పడంలో ఫ్రెష్నెస్, సంభాషణల్లో పట్టు శేఖర్ మాత్రమే ఇవ్వగల వేల్యూ ఎడిషన్. సినిమా ఆరంభంలో లక్ష కోట్లకు ఆయిల్ అమ్మే డీల్ క్లైమాక్స్‌లో తారుమారైతే చివరకు ఆవు వ్యాసంలా మళ్లీ లక్ష కోట్లు ఇవ్వండి మీకంతా ఇచ్చేస్తాం అని సిద్దప్ప అనడం 'కనకపు సింహాసనమున శునకమును కూర్చుండ బెట్టిన వెనకటి గుణమేల మాను' అన్న సుమతీ శతకకారుడ్ని గుర్తు చేస్తుంది.

సినిమాలో బిచ్చగాడి పాత్రలో అత్యంత సహజంగా జీవించిన ధనుష్ (దేవ) పాత్ర నాజీ concentration క్యాంప్ నుంచి బయటపడి 'జీవితం జీవించడం కోసమే' అని.. తన The Meaning of life పుస్తకంలో విక్టర్ ఫ్రాంకెల్ చెప్పిన జీవిత సత్యాన్ని ధ్వనింపచేస్తుంది. దేవ rustic innocenceను చివరి వరకు అలాగే కాపాడుకుని సాటి బిచ్చగాడి అంత్యక్రియలు కట్టెలతో జరగాలనడంలో, నేను చనిపోయిన పర్వాలేదు దేశంలో బిచ్చగాళ్ల జీవితం బాగుపడాలని తాపత్రయ పడటంలో అది మరిత హైలైట్ అయ్యింది.



నారాయణ మంత్రం నలుగురికి చెప్తే నరకానికి పోతావన్న గురువు మాటలు లెక్కపెట్టని సమతావాది. శ్రీ రామానుజాచార్యులను దేవాకి ఆదర్శం చేసిన శేఖర్ కమ్ముల కు kudos. బిచ్చగాళ్ళకు వేషం మార్చి తీసుకెళ్ళినపుడు pristine innocenceతో 'మా కిడ్నీలు, వేళ్ళు తీసేసుకుంటారా సార్' అని అడగటం మన కమర్షియల్ సమాజం సామాన్యులను సైతం ఏ మేరకు కండీషనింగ్ చేసేసిందో తెలుస్తుంది. బిచ్చగాళ్ళను తమ పని అయ్యేవరకు పందెం కోళ్లను జీడిపప్పు పెట్టి మరీ మేపినట్లు వాళ్లకు బిర్యానీలు పెట్టించడం స్వార్థ కారుణ్యమే. నాగరికత వెర్రితలలు వేస్తున్న ఈ కాలంలో ఆగర్భ శ్రీమంతుల అద్దె గర్భాలు మోసే గర్భ దరిద్రులను (వారు మోస్తున్న రిచ్‌కిడ్స్ డెలివరీ అయ్యే వరకు) అపురూపంగా చూసుకోవడం స్వలాభం కోసమే.

CBI ఆఫీసర్ దీపక్ పాత్రగమనం చూస్తే గోపిచంద్ రాసిన ప్రఖ్యాత నవల అసమర్థుని జీవయాత్రలోని మొదటి వాక్యమే గుర్తొస్తుంది. 'సీతారామారావు జీవితం విచిత్రమైంది. ఉన్నత శిఖరాగ్రం నుంచి స్వచ్ఛమైన జలంతో భూమి మీద పడి, మలినాన్ని కలుపుకొని, మురికి కూపంలోకి ప్రవహించే సెలయేటిని జ్ఞప్తికి తెస్తుంది' నిజాయితీ పరుడైన దీపక్ జైలు పాలై వ్యవస్థ మీద నమ్మకం పోయి నిస్సహాయతతో బలహీన క్షణాన తప్పుదారి పడతాడు. కొంత దూరం ప్రయాణించిన తర్వాత తన తప్పు సరిదిద్దుకోవాలనుకుంటాడు. దీపక్ మానసిక సంఘర్షణలో చివరకు మానవత్వం, మంచితనమే జయిస్తుంది. If you move away from your true self, you will suffer more అనే వాస్తవానికి దీపక్ పరివర్తనే కారణం. ఇటువంటి పాత్రను నాగార్జున అంగీకరించి మెప్పించడం గొప్పే, వీల్‌చైర్‌కు పరిమితమైపోయిన పాత్రకైనా ఊపిరులూదే మరో సాహిసి నాగ్.

సినిమా క్లైమాక్స్‌లో దేవాకు చిన్నతనంలో అండగా నిలిచిన ఓబులేసన్నను నేనే అని హామీ ఇచ్చి కాపాడటం పశ్చాత్తాప హృదయంతో తను నమ్ముకున్న వాళ్లకోసం ప్రాణాలు అర్పించేంతగా పరిణితి చెందడమే.

రష్మిక మిడిల్‌క్లాస్ అమ్మాయిగా బాగా కుదురుకుంది. దేవా పట్ల పెరుగుతున్న కోపం, అసహనపు షేడ్స్‌ను బాగా పలికించింది. ఇంత

క్రైసిస్‌లో హ్యాండ్ ఇచ్చిన 'రాజా' ను మరువని సమీర అమాయకపు జీవే. శేఖర్‌కమ్ముల మెగాస్టార్ చిరంజీవికి మెగా ఫ్యాన్. అందుకే 'చూడాలని ఉంది'లో వెర్రిబాగుల సౌందర్య 'కోడి' రక్తంతో ప్రేమలేఖ రాసిన తన ప్రియుడురాజు గురించి చెప్తే.. మన శేఖర్ అదే రాజును సమీరకు కొనసాగించారు. దేవాతో ఉండలేక, అతని మానాన అతన్ని వదల్లేక మథనపడటం ఆమె మంచితనమే. సమీర ఓల్డ్ మాంక్ కోడ్ చెప్పి తాళం అడగ్గానే సెక్యూరిటీ వాడు పిచ్చి చూపులు చూడటం, రాజు కోసం కొన్న పెళ్ళి డ్రెస్ దేవాకు ఇచ్చేయడం, కుబేరుడు బిచ్చమెత్తుకుంటూ లాఠీ దెబ్బలు తినడం సినిమాలో ట్రాజీ కామెడీలు.

ఎక్కడి నుంచి పట్టుకొచ్చాడో కాని 'కుబేర' విలన్ చాలా గ్లామరస్, వాడి బుద్ధి మాత్రం మమ్ముల్ని అడగొద్దు. సినిమా చూస్తే మీకే అర్థమవుతుంది. వాడికి మనిషి ప్రాణాలంటే నథింగ్, కొంతమంది పోతే dead weight పోయినట్లు దేశానికి బరువు తగ్గుతుంది అని నమ్మేరకం. వాడు ఎలాంటి జాలి, దయ, కరుణ లేని కరుడు కట్టిన క్యాపిటలిస్ట్. పాపం వాళ్ళ నాన్నమాత్రం వింటేజ్ విలన్. తప్పు చేస్తున్నా, కొంత పాప భీతితో, భయంతో మాటిమాటికి వెంకన్నకు వజ్రాల కిరీటం లంచంగా బంపర ఆఫర్ ఇవ్వచూపుతాడు.

మంత్రి సిద్ధప్పకు విలన్స్‌తో మాట్లాడేప్పుడు ప్రెస్, మీడియా, రాబోయే ఎలక్షన్లే సమస్య కానీ పోయే ప్రాణాలు, దేశ సంపద మీద ఏ మాత్రం దృష్టిలేదు. విలన్‌బాబు with more advanced featuresతో పాపం, పుణ్యం, నరకం, దయ వంటి గుణాలు డిసేబుల్ చేసేసిన వెర్షన్, తండ్రి, కొడుకుల పాత, కొత్త విలనీల కాంట్రాస్ట్ చాలా బాగుంది.

DSP సంగీతం అద్భుతం. గుడిలో అన్నమయ్య కీర్తనలు, బొంబాయి మసీదులో సూఫి పాటలు, మేడ మీద నుండి దేవా తాడు లేకుండా బంగి జంపింగ్ చేసేప్పుడు 'నడిపించు నా నావా నడిసంద్రమున దేవా' క్రైస్తవ కీర్తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సెక్యులర్‌గా వినిపించి వందకి వంద స్కోర్ కొట్టేశాడు. సినీ విశ్వకర్మ తోట తరణిగారు ఇంద్రజాలంతో ఏది గుడో, ఏది సెట్టింగో తెలియనంత భ్రమలో పడేసారు. గోడమీద రక్షితి రక్షితః అర్యోక్తి బిచ్చగాళ్ళ సంభాషణకు మ్యాచింగ్ బ్యాక్ డ్రాప్.

'కుబేర'లో శేఖర్ కమ్ముల ప్రతిపాదించిన జీవిత సత్యాలు.. దురాశ దుఃఖానికి చేటు, కృతజ్ఞత గొప్పగుణం. దేవుడికి వజ్రాల కిరిటాల లిచ్చినా విలన్లకు వర్కౌట్ అవ్వదు. దీపక్ జీవితం స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహ, Be true to yourself to be happy and peaceful. ఇవి చాలవా అండీ కుబేర మంచి సినిమా అనడానికి! నిడివి కాస్త ఎక్కువ అనిపించడం ఒక్కటే నాకు అనిపించిన చిన్న లోపం.

ఆకలి రాజ్యం సినిమాలో కమలహాసన్ తన ఫోటో గార్బేజ్‌లో వెదుక్కుని చెత్తలో దొరికిన చిత్రరత్నం అన్నట్లు కుబేర నిజంగానే చెత్త నుండి మలిచిన చిత్రరాజమే.

గడ్డం పెంచేసుకుని, ఆరేడు కేజీల బరువు తగ్గి మరీ (అసలే శేఖరులు ఫెదర్ లైట్) సాహసం సేయరా రాకుమారి సిద్దిస్తుందన్నంత intense passionతో 'కుబేర' తీస్తే, రాకుమారి సిద్ధించకపోయినా బుద్ధి వికసింప చేసుకునేందుకైనా మనం ఒక చూపు చూస్తే పోలా!

**–వంగల హర్షవర్ధన్,** హైదరాబాద్, సెల్: 9949992880

# కూటమి ప్రభుత్వం స్వర్గీయ రంగాగారి పేరును ఒక జిల్లాకు పెట్టాలి

**జూలై** 4 రంగాగారి 78వ జయంతి.. అంటే దేశంలోనే అత్యధిక విగ్రహాలు సుమారు మూడు వేలు ఉన్నటువంటి నాయకుడు స్వర్గీయ రంగా గారు. ఇంకా పెడుతున్నారు. ఆయన్ని ఇన్ని కోట్లమంది అభిమానిస్తున్నారంటే అది చిన్న విషయం కాదు. అంతటి నిస్వార్థపరుడు ప్రజాసేవకుడు ప్రజల కోసం పోరాడే నాయకుడు నిజాయితీపరుడు నేటి ఎమ్మెల్యేల్లో ఎవరూ కానరారు. బడుగు బలహీన వర్గాలకు పేద వర్గాలకు ఇళ్ళస్థలాలు కోసం పోరాడుతూ ఆయన మరణించారు. పేద ప్రజలకు న్యాయం చేయడానికి ఆయన అరాచక శక్తులతో పోరాడారు. నేటి కాలంలో కోట్ల మంది అభిమానించే నాయకులు ఎవరూ లేదు. వున్నా ఒకరోఇద్దరో ఉంటారు. అదీ మెగా ఫ్యామిలీ హీరోస్‌లో వున్నారు. పవన్‌ను కూడా కోట్లమంది యువత అభిమానిస్తున్నారు. కాబోయే సిఎంగా చూస్తున్నారు. స్వర్గీయ రంగా గారిని కోట్ల మంది అభిమానిస్తున్నారంటే ఆయన ప్రజాసేవాతత్ప రతను, ప్రజలకోసం పోరాడే తత్వాన్ని, నిజాయితీని, మచ్చలేని వ్యక్తిత్వాన్ని చూసి. తెలుగు రాష్ట్రాల్లో ఆయనకు ఉన్నన్ని విగ్రహాలు ఏ నాయకుడికి లేవు. అలాంటి నాయకుడిని గౌరవించవలసినటు వంటి అవసరం ప్రభుత్వంకి ఉంది. అంతేకాదు రంగాను గుర్తించవల సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కృష్ణాజిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కొత్త జిల్లాలు వచ్చాయి. రంగా పేరును వాటికి పెట్టడం సముచితంగా ఉం టుంది. ఇది కోట్ల మంది ప్రజల ఆ ఆకాంక్ష. ఆ కాంక్షను గుర్తించవ లసిన అవసరం గౌరవించవలసిన అవసరం పాలకులపై ఉంది. కృష్ణా జిల్లాలో ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టాలి. అలాగే కృష్ణా జిల్లాలో అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయనపేరు పెట్టి గౌరవించాలి. అలాగే కాపులకు సంబంధించినటువంటి సంక్షేమ పథకాల పేర్లకు కూడా రంగా గారి



పేరు పెట్టాలని మేము కోరుకుంటు న్నాం. నేటి కాలంలో ఈ దేశంలో కోట్ల మంది అభిమానించే ఫాలోయర్స్ గల ఎమ్మెల్యే ఎక్కడ కూడా కనిపించదు. రూపాయి కూడా అవినీతి లేని నిజాయితీగల నాయకుడు ఆయన. కాపుల సంక్షేమ పథకాలకు, కృష్ణాజిల్లాలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు, కృష్ణాజిల్లాలో ఒక కొత్త జిల్లాకు ఆయన పేరు పెట్టాలని కాపు సామాజికవర్గం, ప్రజలు కోరుకుంటున్నారు. ఇది కోట్ల మంది కాపుల ఆకాంక్ష.

**–వంగవీటి అభిమానులు, ఏ.పి & తెలంగాణ**

# కాకినాడలో 'సానా' కాంపౌండ్‌లో గోదావరి జిల్లాల టిడిపి కాపు నాయకుల సమావేశం..

ఇటీవల కాకినాడకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు ఆహ్వానం మేరకు విచ్చేసిన వంగవీటి మోహన్‌రంగ తనయుడు వంగవీటి రాధాని భారీ గజమాలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు వంగవీటి అభిమానులు. అనంతరం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల యందలి కొందరు ప్రజాప్రతినిధులు మరియు టిడిపి నాయకులతో కీలక సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరపుల సత్యప్రభరాజా, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఆకుల రామకృష్ణ (కొత్తపేట), అమలాపురం టిడిపి నాయకులు మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్, అల్లాడ సోంబాబు, తోట నవీన్, మొటుకూరి వెంకటేష్ (తుని), వాసిరెడ్డి యేసుదాసు (కాకినాడ రూరల్), ఆరేటి ప్రకాష్ (భీమవరం), చిక్కాల గణేష్ (అమలాపురం), గంధం పల్లంరాజు



## 'రాధా'కు మేలు చేకూరుతుందా..?



(అమలాపురం), రాయపురెడ్డి రాజా (రామచంద్రపురం), యర్రా వేణుగోపాల్ నాయుడు (రాజమం డ్రి), ఎస్.ఎస్.రాజా, అల్లాడ శరత్ (అమలాపురం) మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన పలువురు ముఖ్యమైన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఈ సమావేశం ద్వారా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో టిడిపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకుల ఐక్యత మరియు సమన్వయం అవసరమని సానా సతీష్‌బాబు పేర్కొన్నారు. అలాగే, ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి పార్టీ నాయకులు కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

**కానీ మీటింగ్ ఎజెండా వేరేనని చాలామంది చెవులు కొరుక్కుంటున్నారు.. లోగుట్టు పెరుమాళ్ళకెరుక!**

**-మా ప్రతినిధి, కాకినాడ**

# కోనసీమలో ఐటి అకాడమీ

**త**నమాతృభూమికి సేవచేయాలనే సంకల్పంతో అమెరికాలో నివసిస్తున్న ఫ్లెక్సీ వ్యాన్ సిఐఓ చిక్కాల విద్యాసాగర్ 'మనకోసం మనం' పేరుతో ఐ.టి. రంగంలో యువతకు ఉపాధి కల్పించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు కోనసీమ జిల్లాలో సాఫ్ట్‌వేర్ డవలెప్‌మెంట్, ఐటి సర్వీసులు మరియు శిక్షణ అకాడమి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇటీవల కోనసీమ జిల్లా కలక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఆర్. మహేశ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ టి.శాంతి, పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకుడు శివరామ ప్రసాద్ తదితరులతో కలసి చర్చలు జరిపారు.

**1000 మందికి ఉద్యోగాలు ఇవ్వటమే లక్ష్యం..**

ఈ అకాడమీ రూ. 35 కోట్ల అంచనా వ్యయంతో మూడు సంవత్సరాల్లో 1000 మందికి శిక్షణ, ఇంటర్న్‌షిప్, ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఏర్పాటువుతుందని కలెక్టర్ తెలిపారు. ఇది స్థానిక యువతకు ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. సి.ఐ.ఓ. గా ఉన్న చిక్కాల విద్యాసాగర్ స్వదేశానికి సేవచేయాలన్న ఉద్దేశ్యంతో ముందుకు వచ్చినట్లు తెలిపారు.



**భూమి కేటాయించేందుకు కలెక్టర్ హామీ :**

ఈ శిక్షణ అకాడమి ఏర్పాటుకు సుమారు 5 ఎకరాల స్థలాన్ని జిల్లాలోనే కేటాయించవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు జిల్లా యంత్రాంగం తగిన సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏ.పి.యల్. సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ చిక్కాల శ్రీనివాసరావు అకాడమి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. చిక్కాల విద్యాసాగర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వగతిస్తూ కోనసీమ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**-జనపరెడ్డి సురేష్,** అమలాపురం, సెల్: 9989123333

# వంగవీటి మోహన్ రంగా ఆశయ సాధన కోసం యువత పునరంకితం కావాలి.. రాజ్యసభ సభ్యులు 'సానా'

ఇటీవల పెద్దాపురం నియోజకవర్గంలోని జి. మేడపాడులో రంగా మిత్రమండలి ఆధ్వర్యములో వంగవీటి మోహన్‌రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగవీటి రాధాతో కలిసి సానా సతీష్‌బాబు పాల్గొని, వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో సానా సతీష్‌బాబు మాట్లాడుతూ, యువత అన్ని రంగాల్లో రాణించి, వంగవీటి మోహన్‌రంగా ఆశయసాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, గ్రామస్థులు, రంగా యూత్ సభ్యులు పాల్గొన్నారు.




# చలమలశెట్టిని అభినందించిన పార్లమెంటు సభ్యులు 'బాలశౌరి'



జూన్ 25న మచిలీపట్నం కృష్ణ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో గ్రీన్‌కో అధినేత చలమలశెట్టి అనిల్ కుమార్ గౌరవ డాక్టరేట్ స్వీకరించిన సందర్భంగా మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి శుభాకాంక్షలు తెలియజేసారు. గ్రీన్‌కో సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు. స్వయంగా స్నాతకోత్సవంలో పాల్గొని పలువురు ప్రముఖులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యాశాఖామాత్యులు నారా లోకేష్, కార్మికశాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్, మాజీమంత్రివర్యులు బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు. బాలశౌరి, చలమలశెట్టిలు మచిలీపట్నం ప్రాంతానికి చెందినవారే కావడం గమనార్హం.

# ప్రసాద్ పథకంలో అన్నవరం ఆలయ అభివృద్ధి-కాకినాడ ఎంపి ఉదయ్ శ్రీనివాస్

దేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ ప్రదేశాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకం అమలు చేస్తోంది. దీనిద్వారా కాకినాడ జిల్లాలోని అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 25.32 కోట్లు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని కాకినాడ ఎంపి ఉదయ్‌శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నిధులతో ఆలయ పరిసరాల్లో.. అన్నవరం కొండపై నూతన అన్నదాన కాంప్లెక్స్ నిర్మాణం, క్యూ కాంప్లెక్స్ అభివృద్ధి రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఈ-వాహనాలు ఏర్పాటు, సేవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం మరియు భక్తులు సౌకర్యార్థం మరింత మెరుగ్గా సౌకర్యాలు కల్పించడం తదితర పనులకు సంబంధించిన టెండర్లను వచ్చేవారం ఖారారు చేయనున్నారని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ టెంపుల్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు.



# కళా వెంకట్రావుగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్లమెంటుసభ్యులు 'కలిశెట్టి'

జూలై 12న టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు జన్మదినం సందర్భంగా విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆరోజు పెనుబర్తి కె.ఎ.ఆర్. ఫంక్షన్‌హాల్ నందు వారిని మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కలిశెట్టి రాకతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా వెంకట్రావుగారితో తనకున్న అనుబంధాన్ని కలిశెట్టి గుర్తుచేసుకున్నారు. అశేష అభిమానుల హర్షధ్వానాలమధ్య వెంకట్రావుగారు కేక్ కటింగ్ చేసారు.





# కాపు వధూవరుల ఉచిత పరిచయ వేదిక

(కాపుమిత్ర మాసపత్రికకు అనుబంధం)

## వధువు కావలెను

1. నున్న వారి అబ్బాయికి
   కాపు, 32y, 5.9", B.Tech Software Engineer (capgemini) LPA 10
   హైదరాబాద్, సెల్: 9441463388
2. కరిమిశెట్టి వారి అబ్బాయికి
   కాపు, 28y, 5.9", BBM Service TL at BMW, Mangalagiri, LPA 8
   విజయవాడ, సెల్: 7981381779
3. అరుల వారి అబ్బాయికి
   తెలగా, 20y, 5.10", B.Tech, Technical Architecural Lead LPA 24, Neev Systems.
   హైదరాబాద్, సెల్: 9494943728
4. వేరావారి అబ్బాయికి
   కాపు, 38y, 5.9", Exam in charge, Govt. Degree College LPA 9
   తణుకు, సెల్: 9494913167
5. వీరం వారి అబ్బాయికి
   తెలగా, 34y, 5.5", B.Tech, Business Analist working in MNC
   హైదరాబాద్, సెల్: 9474352233
6. తుమ్మల వారి అబ్బాయికి
   కాపు, 35y, 5.6", B.Tech, LLB, Practice as Advocate in High Court of Telangana Dist. Court
   హైదరాబాద్, సెల్: 9885879759
7. పాటీండి వారి అబ్బాయికి
   కాపు, 26y, 6.0", Software Systems TCS, Bangalore
   కాకినాడ, సెల్: 7207245608
8. సిద్ధి వారి అబ్బాయికి
   కాపు, 29y, 5.10", MBA, Finance, Union Bank of India customer service association LPA-8
   కాకినాడ-సెల్ : 9849681252
9. కాకులపాటి వారి అబ్బాయికి
   కాపు, 28y, 5.8", B.Tech Persistant Systems, Working in HYderabad, LPA-24 Cell: 9010068840

## వరుడు కావలెను

1. పిట్టల వారి అమ్మాయికి
   తెలగా, 25y, 5'5", CA qualified CS, LPA 25
   హైదరాబాద్, సెల్: 8074136975
2. కరణం వారి అమ్మాయికి
   తెలగా, 29y, 5'4", B.Tech Group-IV Services, Fire Services only office work.
   హైదరాబాద్, సెల్: 9441674974
3. తమ్మిశెట్టి వారి అమ్మాయికి
   కాపు, 29y, 5'7", B.Tech (Sridevi Womens Eng. College), LPA-16
   హైదరాబాద్, సెల్: 9441803794
4. చాగంటి వారి అమ్మాయికి
   కాపు, 25y, 5'6", B.Tech,
   నరసాపురం, సెల్: 9490890276
5. కట్రెడ్డి వారి అమ్మాయికి
   కాపు, 24y, 5'3", B.Sc, Statistics, Infosys BPM, LPA3.76
   సెల్: 9090074355
6. బసవా వారి అమ్మాయికి
   కాపు, 29y, 5'4", B.Tech, Job - Hyderabad
   తణుకు - సెల్: 9491039288
7. అడబాల వారి అమ్మాయికి
   కాపు, 35y, 5'3", B.Tech
   కాకినాడ, సెల్: 8008564776
8. పుప్పాల వారి అమ్మాయికి
   కాపు, 28y, 5'4", B.Tech, Software, Ancture, Bangalore, LPA 45
   కర్నూలు, సెల్ : 9948011000
9. ఆవుల వారి అమ్మాయికి
   కాపు, 26y, 5'5", B.Tech. Assistant Manager System LPA-10-15,
   హైదరాబాద్, సెల్: 9963633078

గమనిక:- గత 22 సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రచురించబడుచున్న కాపుమిత్ర మాసపత్రికకు అనుబంధంగా ఈ ఉచిత కళ్యాణవేదికను ఏర్పాటు చేయడమైనది. కాపుమిత్ర పాఠకులు, చందాదారులు, పోషకులు, మరియు శ్రేయోభిలాషులు సౌకర్యార్థం ఈ వేదిక ఏర్పాటు చేసినాము. మధ్యవర్తులు ఎవరూ ఉండరు. కాంటాక్ట్ ఫోన్ నెంబర్స్ ద్వారా మీకు మీరే ఒకరితో ఒకరు మాట్లాడుకోవచ్చు. మీ మధ్య జరిగే చర్చలకు మాకు ఎటువంటి సంబంధం ఉండదు. ఇది పూర్తిగా ఉచిత పరిచయవేదిక. కాపుమిత్ర పాఠకులు తమకు సంబంధించిన బయోడేటాలను **సెల్: 7780433728**కు వాట్సప్ ద్వారా పంపించవచ్చు. కాపుమిత్ర పాఠకులకు మాత్రమే ఈ అవకాశం కల్పించబడింది. గమనించగలరు. –ఉప సంపాదకురాలు

# అవీ-ఇవీ-అన్నీ

## కాపుమిత్ర కబుర్లు



-బండారు రత్నావతి,
M.Com,
సబ్ ఎడిటర్

### రంగా

నవ్యాంధ్రప్రదేశ్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో వంగవీటి 78వ జయంతి వేడుకులు ఊరువాడా జరిగాయి. ఇప్పటికీ రంగా జయంతి, వర్ధంతి వేడుకలు ఘనంగా జరగటం విశేషం. కాపు సామాజికవర్గంలో ఎందరో ఘనులున్నారు, అయినప్పటికీ రంగాకు విపరీతమైన ఫాలోయింగ్ ఉండటం గమనార్హం. కాపునాయకులు ఏ పార్టీలో ఉన్నప్పటికీ తప్పనిసరిగా రంగాకు నివాళులు అర్పించవలసిన ఆవశ్యకత ఎర్పడింది. సందర్భం కానప్పటికీ.. రంగా తనయుడు రాధా రాజకీయ భవిష్యత్తు గురించి మాట్లాడుకోవలసివస్తే, కూటమి అతనికి న్యాయం చేయలేదనిపిస్తుంది. దీని ప్రభావం ఏదో ఒక రూపంలో కూటమిని దెబ్బకొట్టే అవకాశాలు లేకపోలేదు. రాధా కూడా విపరీతమైన ఆత్మాభిమానం కలిగిన వ్యక్తి. రంగాను విపరీతంగా అభిమానించే వారు తెలుగు రాష్ట్రాలో అనేకమంది ఉన్నారు. సహజంగానే వారు రాధా కెరియర్ గురించి ఆందోళన చెందుతారు. రంగాను చంపించిన పార్టీగా ముద్రవేసుకున్న టిడిపిలోకి రాధావచ్చి తప్పుచేశాడేమోన్పిస్తుంది.

### శ్రీమంతుడు

కృష్ణ తనయుడు మహేష్‌బాబు నటించిన శ్రీమంతుడు సినిమాలో "తిరిగి వెనక్కి ఇచ్చేయాలి.. లేదంటే లావైపోతారు" అనే డైలాగ్ బాగా పాపులర్ అయిన విషయం అందరికీ విదితమే. మన మంత్రివర్యులు నారాయణ నెల్లూరు నగరంలో తాను చిన్నప్పుడు చదువుకున్న వి.ఆర్. స్కూల్‌ను సొంత నిధులతో బాగా తీర్చిదిద్దారు. కార్పొరేట్ పాఠశాల స్థాయిలో ఈ స్కూలులో మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసి ఆధునీకరణ చేసారు. వి.ఆర్. హైస్కూల్‌లో ఒకేరోజు 1000కి పైగా అడ్మిషన్లు పూర్తికావడం మున్సిపల్ స్కూల్స్ చరిత్రలోనే ఒక విశేషంగా చెప్పుకోవచ్చు. ఇటీవలే ఈ స్కూలును విద్యాశాఖ మాత్యులు లోకేష్ ప్రారంభించారు. నెల్లూరు నగరంలో గల 54 ప్రభుత్వ పాఠశాలలను వచ్చే నాల్గేళ్ళల్లో వి.ఆర్. స్కూల్ తరహాలోనే తీర్చిదిద్దుతామని ప్రకటించారు కూడా. అన్నట్లు వి.ఆర్. స్కూల్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దడంలో నారాయణ తనయురాలు షరణి కూడా ముఖ్యభూమికను పోషించి తండ్రికితగ్గ తనయురాలుగా పేరుతెచ్చుకున్నారు.

### యుగపురుషుడు

ఆగస్టు 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఇప్పటికే కోలాహలం నెలకొంది. అఖిలభారత చిరంజీవి యువత పిలుపుమేరకు పలు సామాజిక సేవా కార్యక్రమాలు విరివిగా జరుగుచున్నాయి. మొక్కలు నాటడం, డ్యాన్స్‌పోటీలు నిర్వహించడం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం తదితర ఎన్నో కార్యకలాపాలకు శ్రీకారం చుట్టబడింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, ఇతర రాష్ట్రాలో మరియు విదేశాల్లో సైతం ఈ తరహా కార్యక్రమాలు జరగటం విశేషం. వీటన్నిటిని సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కూడా మాటరాకుండా, క్రమశిక్షణ లోపించకుండా మెగాభిమానుల ఆత్మబంధువు రవణం స్వామినాయుడు పడుతున్న కష్టం అందరికీ ఆదర్శనీయం. ఒక వ్యక్తి జన్మదినోత్సవంకు నెలరోజులు ముందునుండే వితరణ కార్యక్రమాలు జరగడమంటే మామూలు విషయం కాదు. నూటికో.. కోటికో ఒకరికి మాత్రమే ఈ అదృష్టం దక్కుతుంది. ఆ అదృష్ట జాతకుడు మన చిరంజీవి కావడం మనందరికి గర్వకారణం.

### వివక్ష

ఇటీవల ఏ.పి.రాష్ట్ర ప్రభుత్వం టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు లోకేష్ మాట్లాడుతూ గతం ప్రభుత్వంలో సాకేత్‌కు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. అయితే గత 5 సంవత్సరాలుగా అంతర్జాతీయ షెటిల్‌బ్యాడ్మింటన్‌లో విశేషంగా రాణిస్తూ.. మనదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిన కోనసీమ కుర్రాడు రంకిరెడ్డి సాత్విక్‌ను గుర్తించకపోవడం దురదృష్టకరం. గత ప్రభుత్వంలోకూడా సాత్విక్‌కు అన్యాయం జరిగింది. ఏదేమైనప్పటికీ క్రీడా ప్రతిభను రాజకీయ, కులనీడలు ప్రభావితం చేయడం దురదృష్టకరం.

Edited, Published and owned by Sri Bandaru Ramamohan Rao
Printed at : Sri Bala Balaji Printers, College Road, Amalapuram -533 201.
for Satya Raghava Printers, D.No. 10-2-241/1C, Street No. 5, Lakshmi Towers,
West Maredupalli, Secunderabad-26, Telangana, Ph: 9963195232


STORMING
IN CINEMAS
24TH
JULY
2025
WORLDWIDE
BATTLE FOR DHARMA
A.M RATNAM
Presents
RAGALAHARI.COM
హరి హర
వీరమల్లు
PART-I SWORD Vs SPIRIT

# A Bold New Wave in Streetwear:
# Lazy Nerds Clothing Brand Makes Its Mark

In an era where fashion is fast, fierce, and loud, Lazy Nerds steps in with a refreshing and unapologetically smart twist. Founded by a group of young creators sionate about street culture and self-expression, Lazy Nerds is not just a brand – it's a lifestyle.




Combining relaxed silhouettes with clever graphics and powerful statements, Lazy Nerds delivers apparel for those who live life at their own pace, think outside the box, and aren't afraid to stand out.

"Our idea was simple: comfort, creativity, and attitude," says the founder of Lazy Nerds. "We're not just making clothes. We're creating an identity – for the thinkers, dreamers, rebels, and misfits."





Whether you're chilling in the city or making moves in your own lane, Lazy Nerds offers premium tees, hoodies, and reworked pieces that speak volumes without shouting.

Follow the buzz on
**Instagram @lazynerds**
and be part of the community redefining what it means to be cool, comfortable, and conscious












**Contact :**
**Bandaru Sankeerth**
**93819 03486**










# యు.ఎస్.ఎ. పర్యటనలో 'శ్రీ అరవ రామకృష్ణ' గారు

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కాపు సంఘం నాయకులు అరవ రామకృష్ణ గారు విదేశీ పర్యటనలో ఉన్నారు. ప్రస్తుతం ఈ పర్యటనలో భాగంగా అమెరికాలో ఉన్న రామకృష్ణ గారు అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ నెల 19న ఆయన జన్మదినోత్సవం. ఆరోజు తను విదేశీ పర్యటనలోనే ఉండవచ్చునని రామకృష్ణ గారు కాపునేస్తం ప్రతినిధికి తెలియజేసారు. అయినప్పటికీ ఆయన పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించడానికి అభిమానులు సన్నహాలు చేస్తున్నారు.



**రామకృష్ణగారు యు.ఎస్.ఎ నందు పాల్గొన్న కార్యక్రమాలు :**

**కాలిఫోర్నియాలో...**

అమెరికా ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్తా) బెఏరియా టీం ఆధ్వర్యంలో జూలై 4న, డబ్లిన్, పికాక్, బాన్కెట్ హాల్లో ఆప్తా ఫౌండర్ చిమట శ్రీనివాస్, అరుణ దాసరిల టీం 78వ వంగవీటి మోహనరంగాగారి జయంతిని పురస్కరించుకుని, అమెరికా కాలిఫోర్ని యాలో కనివిని ఎరుగని అద్భుతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖవ్యాపార, సామాజికవేత్త, కాపు సంఘం నాయకులు అరవ రామకృష్ణ గారిని ముఖ్యఅతిధిగా ఆహ్వానించి



జయంతి కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరవ రామకృష్ణ మాట్లాడుతూ, బడుగు బలహీనవర్గాల ప్రతినిధి, కులమతవర్గప్రాంతీయ బేధాలు లేని సమసమాజస్థాపనే ధ్యేయంగా ఆహర్నిశలు శ్రమించి, తన ఆశయాలకు మార్గదర్శిగా ప్రజాబాహుళ్యంలో జనహృదయనేతగా స్థిరనివాసాన్ని ఏర్పరచుకున్నారు రంగాగారు అని అన్నారు. ఏడు సంవత్సరాల తన అతి తక్కువ రాజకీయ జీవిత ప్రస్థానంలో నాటికి, నేటికి, ఏనాటికి, ఏనాయకునికి దక్కని, అపూర్వ ప్రజాదరణతో, విశ్వవిఖ్యాతిగాంచి, జనహృదయ నేతగా, మహోన్నతశిఖరాన నిలచి, గ్రామగ్రామాలలో శిలావిగ్రహాల ఆవిష్కరణలతో, జయంతి, వర్ధంతులకు, తరతరాలకుతరగని, ఆత్మీయ ప్రేమాభిమానాలతో, దేశవిదేశాలలో పూజలందుకుంటున్న మరువలేని మరచిపోని పరిపూర్ణ వ్యక్తి ప్రభంజనశక్తి, బెజవాడబెబ్బులి, వంగవీటి మోహనరంగా గారని వక్తలు ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నంకు చెందిన రాధ, రంగ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావుగారు కూడా పాల్గొన్నారు. ఈయన కూడా రంగా అభిమానులను ఉద్దేశిస్తూ ఉత్తేజపరితంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి వీరబాబు, రెడ్డియ్య తదితరులు పాల్గొన్నారు.

**న్యూజెర్సీ...**

ఎంపైర్ రీజియన్, న్యూజెర్సీ ఆప్తా ప్రెసిడెంట్ శ్రీ మధు ఉల్లిగారు, సభ్యులు శ్రీ జెజెవి సుబ్రహ్మణ్యం, వీరిశెట్టి అనిల్, వంశీ, ఓ ప్రత్యేక కార్యక్రమంలో అశేషసభ్యుల సమక్షంలో, శ్రీ అరవ రామకృష్ణ గారిని




సన్మానించారు. పారిశ్రామికవేత్తగా, సామాజికవేత్తగా విస్తృతమైన ఆలోచన సరళి, విశాలదృక్పథంతో, దూరదృష్టిగలమన (సామాజిక) కమ్యూనిటీ యువనాయకుడు అంకితభావంతో, పేదవిద్యార్థి విద్యార్థులకు విద్య మరియు



ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో వారి జీవితాలతో వెలుగు నింపడానికి, నిరంతరం కంకణబద్ధులై, సేవలందిస్తున్న శ్రీ అరవ రామకృష్ణగారు ఇండియా నుండి విచ్చేసిన సందర్భంగా ఆదివారం, జూన్ 15 తేదీన ఆప్తా వారు ఘనంగా ఆహ్వానం పలికినారు. మాటలతోకాకుండా చేతలతో కార్యసాధకుడుగా, మార్గదర్శిగా ప్రతి ఒక్కరిని ఉత్తేజపరిచే శ్రీ అరవ రామకృష్ణగారిని, ప్రశంసిస్తూ ఆప్తావారు సముచిత రీతిని స్వాగతించి, సన్మానించి వారితోగడపడం, గౌరవంగా భావిస్తున్నామన్నారు.




ఆప్తా ఎంపైర్ రీజియన్ కార్యాలయంలో...

-మా ప్రతినిధి, యు.ఎస్.ఎ.

# అశ్రునివాళి



జననం :
**30-10-1945**

మరణం :
**12-06-2025**

**D.S. Murty,** IAS (Retd)
M.Sc, M.Sc (Tech) (O.U)
P.G. Dip in Ecology & Envt, (IIEE), Delhi

ఆదర్శ తండ్రిగా, తాతగా, మామగారిగా, ఎంతో మందికి ప్రాణ స్నేహితునిగా, తోటి ఉద్యోగుల భవిష్యత్తుకు బంగారుబాట వేసిన మీరు, భౌతికంగా మాకు దూరమవ్వడం తీరని లోటు. మీరు చూపిన బాట మాకు ఆదర్శం..

Smt. **D. Tilothamma** (Wife)

**A. Vasudeva Rao,** IRTS
**Rama Bharati** (Elder Daughter)
**A.S. Vajraang,** Dy. Manager SBI
**Spoorthy**
**Dr. Valli,** MD OBG
and
**Dr. Sandeep Naidu**
MCH Plastic Surgery
(Grand Childern)

**N. Sridhar,** IRS
**N. Saraswati**
(Younger Daughter)
**Phanikumar,** B.Tech
and
**Dr. Riddhi**
(Grand Childern)

**D.S. Rama Rao,** IRSE
(Son)
M.Tech, MBA
**Yashoda Sunita**
(Daughter in Law)
**Sindhuri,**
**Surya Pawan Tej**
(Grand Childern)

**HYDERABAD, Telangana**

ANDHRA UNIVERSITY
ఆంధ్ర విశ్వకళాపరిషత్
Accredited by NAAC with A++ Grade & Score: 3.74

Life Institute of Fertility Science
Life Fertility and Research Centre Academic Program

First of Its Kind in South India!

# Master of Clinical Embryology

Offered by **Andhra University**

In collaboration with **Life Fertility Centre**, Vizag

BACKED BY **HIGHLY EXPERIENCED PROFESSORS**

DELIVERED WITH **INTERNATIONAL STANDARDS** AND **STATE-OF-THE-ART TECHNOLOGY**

In collaboration with **Life Fertility Centre,** renowned for its remarkable success in **Vizag,** helping countless childless couples fulfill their dream of parenthood.

Candidates who successfully complete this course will be eligible to work as Embryologists in fertility centers, as per the guidelines of the Central Government.

**Eligibility:**

B.Pharm / M.Pharm / Pharm.D / MBBS / BDS / BVSc / BHMS / BAMS / BPT / B.Sc Nursing / B.Sc (MLT) / B.Sc Allied Sciences / B.Tech (Biotechnology or Life Sciences) / and any other equivalent B.Sc degree in Life Sciences, Biochemistry, Biotechnology, Microbiology, Zoology, or Botany)



**Master of Clinical Embryology**
(2024-2025 Batch)

www.lifeivftraining.com

Andhra University
**Admission Notification**



ADMISSIONS
OPEN NOW

**Last Date:**
**28th June 2025**

+91 89779 22549, +91 8977063555

www.andhrauniversity.edu.in
www.lifeivftraining.com

Regd. RNI. No :APBIL/2023/88156 Simultaneously Published from Telangana & Andhra Pradesh Date of Publication : 15-7-2025

# కాపునేస్తం

KAAPU NESTAM कापु नेस्तं



అరవవంశాంబుధి, సర్వజనహితులు, సన్నిహితులు,
సాంఘిక సంక్షేమ సామాజికసేవాతత్పరులు,
పేదవిద్యార్థులకు స్కాలర్షిప్ ప్రదాత, విద్యాలయ, దేవాలయ నిర్మాణాలదానశీలి
క్రీడా, సంగీత, సాహిత్య, సాంస్కృతిక కళాబంధు, A.S.R. ఫౌండేషన్ ఛైర్మన్
హిమాన్వి ఇనాప్రా మేనేజింగ్ డైరెక్టర్, మా నాయకుడు...

## శ్రీ అరవా రామకృష్ణ గారికి

JULY 19

## హార్థిక జన్మదిన శుభాకాంక్షలు...

**P. Vijaya Bhaskar**
Proprietor



## SRI VISALANJANEYA TRANSPORT

*We provide Industrial Effluent Tankers to*
M/s PETL, Patancheru & M/s. JETL, Jeedimetla.
Mayuri Nagar, G.H.M.C, R.C. Puram, Hyderabad,
Telangana State - 502 032.
Cell: 92478 69915 | 80083 21317 | e-mail: raovijayabhaskar@gmail.com